# థాట్ పవర్-2

(దివ్య సందేశం)



సేత్ విజ్ఞానం

వి.వి. రమణ

# థాట్ పవర్-2

## (Thought Power-2)

# దివ్యసందేశం

## సేత్ విజ్ఞానం

**V.V.Ramana**

**Akshara Publications**
**VIJAYAWADA**

**Published by** :

**V. Krishna, V. Avinash**
**Akshara Publications**
Plot -23, K.P. Colony,
VIJAYAWADA.
Cell No: 9963 258 796

**Title**

**Divya Sandesham (Telugu)**
First Edition : October 2010
Cover design concept : V.V. Ramana
Special Price : **Rs. 100/-**

All rights reserved. No part of this book may be translated or reproduced in any form, or by any means without the permission of the Publishers

**DTP Layout :**

**Sri Lakshmi Graphics**
#31-20-10/A, D.B.R.K. Street,
Machavaram Down,
VIJAYAWADA - 4.
Cell : 9652 606 444, 9393921608

**For copies, contact :** 9963 258 796, 9985 763 446

**copies available at :** All Leading Book Stores in AP

**Printed at :**

**Sri Chaitanya Offset Printers,**
VIJAYAWADA.
Ph : 9849067050.

## మా ప్రచురణలు

1. మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం)
2. థాట్ పవర్ (సేత్ విజ్ఞానం)
3. దివ్య సంపద [మీ సంపద మీ చేతుల్లో] (రామ్తా విజ్ఞానం)
4. నాలుగు గొప్ప సత్యాలు (న్యూ ఏజ్ సైన్స్)
5. జీవితం ఒక వరం (సేత్ విజ్ఞానం)
6. థాట్ పవర్ -2 [దివ్య సందేశం] (సేత్ విజ్ఞానం)
7. జీవిత వికాసం (సేత్ విజ్ఞానం)
8. మహా సంకల్పశక్తి (రామ్తా విజ్ఞానం)
9. 2012 తర్వాత... (దివ్యయుగం)

**<u>ప్రచురించవలసినవి</u>**

10. మీ ఆత్మశక్తి అనంతం (సేత్ విజ్ఞానం)
11. మైండ్ పవర్ -2 (సేత్ విజ్ఞానం)
12. జయహో ఆనందం, జయహో జీవితం (రామ్తా విజ్ఞానం)
13. దివ్యాత్మలు మీరు (రామ్తా విజ్ఞానం)
14. మహా జీవిత శాస్త్రం (సేత్ విజ్ఞానం)
15. జీవిత ధర్మ సూక్ష్మాలు (సేత్ విజ్ఞానం)
16. ధ్యానం ఎందుకు?
17. అవతార్ (మహా సందేశం)

**గమనిక :** వర్క్‌షాప్స్, పర్సనల్ కౌన్సెలింగ్ మరి హీలింగ్ కొరకు అనువాద రచయితను (వి.వి.రమణ) సంప్రదించగలరు. వివరాలకు సంప్రదించండి: ఫోన్ : 9963 258 796.

# విషయ సూచిక


పేజి

1. అందమైన జీవితం ---------------------- 5

2. ఆలోచనలు భౌతిక సంఘటనలుగా
వాస్తవరూపం చెందే ప్రక్రియ -1 -------- 29

3. ఆలోచనలు భౌతిక సంఘటనలుగా
వాస్తవరూపం చెందే ప్రక్రియ -2 -------- 51

4. ఆత్మశక్తి ------------------------------ 71

5. బ్రహ్మాస్వరూపం ------------------------ 96

6. బ్రహ్మాస్వరూపం-2 -------------------- 115

# 1. అందమైన జీవితం
# (Life is Beautiful)

- **Spirituality does not mean that poverty leads to Truth, or that suffering is good for the Soul. It does mean that each of you choose the life conditions that you have for your own purpose, knowing ahead of time where your weaknesses and strengths lie.**

**- SETH**

# 1. అందమైన జీవితం (Life is Beautiful)

మీ ఇష్టానికి, మీ స్వతంత్ర ఇచ్ఛకు (free will), మీ మహాభీష్టంనకు వ్యతిరేకంగా స్వర్గంలో వున్నాసరే అది మీకు నరకప్రాయంగా వుంటుంది. మీ స్వతంత్ర ఇచ్ఛకు వ్యతిరేకంగా మీ జీవితంలో ఏ సంఘటన చోటు చేసుకున్నా సరే అది మీ పట్ల నరకమే (మీ పరిభాషలో నరకం).

మీ సహజ ప్రవృత్తిలో, మీ ఇష్టానుసారమే జీవిస్తూ మీరు నరకంలో వున్నాసరే మీరు ఆనందంగా స్వర్గంలో వుంటున్నట్లు భావన ఏర్పడుతుంది.

వాస్తవానికి ఈ లోకంలో ఎటువంటి స్వర్గమూలేదు, ఎటువంటి నరకమూ లేదు; అన్ని లోకాలూ స్వర్గలోకాలే; అన్ని లోకాలలోని జీవితమూ ఆధ్యాత్మిక పాఠాలు నేర్పడానికే; ఆత్మయొక్క మహా ప్రయాణంలో అన్ని లోకాలూ విడిది కేంద్రాలే.

ఏ ఒక్క ఆత్మ కూడ ఒకే లోకంలో శాశ్వతకాలం పాటు జీవించదు. ఆత్మయొక్క ప్రయాణం అనంతకాలం నాడే ప్రారంభమైనది. ఆత్మ అతి సనాతనమైనది.

మహామూలచైతన్యం (బ్రహ్మపదార్థం = God stuff) నుండి వెలువడిన ఒకానొక చిన్న శకలం (a small entity) ఆత్మగా (soul)మీరు ఆధ్యాత్మిక చైతన్యపరిణామం చెందుతున్నారు.

ఆత్మ యొక్క మహా ప్రయాణం ఇంకా అనంతకాలమూ కొనసాగుతూనే వుంటుంది. దీని ప్రయాణం అనంతకాలం నుండి అనంత

కాలం వరకూ (from infinite time to infinite time) వుంటుంది.

ఆత్మ నిరంతరమూ, అనంత కాలమూ చైతన్య పరిణామం (consciousness evolution) చెందుతూనే వుంటుంది. అంతే తప్ప ఈ ఆత్మ పరమాత్మలో లయం కావడం అంటూ ఎప్పటికీ జరగనే జరగదు.

జీవితంలో చోటు చేసుకుంటున్నవన్నీ, మీరు ఎదుర్కొంటున్నవన్నీ భౌతిక సంఘటనలే (physical events). అవి మీ దృక్పథాన్ని బట్టి – కొన్ని సవాళ్ళుగాను, కొన్ని బాధాకరమైనవిగాను, కొన్ని దుఃఖకరమైనవిగాను, కొన్ని ఆనందాన్ని ఇచ్చేవిగాను, కొన్ని దుర్భరమైనవిగాను మరికొన్ని గందర కలిగించేవిగాను అనిపిస్తుంటాయి.

భయాందోళనలు, ప్రలోభాలు, గందరగోళ స్థితులూ, ఆతృత, అసహనం... ఇవన్నీ అహంకారం (ego) వల్లనే కలుగుతున్నాయి. అహంకారం మనస్సు మరి మానవ ఇంటెలిజెన్స్ – ఈ మూడు కాన్షియస్ మైండ్ (conscious mind) పరిధిలోనవి.

**బుద్ధి :**

- ✶ ఆత్మశక్తి అనే మహా అగ్నిగుండంలో జన్మ పరంపర నుండి పొందిన భావసంపద + జ్ఞానం + ఆధ్యాత్మిక శక్తి + సంస్కారముల నుండి పొందబడినది.
- ✶ బుద్ధి నుండే గుణాలు (మానవ గుణాలు) ఉద్భవిస్తున్నాయి.
- ✶ బుద్ధి అనేది జన్మజన్మల జీవితానుభవాల తాలూకు ఆధ్యాత్మిక జ్ఞాన సంపద.
- ✶ బుద్ధి అనేది గత జన్మల సంస్కార ఫలితంగా ఏర్పడినది.
- ✶ అంతర్ ప్రపంచంలో మీరు కలిగివుంటున్న భావసంపదే ఈ బుద్ధి.
- ✶ బుద్ధి అనుసారంగానే మీరు ఆచరించే కర్మలుంటాయి.

ధ్యానం, అంతర్ ప్రయాణం, స్వప్నాలు, మనోయోగసాధన, స్వాధ్యాయం (book reading ), సజ్జన సాంగత్యం, ఆచార్య సాంగత్యం, ప్రకృతి ఆరాధన, సంకల్పశక్తి... ఇత్యాది ద్వారా మీ బుద్ధి యొక్క పరిధిని వ్యాకోచింపచేయవచ్చును.

ప్రతి జన్మకూ బుద్ధి యొక్క పరిధి (the range of Buddhi) విస్తరిస్తూనే వుంటుంది. దీనినే 'బుద్ధి వికాసం' అనవచ్చు.

**ఈ జీవితం ఉన్నదే బుద్ధి వికాసం కొరకు**

బుద్ధి వికాసం ఉంటున్నపుడే జీవితం ఆనందంగా వుంటుంది.

- ✶ బుద్ధి వికాసం ఉంటున్నప్పుడే జీవితం ఒక నిత్యోత్సవంగా, ఒక నిత్యుత్సాహంగా, నిత్యానందంగా వుంటుంది.
- ✶ బుద్ధి వికాసం పెరిగే కొలది – మానసిక పరిణితి (mind maturity), మానవ ఇంటెలిజెన్స్ (human intelligence), మరి కాన్షియస్ మైండ్‌ల వ్యాకోచం కూడ పెరుగుతుంది.
- ✶ బుద్ధి వికాసం అనేది కర్మలను ఆచరింపజేస్తుంది. తద్వారా ఆధ్యాత్మిక పాఠాలు నేర్పబడుతాయి. కర్మలున్నదే ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకోవడం కోసం.
- ✶ అనంతమైన ఆత్మశక్తి (infinite power of the soul) కొంచెం కొంచెంగా మీ ఎరుకలోనికి (awareness) రావడమే బుద్ధి వికాసం అనబడుతుంది.
- ✶ బుద్ధి వికాసం విస్తరిస్తున్నప్పుడు, మరి విస్తరణ వేగం పెరిగే కొలదీ జీవిత మాధుర్యాన్ని (వేగంగా) ఆస్వాదించగలుగుతారు.

**బుద్ధి వికాస వేగమే జీవిత ఆనందం. బుద్ధి వికాస మందగమనమే జీవిత విషాదం.**

మనస్సు  కంటే బుద్ధి గొప్పది. బుద్ధికంటే మహతత్వం గొప్పది; మహతత్వం కంటే ఆత్మగొప్పది.

జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించునదీ, జీవితాన్ని పోషిస్తున్నదీ, అన్ని కాలాల్లోనూ వుంటున్నదీ, జీవితానుభవాలను సృష్టిస్తున్నదీ – అన్నింటినీ సృష్టిస్తున్నదీ ఆత్మే.

ఆత్మయొక్క అనంతమైన శక్తి సామర్థ్యములు మీ ఎరుకలోనికి అంటే కాన్షియస్‌మైండ్ పరిధిలోనికి రావడమే బుద్ధి వికాసం.

ఆధ్యాత్మిక జ్ఞానం ఎంతెంతగా విస్తరిస్తుంటుందో అంతంత మేర మీకు బుద్ధి వికాసం విస్తరించి వుంటుంది.

వ్యక్తిత్వ వికాసం (personality development) అనేది బుద్ధి వికాసం నుండి ఉద్భవిస్తుంది. అంతే తప్ప పర్సనాలిటీ డెవలప్‌మెంట్ (personality development) పుస్తకాల ద్వారా బుద్ధి వికాసం పెరగదు; మనిషి గుణాలు వృద్ధి చెందవు.

మనిషి యొక్క గుణాలు (తమో గుణం, రజోగుణం, సత్వగుణం, శుద్ధసాత్విక గుణం, నిర్గుణం అనేవి) బుద్ధి వికాసం వల్లనే కలుగుతున్నాయి.

ఆధ్యాత్మికశక్తి నుండి, ఆధ్యాత్మికజ్ఞానం నుండి బుద్ధి వికాసం ఉద్భవిస్తున్నది. బుద్ధివికాసం నుండి వ్యక్తిత్వ వికాసం + మానవ ఇంటెలిజెన్స్ + సూక్ష్మ బుద్ధి గ్రాహ్యత + ఏకాగ్రత + అవగాహనశక్తి + జీవాత్మల పట్ల అనురక్తి + ప్రేమ + ఆనందం ఉద్భవించడం జరుగుతుంది.

'నా జీవితం ఆనందంగా వుంటూంది' అని మీరు భావిస్తుంటే ఒక నిర్దిష్ట పరిధిలోని (a specific range) బుద్ధి వికాసం వల్లనే అది సంప్రాప్తిస్తున్నది.

బుద్ధుడు (Buddha), జీసస్ క్రైస్ట్ (Jesus Christ) శ్రీ కృష్ణ (Sri

Krishna)... ఇలా ఎందరో యోగి యోద్ధులు ఈ భూమిమీద పరిపూర్ణమైన బుద్ధి వికాసాన్ని పొందినారు.

ఈ జీవితం యొక్క అర్థం, పరమార్థం అన్నీ కూడ పరిపూర్ణమైన బుద్ధి వికాసం కోసమే. అందుకోసమే మీరు జన్మ తీసుకుంటున్నారు. దీనిని **'జ్ఞానోదయం (Enlightenment)** అని పిలుచుకోవచ్చు.

## బుద్ధి వికాసం వృద్ధి చెందడానికి గల అతి సులువైన సరళమైన మార్గం ధ్యానం!

బుద్ధి వికాసం వృద్ధి చెందడానికి ఇంకా చాల మార్గాలున్నాయి. అంతర్ ప్రయాణం, ఊహాశక్తి, స్వప్నాలు (dreams), సహజావబోధన (intuition) అనేవి వాటిలో కొన్ని.

చైతన్యశక్తి (consciousness) విస్తరించే కొలదీ మీ అంతర్ ప్రపంచంలోని అనంతమైన ఆత్మశక్తి మెల్లమెల్లగా, కొంచెం కొంచెంగా మీ ఎరుకలోనికి (మీ కాన్షియస్ మైండ్ పరిధిలోనికి) వస్తుంటుంది. ఈ ఎరుకను (awareness) ఎన్‌లైటెన్‌మెంట్‌కు (enlightenment) పర్యాయపదంగా వాడవచ్చు.

అందుకే చైతన్య పరిణామం (evolution of consciousness) చైతన్యశక్తి పరిణామం) అనే పదం సేత్ విజ్ఞానం గ్రంథాలలో తరచుగా పునరావృతమవుతుంటుంది.

ఏ లోకంలోఅయినా సరే, ఏ డైమన్షన్ తలంలో (dimensional plane) అయినా సరే సర్వకాల సర్వావస్థలలోనూ – ఈ ఆత్మ తనకు తానే బుద్ధి వికాసాన్ని వృద్ధి చెందించుకోవలసివుంది.

ఆత్మశకలం (soul entity) మనిషిగా భూమి మీద జన్మ తీసుకున్న తర్వాత భౌతిక క్షేత్రంలో (physical plane) కర్మలను ఆచరిస్తూ ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని (spiritual knowledge) విస్తరింపజేసుకోవాల్సివుంది.

మనిషి యొక్క వర్తమాన గుణాలు బుద్ధి వికాసం నుండి ఉద్భవిస్తున్నాయి.

మనిషి యొక్క బుద్ధి వికాసంలో వృద్ధివుంటే తప్ప ఉన్నపళంగా అకస్మాత్తుగా గుణాన్ని మార్చుకోవడం అసంభవం!

**(శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్।**

**స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥)**

**తాత్పర్యం** : పరధర్మమునందు ఎన్ని సుగుణములు ఉన్నను స్వధర్మమునందు అంతగా సుగుణములు లేకున్నను చక్కగా అనుష్ఠింపబడు ఆ పరధర్మము కంటెను స్వధర్మాచరణమే ఉత్తమమైనది. స్వధర్మాచరణము నందు మరణించుటయు శ్రేయస్కరమే. పరధర్మాచరణం అతి భయంకరమైనది మరి హానికరమైనది) **భగవద్గీత 3:35**

(ఇక్కడ ధర్మం అనేది శ్రేయస్సును, గుణమును, గుణమునకు అనుగుణంగా ఆచరించే కర్మలకు వర్తిస్తుంది.

నక్క పులిలాగ ప్రవర్తిస్తే దానికే ప్రమాదం! అదే మాదిరిగా పులి నక్క వలె ప్రవర్తించినా ప్రమాదమే. నక్క పులితోలు కప్పుకున్నంత మాత్రము చేత పులి కానేరదు).

బుద్ధి వికాసంను ఎంతో వేగంగా వృద్ధి చెందించుకోగల సామర్థ్యాలు మీ అంతరంగంలోనే వున్నాయి. మనిషి జన్మ తీసుకుంటున్న క్షణం నుండే సర్వ సామర్థ్యాలు అతని అంతర్ ప్రపంచంలో ఇమడ్చబడివుంటాయి.

(బుద్ధి వికాసంను వృద్ధి చెందించుకోకుండా, ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకోకుండా, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరింపజేసుకోకుండా వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందనే చెందదు. అంతే తప్ప పర్సనాలిటీ డెవలప్‌మెంట్ (personality development books) మరి సక్సెస్ ఫిలాసఫీ (success

philosophy) చదివినంత మాత్రాన మనిషి యొక్క గుణాలలో మార్పు అనేది అసంభవం!)

## మనస్సు

(మనస్సు అనే పదానికి ఇంగ్లీషులో సరైన పదం లేదు. దీనిని mind అనే పదంతోనే అర్థం చేసుకుంటున్నారు).

**ఆత్మశక్తిలో అంతర్భాగమైన బుద్ధిని ఒక అగ్ని గుండంతో పోల్చినపుడు, మనస్సును ఆ అగ్ని గుండంను ఆవరించి వున్న పొగతో పోల్చవచ్చు. పొగ ఎంత చంచల స్వభావంను కలిగివుందో అదే మాదిరిగా ఈ మనస్సు కూడ చంచలమైనది.**

**మనస్సు మరి అహంకారం** ఈ రెండూ బాహ్యప్రపంచంతో (అంటే భౌతిక ప్రపంచంతో) సంబంధాన్ని కలిగివుంటాయి. **(కఠోపనిషత్తు: ఆత్మను రథంలోని యాజమానిగా తెలుసుకొనుము. శరీరంను రథంగాను, బుద్ధిని సారథిగాను, మరి మనస్సును కళ్ళెంగాను తెలుసుకొనుము.**

మనస్సు అనే కళ్ళెంను బుద్ధి అనే సారథి అదుపులో వుంచుకొనును.

మనస్సు అనేది అహంకారం (అహం=ego) యొక్క ప్రభావంలో వుంటుంది.

(ధ్యానం, అంతర్ ప్రయాణం, ఊహాశక్తి మొ॥ ద్వారా అంతర్ ప్రపంచంలోని ఆత్మను స్పర్శించినపుడు, ఆలోచనా రహిత స్థితిని పొందినపుడు మనస్సు + అహంకారం అనేది వుండదు.

అగ్నిగుండం (బుద్ధి)ను ఆవరించిన ఈ పొగ (మనస్సు) తాత్కాలికంగా బుద్ధిని క్రమ్ముకుని చంచలత్వాన్ని కలుగజేస్తుంది.

**మరోవిధంగా చెప్పాలంటే - సూర్యుడు ఆత్మ అయితే సూర్యుడిని క్రమ్ముకున్న మేఘాలవంటిది ఈ మనస్సు.**

సూర్యుడు (ఆత్మ) నిత్య శాశ్వతమైనది మరి మేఘములు (మనస్సు) చంచలమైనవి మరి తాత్కాలికమైనవి.

మనస్సు అనేది మిమ్ములను ఎల్లపుడూ 'గానుగెద్దు, ప్రవృత్తిలో (routine) వుంచి ఎంతమాత్రం ఎదగనీయకుండా అవరోధాలను కల్పిస్తుంటుంది; ఆందోళనను + అస్పష్టతను + అలజడిని + ఆతృతను కలుగజేస్తుంటుంది.

మనస్సు నుండి తర్కించేతత్వం (logic mind) మరి విశ్లేషించేతత్వం (analytical mind) ఏర్పడుతున్నాయి.

మనస్సు యొక్క చంచల స్వభావం వల్ల అజాగరూకతలో పడడం జరుగుతుంది. ఈ అజాగ్రత్త వల్ల జీవితంలో కష్టాలు, సమస్యలు, దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయి. వాటి వల్ల మనిషి యొక్క ఆధ్యాత్మిక పరిణామవేగం మందగిస్తుంది.

(అందుకే మనస్సును ఆలోచనారహితస్థితి (thoughtless state) లోనికి మారడానికి ధ్యానం, అంతర్ ప్రయాణం, ఊహాశక్తి etc ఉపయోగించ వలసివుంది).

[బాహ్యంగా మనం ఆచరించే కర్మలన్ని అంతర్ గుణాల ప్రభావం వల్ల మాత్రమే. మనిషి యొక్క గుణాలకు భిన్నంగా అతడు ఆచరించే కర్మలు వుండవు. ఒక గజదొంగ తనలో బుద్ధి వికాసం కలుగకుండా, తనలోని గుణాలు మార్పు చెందకుండా రాత్రికి రాత్రే ఋషి కాలేడు. ముందరగా ఆధ్యాత్మిక శక్తిద్వారా అతనిలో బుద్ధి వికాసం (తద్వారా గుణాలు) వృద్ధి చెందాలి.

సంఘంలో మీరు చూస్తున్న విషాదం, దుఃఖం, అవినీతి, ఆరాచకం, మోసం, దగా… అన్నీ మనుషులకున్న గుణాల వల్లనే సంభవిస్తున్నాయి. మరి వారిలో మార్పు తీసుకురావడం ఎలా సంభవం? వారిలో

ఆధ్యాత్మికతను నింపినపుడే (వారికి) బుద్ధి వికాసం కలుగుతుంది. బుద్ధి వికాసం మరింత వృద్ధి చెందినపుడు ఉత్తమ గుణాలు అలవడుతాయి. అపుడు మాత్రమే ఆ గజదొంగలో మార్పు అనేది సంభవమవుతుంది.

టి.వి మరి వార్తా పత్రికలలో నేరాలు–ఘోరాలు, క్రైం కాలమ్ (Crime Column) అనే శీర్షికలు తీసివేసి ఆధ్యాత్మిక జ్ఞాన ప్రచారానికి పూనుకుంటే ఎంతో బాగుంటుంది.

మనిషిలో అల్పగుణాలనుండి ఉన్నత గుణాలవైపు పరివర్తనం వచ్చేది ఆ ఆధ్యాత్మిక శక్తి (spiritual power) వల్లనే!]

అహంకారం చెప్పినట్లు మనస్సు నడుచుకుంటుంది. అహంకారం శూన్యం అయినపుడు మనస్సు కూడ శూన్యం అవుతుంది. కాన్షియస్ మైండ్ పరిధిలో వున్న ఈ రెండూ మీరు అజాగ్రత్తగా వున్నంతకాలమూ మీ జీవితాన్ని శాసిస్తూనే వుంటాయి. పర్యవసానంగా వినాశాకర రీతిలో జీవితానుభవాలను ఎదుర్కోవాల్సి వుంటుంది.

**సర్వాణీంద్రియ కర్మాణి ప్రాణ కర్మాణి చాపరే।**

**ఆత్మ సంయమ యోగాగ్నౌ జుహ్వాతి జ్ఞానదీపితే॥**

– కొందరు యోగులు ఇంద్రియముల క్రియలను, ప్రాణముల క్రియలను అన్నింటినీ జ్ఞానముచే ప్రకాశితమైన ఆత్మ సంయమయోగ రూపాగ్నిలో హననము (దహనం) చేయుచుందురు. అట్టివారు పూర్తిగా పరమాత్మ (అంతర్ ప్రపంచం – బ్రహ్మపదార్థం) యందే స్థితులై వుందురు. అపుడు ప్రాణ – ఇంద్రియ క్రియల ప్రభావం వారిపై ఏమాత్రం వుండదు. ఏలనన వారి బుద్ధి యందు పరమాత్మ మాత్రమే నిలిచి వుండును). **భగవద్గీత 4:27**

అహంకారానికి ప్రభావితమైన మనస్సు వల్ల కలిగే జీవితానుభవాలను కష్టాలు, దుఃఖాలు, దుర్భర పరిస్థితులు మరి బాధలు అని పిలుచు కుంటున్నారు.

మనిషి బుద్ధి ప్రకారం నడుచుకుంటున్నప్పుడు (అంతర్ బోధ) (intuition) సంభవించే జీవిత సంఘటనలు సుఖాలను, ఆనందాన్ని, మరి నిర్మాణాత్మక కర్మల ఆచరణ సంప్రాప్తిస్తుంటాయి.

## ఎవరి వాస్తవాన్ని వారే సృష్టించుకుంటున్నారు.

కష్టాలు – సుఖాలు, దుఃఖం – ఆనందం, మానం – అవమానం అన్నింటినీ మీరే సృష్టించుకుంటున్నారు. ఇవన్నీ అంతర్ ప్రపంచం నుండే సృష్టింపబడుతున్నాయి.

మనిషి యొక్క అంతర్ ప్రపంచంలో (inner world - inner psyche) 'మహాసముద్రం। అయితే, మనిషి యొక్క బాహ్యజీవితంలో సృష్టింపబడే ఈ జీవితానుభవాలన్నీ 'అలలు' (అలజడులు) వంటివి.

మహాసముద్రం (అంతరంగ ప్రపంచం) నుండి అలలు (జీవితానుభవాలు) పుడుతున్నాయి గాని, అలల నుండి మహాసముద్రం పుట్టదు.

ఎవరి జీవితానుభవాలను వారే సృష్టించుకుంటున్నారు. బుద్ధి వికాసాన్ని వృద్ధి చెందించుకోవడానికి జీవితానుభవాలు తప్పనిసరి. జీవితానుభవాల ద్వారానే ఘర్షణ జరుగుతుంది. ఈ ఘర్షణ నుండే ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకోవడం జరుగుతుంది.

ప్రతి మనిషీ తన ఆత్మ పరిణామ స్థితిలో కలిగివుంటున్న గుణానికి అనుగుణంగానే కర్మలు ఆచరించడం జరుగుతుంటుంది. అంటే తన బుద్ధి వికాసం యొక్క స్థాయికి తగ్గ కర్మలను చేస్తుంటాడు.

బుద్ధివికాసం యొక్క స్థాయి పెరిగితే, అతడు ఆచరించే కర్మలలో క్వాలిటీ (quality) కూడ పెరుగుతుంటుంది. ఈ భూమి మీద మానవులందరూ బుద్ధి వికాసాన్ని పెంపొందించుకుంటున్నట్లయితే ఆరోగ్యకరమైన + ఆనందకరమైన సమాజం ఉద్భవిస్తుంది.

**బుద్ధం శరణం గచ్ఛామి**

**ధర్మం శరణం గచ్ఛామి**

**సంఘం శరణం గచ్ఛామి**

ఈ సంఘంలోని మనుషులంతా బుద్ధి వికాసాన్ని వృద్ధి చేసుకుంటే అందరూ బుద్ధుళ్ళే అవుతారు; అందులకే మానవులందరూ విధిగా ద్యానం చేయవలెను; విధిగా ఆధ్యాత్మిక శాస్త్రమును అధ్యయనం చేయవలెను;)

మిమ్మల్ని మీరు ప్రేమించుకోగలిగినపుడు ఈ విశ్వంలో గల సమస్త జీవజాతులనూ ప్రేమించగలుగుతారు. మీలో వున్న దైవత్వాన్ని (బ్రహ్మ పదార్థాన్ని) గుర్తించి విశ్వసించినపుడే మిమ్ములను మీరు ప్రేమించ గలుగుతారు.

అహంకారం + మనస్సు ప్రభావం వున్నంతకాలమూ మీరు పరిమితమైన ఇంటెలిజెన్స్‌తో (limited intelligence) వున్నారని గుర్తుంచుకోండి.

మనస్సు ఎప్పుడూ ఈ సమాజం, ఈ బాహ్యప్రపంచం ఇచ్చే సూచనలను పాటించడానికి ప్రయత్నిస్తుంటుంది. మూర్ఖపు సమాజం, మనుషులంతా చెడ్డవాళ్ళు, మానవజాతిపట్ల నాకు విశ్వాసం లేదు – ఇలా అనేక విధాలుగా ఇప్పటికే చాల భావనలు మీ మనస్సులో చోటు చేసుకుని వుంటాయి.

కాని బుద్ధి అనేది అనేకానేక జన్మ కర్మ పరంపరల ఫలితంగా పొందిన భావసంపద + జ్ఞానం వల్ల సంప్రాప్తిస్తుంది. ప్రతి జన్మకూ బుద్ధి వికాసం పెరుగుతూనే వుంటుంది. ఈ ప్రక్రియ చాల మెల్లమెల్లగా కొనసాగుతుంటుంది. అయితే దీనిని వేగవంతం (speed up) చేయడానికి మీరు సాధనను ఆశ్రయించవలసి వుంది. ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణకు మీరు పూనుకోవాల్సివుంది.

'ఇంద్రియాలను మనస్సు నడిపిస్తుంటుంది. కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం అనే అరిషడ్వర్గాలు మనస్సు వల్లనే ఏర్పడుతున్నాయి. చైతన్యశక్తి పరిణామం (evolution of consciousness) విస్తరించినపుడు మనస్సు అనేది శూన్యమయి (దాని స్థానంలో) బుద్ధి వికాసం చోటు చేసుకుంటుంది. మనస్సు అనేది జీవితకాలమూ వుంటుంది. దానిని అదుపులో పెట్టడానికి బుద్ధిని ఆశ్రయించాల్సివుంది. ఆలోచనా రహిత స్థితిలో మనస్సు తన ఉనికిని కోల్పోతుంది'.

ఆత్మశక్తి పట్ల ఎరుకత (awareness) వల్ల బుద్ధి వికాసం కలిగి జీవితం ఒక ఆనంద జ్యోతిగా విరాజిల్లుతుంది. ఈ బుద్ధి వికాసమే 'ఆత్మబుద్ధి!'

ఈ ఆత్మబుద్ధి వున్నంతకాలమూ రాగద్వేషాలుండవు. చంచలమైన మనస్సు (విశృంఖలమైన మనస్సు) అదుపులో వుంచడానికి ఆత్మబుద్ధిని వృద్ధి చేసుకోవాల్సి వుంది.

**చైతన్యశక్తివృద్ధి మరి ఆత్మబుద్ది (బుద్ధి వికాసం) పరస్పరం అనులోమానుపాతంలో వుంటాయి.**

| | | |
|---|---|---|
| **చైతన్యశక్తివృద్ధి** | $\propto$ | **బుద్ధి వికాసం** |
| **జ్ఞానం వృద్ధి** | | **చైతన్యశక్తివృద్ధి** |
| **జీవితానుభవాల వృద్ధి** | | **జ్ఞానం వృద్ధి** |

( అనులోమానుపాతంలో – (directly proportional to) (ఆత్మజ్ఞానం అంటే ఆధ్యాత్మిక జ్ఞానం (spiritual knowledge). ఆత్మజ్ఞాన విస్తరణ ద్వారా బుద్ధి వికాసం (బుద్ధి యొక్క వృద్ధి) విస్తరిస్తుంది. బుద్ధి వికాసం ద్వారా అల్పగుణాల స్థానంలో ఉన్నతమైన గుణాలు అలవడుతాయి.

(కేవలం బోధనల ద్వారా, ప్రవచనాల ద్వారా మరి మత ప్రబోధనల ద్వారా ఉన్నతగుణాలు (higher qualities) అలవడవు. అలా జరిగి వుంటే ఈ సమాజంలో ఇప్పటికే ఎంతో పరిణితి చెందిన మానవ సమాజం

వుండేది. జీవహింస, మాంసాహార భక్షణ ఆగిపోయి వుండేవి; సంఘంలో అత్యున్నతమైన విలువలు వుండేవి).

మనస్సుపైన సంఘం + బాహ్యప్రపంచం ప్రభావం వుంటున్నంత కాలమూ నిత్య సంఘర్షణ అనేది వుంటుంది. పర్యవసానంగా ఆనందం స్థానంలో దుఃఖం సంభవిస్తుంది.

మనస్సు + అహంకారం వల్లనే మీకు భయాందోళనలు, అభద్రతా భావం కలుగుతున్నాయి.

Spiritual ignorance is the cause of your suffering – ఆధ్యాత్మిక జ్ఞానం కొరవడడం వల్లనే విశృంఖలమైన మనస్సు విజృంభిస్తుంది. దాని పర్యవసానంగానే (మీరు) జీవితానుభవాలను వినాశాకర రీతిలో (destructive pattern) సృష్టించుకుంటున్నారు.

అగ్నిగుండం (బుద్ధి) చుట్టూ ఆవరించిన ఈ పొగ (మనస్సు) అనంతమైన ఆత్మశక్తి వినియోగాన్ని ఆటంకపరుస్తున్నది. దాని ఫలితంగా జీవితం బాధాకరంగా అనిపిస్తుంటుంది. పొగ (మనస్సు) అనేది శాశ్వతమైనది కాదు. ఆ పొగను (మనస్సు) పోగొట్టడం కోసం సాధన (అభ్యాసం)ను ఆశ్రయించాల్సి వుంది మీ చైతన్యశక్తిని (consciousness) విస్తరింపజేసుకోవడం ద్వారా పొగ (మనస్సు) తన ఉనికిని (existence) కోల్పోతుంటుంది.

వెలుగు (ప్రకాశం) అనేది కాంతి (light) వల్ల ఏర్పడుతుంది. కాంతి వల్లనే వెలుగు వుంటుంది. అలాగే జ్ఞానం (knowledge) వల్లనే జీవితంలో ఆనందం (joy) వుంటుంది.

చీకటిని (darkness) సృష్టించేది ఏ విశ్వంలో ఏదీ లేదు. చీకటిని సృష్టించేది అకాంతి (non light) అంటామా? అకాంతి (non light) చీకటిని సృష్టిస్తుందా? ఈ విశ్వంలో చీకటిని సృష్టించేది ఏదీ వుండనే వుండదు.

వెలుగు లేకపోవడమే చీకటి. అలాగే జ్ఞానం లేకపోవడమే విషాదం (misery), దుఃఖం మరి దుర్భర పరిస్థితులకు కారణం అవతున్నది.

ఆనందం అనేదానిని వెలుగు (ప్రకాశంతో) పోల్చితే, దుఃఖం, విషాదం, దుర్భర పరిస్థితులను చీకటిలో పోల్చవచ్చు.

చీకటికి ఎలా ఉనికిలేదో (no existence) దుఃఖం, విషాదం, దుర్భర పరిస్థితులకు అదే మాదిరిగా ఉనికి లేదు.

ఈ విశ్వంలో చీకటిని (darkness) సృష్టిస్తున్నదెవరు? మీకు తెలుసా?

ఈ విశ్వంలో దుఃఖాన్ని, విషాదాన్ని, దుర్భర పరిస్థితులను సృష్టిస్తున్నదెవరు? మీకు తెలుసా?

చీకటిని సృష్టిస్తున్నది ఏదీ లేదు, ఆ మాదిరిగానే దుఃఖం, విషాదం, దుర్భర పరిస్థితులను సృష్టిస్తున్నది కూడ ఏదీ వుండదు.

జ్ఞానంను కాంతిలో పోల్చితే, ఆ జ్ఞానమే వెలుగును (ఆనందంను) ప్రసారం చేస్తుంది.

అకాంతి (non-light) అనే వస్తువు ఈ విశ్వంలో ఏ విధంగా లేదో, అదే మాదిరిగా అజ్ఞానం అనేది ఈ విశ్వంలో లేదు. **జ్ఞానం లేకపోవడమే అజ్ఞానం!**

ఆత్మకు గల అనంతమైన శక్తియుక్తుల పట్ల ఎరుకను మెల్లమెల్లగా (కొంచెం కొంచెంగా) పొందడమే జ్ఞానం అవుతుంది. మీ ఎరుకలోనికి రాకపోవడమే అజ్ఞానం అనబడుతుంది.

✶ జీవితానుభవాలను సృష్టించుకుంటున్నది మీరే.

✶ ఉన్నదంతా అనుభవించడానికే

✶ మానం కాని – అవమానం కాని, దుఃఖం కాని – ఆనందం కాని, కష్టం కాని – సుఖం కాని, జరా కాని – మరణం కాని, అన్నింటినీ అనుభవించాల్సిందే.

✶ ఆ అనుభవాల నుండే, ఆ ఘర్షణ నుండే ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకోవడం జరుగుతుంటుంది.

✶ మరి వాటన్నింటినీ సృష్టించుకుంటున్నదీ మీరే!

✶ జ్ఞానం విస్తరిస్తూ వుంటున్నప్పుడు, ఆధ్యాత్మిక చైతన్య పరిణామం వేగవంతమయినపుడు ఆనందం సంప్రాప్తిస్తుంది.

✶ మరి వేగం మందగించినపుడు దుఃఖం, విషాదం సంప్రాప్తిస్తాయి.

✶ ఎవరి వాస్తవాన్ని వారే సృష్టించుకుంటున్నారు.

✶ ఎవరి హోంవర్క్ (home work) వారే చేసుకోవాలి!

✶ ఎవరి ఆత్మను వారే ఉద్ధరించుకోవాలి!

✶ ఒకరు ఇంకొకరికి సహాయ సహకారాలు, గైడెన్స్ మరి ప్రోత్సాహాన్ని ఇవ్వగలరే తప్ప ఎవరూ ఇంకొకరిని ఉద్ధరించలేరు.

**Ignorance is the cause of your suffering – (ఆధ్యాత్మిక) అజ్ఞానమే ఈ కష్టాలు, దుఃఖాలు, దైన్య పరిస్థితులకూ కారణం అవుతుంది.**

ఈ (మీ) జీవితాన్ని ఆనందమయంగా మల్చుకోవడానికి గల సర్వ సమర్థతలూ, సర్వ జ్ఞానమూ మీ అంతరంగంలోనే ఇమిడి వున్నాయి.

విద్యుత్ ప్రవాహం (electric current) ఫ్యానును (fan)ను త్రిప్పుతుంది. మరి ఫ్యానును ఆపేది అవిద్యుత్తు ప్రవాహం (non electric current) అనేది వుంటుందా? విద్యుత్ ప్రవాహం ఆగిపోతే ఫ్యాను తిరగడం ఆగిపోతుంది.

విద్యుత్ (current) వున్నపుడు ఫ్యాను తిరుగుతుంది. మరి విద్యుత్ ఆగిపోతే ఫ్యాను (తిరగడం) ఆగిపోతుంది. అలాగే జ్ఞాన విస్తరణ కొనసాగుతున్నంత కాలమూ జీవిత ఆనందం విస్తరిస్తూనే వుంటుంది మరి జ్ఞాన విస్తరణ వేగం మందగించినపుడు విషాదం ఆవహిస్తుంది.

(భగవద్గీతలో అర్జునుడికి విషాదం ఆవహిస్తుంది. ఎందుచేత? ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ వేగం మందగించడం వల్ల భయాందోళనలకు గురి కావడం జరుగుతుంది. పర్యవసానంగా విషాదం + దుఃఖం ఆవహించడం జరుగుతుంది.

**ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణను కావించడానికి ధ్యానం (meditation) చాల సరళమైన సులభమైన మార్గం! మరి ఈ జ్ఞాన విస్తరణను అత్యంత వేగంగా కొనసాగించే మార్గం – స్వాధ్యాయం (Book reading).**

**Spiritual Book reading is the swift short cut to enlightenment**

**Linda Good Man**

**(Star Signs రచయిత)**

**ఎన్‌లైట్‌మెంట్‌కు (జ్ఞానోదయం = నిర్వాణం), అతి వేగమైన అతి దగ్గరయైన మార్గం సాధ్యాయమే! – లిండా గుడ్‌మాన్**

అందుకే ఆధ్యాత్మిక గ్రంథములను విరివిగా చదవాలి. ఒక సంవత్సరంలో ధ్యానం ద్వారా పొందే చైతన్యశక్తి = ఒక దినంలో సాధ్యాయం ద్వారా పొందే చైతన్యశక్తి.

ఇప్పుడు ఈ టెక్నాలజీ యుగంలో (technology era) ఆధ్యాత్మిక శాస్త్రాన్ని సూటిగా చెప్పే కొన్ని వేల గ్రంథాలు లభ్యమవుతున్నాయి.

ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అతివేగంగా విస్తరింపజేసుకోండి. దానికి అనులోనుపాతంలో (proportional) ఆనందం మీకు స్వంతమవుతుంది.

**సర్వదానం ధర్మదానం జయతి**
**సర్వాం రసం ధర్మో రసో జయతి**
**సర్వాం రతిం ధర్మ రతిర్జయతి**
**తృష్ణాక్షయే విముక్తః సర్వ దుఃఖం జయతి**

**– గౌతమ బుద్ధుడు**

సర్వదానములలో కెల్లా జ్ఞాన దానం మహా గొప్పది. సర్వ రుచులలో కెల్లా జ్ఞానమనే రుచి మహా గొప్పది. సర్వ (భౌతిక) సుఖాలలో కెల్లా జ్ఞానం అనే సుఖం మహా గొప్పది. తృష్ణను (మితిమీరిన కోరికలు) జయించినపుడు పొందే ఆనందం మహాగొప్పది. తృష్ణ అనేది లేకపోతే దుఃఖం అనేది వుండదు. అపుడే జీవితంలో ప్రతి క్షణం ఆనందమైనదిగా వుంటుంది.

**కనుక మానవుడా! ఆనందో బ్రహ్మ!**

మనస్సు ఎల్లప్పుడూ చంచలమైనదే. ఈ మనస్సు నుండి నిత్యమూ ఆలోచనలు, ఐడియాలు (ideas), భౌతిక ప్రపంచానికి సంబంధించిన కాన్సెప్టులు (concepts), విశ్లేషణలు, తర్కాలు, స్మృతులు, జ్ఞాపకాలు, ప్రణాళికలు, భయాలు, సందేహాలు, ఆందోళనలు మరి గందరగోళాలు వెలువడుతుంటాయి.

మరి వాటిని వివేచన చేసి (వాటిలో) సత్యం (truth) ఎంత వుందో నిర్ధారించే శక్తి మనస్సునకు వుండదు. వాటిలో సత్యనిర్ధారణ అన్నది బుద్ధి ద్వారా తెలుస్తుంది. బుద్ధి అనేది ఆత్మశక్తిలో అంతర్భాగం! ఆత్మశక్తి ద్వారానే సత్యనిర్ధారణ జరుగుతుంది. ఎంతెంత వెలుతురు వుంటే అంతంత మేరకే మీరు స్పష్టంగా చూడగలుగుతారు. అదే మాదిరిగా మీ జ్ఞాన విస్తరణ ఎంత మేరకు విస్తరించి వుందో అంత మేరకే సత్యంను దర్శించగలుగుతారు.

**(సత్యం వద ధర్మం చర.**

**Seek the Truth and follow Dharma.**

**సత్యమును పొందుము. ధర్మమును ఆచరించుము).**

- ✶ బుద్ధిపై ఆధారపడినపుడు జీవితంలో ఆనందం సంప్రాప్తిస్తుంది.
- ✶ మనస్సుపై ఆధారపడినపుడు (తర్కించే మనస్సు – logic mind భయాందోళనలు, దుఃఖం, విషాదం మరి దుర్భర పరిస్థితులు సంప్రాప్తిస్తాయి.

(జ్ఞానం అనే వెలుతురులో మనస్సు అదుపులో వుంచబడుతుంది ధ్యానం ద్వారా మనస్సు శూన్యమయి (సమాధి స్థితిలో) ఆలోచనా రహిత స్థితిని చేరుతుంది).

ఇది వరకూ చెప్పిన శుష్కమైన మత సిద్ధాంతాలను విసిరికొట్టండి. దారిద్ర్యాన్ని (poverty) అనుభవించడం ద్వారా సత్యం అవగతమవుతుందని ఇంతవరకూ మత గురువులు మీకు బోధించారు.

జీవితంలో ఆనందం (Joy) పొందడానికి, మరి సత్య పరిశోధనకు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాల్సిన అగత్యమూ ఏ ఆత్మశకలానికీ లేదు. సత్య పరిశోధనకు ఎన్నో ఆనందకరమైన మార్గాలున్నాయి.

ఆహ్లాదరకరమైన, ఆనందకరమైన మార్గాల ద్వారా సత్యాన్ని (truth) శోధించి మీ జీవితాలను ఆనందంగా ఆస్వాదించవచ్చు.

జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యలకూ (సవాళ్ళకూ) పరిష్కార మార్గాలు మీ అంతరంగ ప్రపంచంలో ఇపుడే, ఈ క్షణంలోనే, ఈ వర్తమానంలోనే వున్నాయి. ప్రస్తుత ఈ వర్తమాన జీవితంలోని అనుభవాలే మీకు ఏ క్షణానికా క్షణం ఆధ్యాత్మిక సందేశాలను బోధిస్తుంటాయి.

మీ అంతరంగంలో తప్ప బాహ్య ప్రపంచంలో (outer world) మీరు ఎంత శోధించినా ఫలితం ఉండదు. అంతర్ ప్రయాణం ద్వారా, అంతర్ బోధ ద్వారా, మరి ఊహాశక్తి ద్వారా అంతరంగ సామ్రాజ్యంలోనికి ప్రవేశించండి. అక్కడ అన్ని సమస్యలూ సమాధానపరచబడుతాయి.

ఈ భౌతిక ప్రపంచంలో (ఈ భూమి మీద) మీ ఆధ్యాత్మిక చైతన్య పరిణామాన్ని ఎంత మేరకైనా విస్తరించుకోగల అవకాశాలు అపరిమితంగా వున్నాయి.

ఈ భౌతిక ప్రపంచం మరి చైతన్యశక్తి ఒకదానికొకటి పెనవేసుకొని పరిణామం చెందుతున్నాయి. చైతన్యశక్తి యొక్క మరొక రూపాంతరమే

ఈ భౌతిక పదార్థం (Physical matter).

ఐన్‌స్టీన్ (Einstein) చెప్పిన సాపేక్షతా సిద్ధాంతం (theory of realtivity) సరియైనదే. పదార్థం (matter) మాయమయినపుడు అది శక్తిగా రూపాంతరం చెందుతుంది మరి శక్తి మాయమయినపుడు అది పదార్థంగా రూపాంతరం చెందుతుంది.

పదార్థం శక్తిగాను, మరి శక్తి పదార్థంగాను నిరంతరం రూపాంతరము చెందుతూనే వుంటాయి. అలాగే మీ సంకల్ప శక్తి వల్ల ఆత్మలోని చైతన్యశక్తి జీవితానుభవాలుగా రూపాంతరం చెంది వాస్తవరూపం చెందుతున్నాయి.

దుఃఖాన్ని, విషాదాన్ని, దుర్భర పరిస్థితులను ఎంత సరళంగా సృష్టించుకుంటున్నారో – అంతే సరళంగా ఆనందకరమైన జీవిత సంఘటనలను సృష్టించుకోగల సర్వసామర్థ్యాలు మీ అంతరంగంలో ఇమిడి వున్నాయి.

దుఃఖం మరి విషాదం ఎంత అప్రయత్నపూర్వకంగా (effortless) సృష్టింపబడుతున్నాయో అదే మాదిరిగా ఆనందకరమైన జీవితానుభవాలూ అప్రయత్నపూర్వకంగా సృష్టింపబడుతాయి.

గడ్డిపోచ నుండి మహాపర్వతాలు, సముద్రాలు, భూగోళం, సౌరమండలం, నక్షత్రాలు, గెలాక్సీలు, మరి సర్వమూ ఈ విశ్వంలో మహా అందమైనవే; మహా అద్భుతమైనవే; మహిమాన్వితమైనవే.

మీ అంతరంగ ప్రపంచంలో బ్రహ్మపదార్థాన్ని కలిగి వుంటూ జీవితానుభవాలను గడిస్తున్న మీ జీవితమూ మహా అందమైనది.

## మీ జీవితం మహా అందమైనది.

## Life is Beautiful.

మీ జీవితాన్ని మీరే సృష్టించుకుంటున్నారు. మీ వాస్తవాన్ని మీరే

సృష్టించుకుంటున్నారు. ఎవరి వాస్తవానికి వారే బాధ్యులు – అనే సత్యాలు తెలుసుకోనంత వరకూ మీరు జీవితం పట్ల బాధ్యత కలిగి వుండరు. ఈ సత్యాలు తెలిసినపుడే జీవితం అందమైనదిగా (మీకు) అన్పిస్తుంది.

మీ జీవితం పట్ల మీరే బాధ్యత వహించవలసి వుంది. కష్టాలు – సుఖాలు, ఆనందం – దుఃఖం, మానం – అవమానం అన్నింటినీ మీరే సృష్టించుకుంటున్నారు.

ఆనందమయమైన జీవితాన్ని సృష్టించుకుంటున్నదీ మీరే! దుఃఖకరమైన జీవితాన్ని సృష్టించుకుంటున్నదీ మీరే!

మీ జీవితం 'అహంకారం' పరిధిలో ఇరుక్కుపోయి వుండడం వల్ల పరిమితులలో (limitations) ఉంటున్నారు. ఆధ్యాత్మిక చైతన్య పరిణామంలో వేగాన్ని మందగింపజేసి జీవితాన్ని విషాదభరితంగా, దుఃఖకరంగా సృష్టించుకుంటున్నారు.

విశృంఖలమైన మనస్సు ఆధీనంలో వున్నంత కాలం (రీజనింగ్ మైండ్, లాజిక్ మైండ్ etc) సత్య శోధనను కొనసాగించలేరు. సత్యం అనేది మనస్సునకు అందదు.

**మనస్సును జయించాలంటే ఉన్న ఏకైక మార్గం ఆలోచనారహిత స్థితిని (thoughtless stage) ఆశ్రయించడమే.**

భూమి మీద మీ దేహం వున్నంతకాలమూ త్రీ డైమన్షనల్ (three dimensional) అహంకారం, మనస్సు వెంటాడుతుంటాయి. ఈ మనస్సు + అహంకారం త్రీ డైమన్షనల్ తలంతో సంధానం (connection) కలిగి జీవితంలో చోటు చేసుకునే ప్రతి సంఘటననూ, లేదా మీరు ఎంచుకునే లక్ష్యాన్ని / సంకల్పాన్ని విశ్లేషణలు మరి తర్కములు చేస్తుంటుంది.

ఎమోషన్స్ (భావోద్వేగాలు), ఫీలింగ్స్ (స్పందనలు), దుర్భ్రమ, అభిప్రాయాలు, ఆక్షేపణలు, ఆరోపణలు చేయడాలు, తీవ్రమైన భయాలు,

ఆందోళనలు, భ్రాంతులు, పశ్చాత్తాపాలు, ఆతృతలు, బాధలు, పేదరికత్వం పట్ల భయాలు, మరణ భయం, అపజయ భయం, అనారోగ్య భయం, తిరస్కార భయం, నష్టపోతామనే భయం, ప్రకృతి వైపరీత్యాల పట్ల భయం మొదలగు వాటిని సృష్టించేది మీ మనస్సే! ఇవి మనస్సు యొక్క ఉత్పత్తులు.

ఆత్మశక్తిలో అవేవీ వుండవు. అంతరంగ ప్రపంచంలో చైతన్యశక్తి మాత్రమే వుంటుంది. అంతర్ ప్రపంచం యొక్క ఉత్పత్తి ఈ దేహం (physical body).

ఉల్లిపాయ (onion)లో అనేకానేక పొరలు (అనంతమైన పొరలు) వున్నాయని ఊహించుకోండి. ఉల్లిపాయ యొక్క పైపొర (outer layer) బాహ్య ప్రపంచంతో (outer world)తో అనుసంధానం కలిగి వుంటుంది. అదే మాదిరిగా అంతర్ ప్రపంచంలోని అనంతమైన మనోశక్తికి (infinite mind power ) అపరిమితమైన పొరలున్నాయని ఊహించుకోండి. ఆ పొరలలో పై పొర (outer layer)ను మనస్సు + అహంకారం + మానవ ఇంటెలిజెన్స్‌గా పోల్చవచ్చు.

ఉల్లిపాయలోని అన్ని పొరలూ ఉల్లిపాయలోని భాగమే. అదే మాదిరిగా అంతరంగంలోని ఆత్మశక్తి, బాహ్య ప్రపంచంతో సంబంధం కలిగి వున్న మనస్సు + అహంకారం + మానవ ఇంటెలిజెన్స్ కూడ ఆత్మశక్తి యొక్క భాగమే.

అంతర్ ప్రపంచంలోని ఆత్మశక్తిని వేరుగాను, మనస్సు + అహంకారం + మానవ ఇంటెలిజెన్స్‌ను వేరుగాను విభజించడానికి (division) వీలులేదు. అన్నీ చైతన్యశక్తిలోని (consciousness) అంశాలేనని మీరు అర్థం చేసుకోవాలి.

భౌతిక ప్రపంచంలో (physical world) జీవితం కొనసాగుతున్నంత కాలమూ కర్మలు ఆచరించవలసి వుంది. (ఇతర లోకాలలోనూ కర్మలను

ఆచరించవలసి వుంది). శరీరం ఏర్పడక ముందూ మరి శరీరం నశించిన తర్వాత ఆత్మ వుంటుంది. ఈ ఆత్మ యొక్క జీవితం అనంతకాలం కొనసాగుతూనే (అనేకానేక లోకాలలో) వుంటుంది.

ఈ ఆత్మ యొక్క తాత్కాలికమైన భౌతిక పరమైన ఛాయ (physical image) ఈ దేహం! ఈ దేహం ఉన్నంతకాలమూ కర్మలను (భూమి మీద) ఆచరించవలసి వుంటుంది. అకర్మిడిగా ఎప్పటికీ వుండలేరు...

మరి కర్మలు ఆచరించడానికి సంకల్పాలను ఎంచుకోవలసి వుంటుంది. సంకల్పాలు లేకుండా కర్మల ఆచరణ ఏమాత్రం వుండదు.

సంకల్పాలు కారణం (cause) అయితే పర్యవసానంగా కలిగిన కర్మలు కార్యం (effect) అవుతుంది.

**కారణ కార్య సంబంధం ఇది!**

ఇంకెందుకు భయాలు? ఇంకెందుకు సంకోచం? ఆత్మశక్తి అపరిమితం (unlimited) అని తెలిసిన తర్వాత నిస్సంకోచంతో, నిర్భయంతో అత్యున్నత సంకల్పాలను / లక్ష్యాలను ఎంచుకుని ఆత్మ చైతన్య పరిణామం చెందుదురు గాక!

***Note :*** **కళ్ళు మూసి చూసేది అంతరంగ ప్రపంచాన్ని మరి కళ్ళు తెరిచి చూసేది బాహ్యప్రపంచాన్ని అని తెలుసుకోవాలి.**

# 2. ఆలోచనలు భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందే ప్రక్రియ

# (The process of manifestation of thoughts into physical events)

- **The answers to the nature of reality, the intimate knowledge of All That Is (God) that you all seek, is within your present experience. It will not be found outside of yourselves, but through an inner journey into yourself, through yourself and through the world that you know-**

**- SETH**

# 2. ఆలోచనలు భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందే ప్రక్రియ

భూమి మీద జన్మలు తీసుకుంటున్న జీవాత్మలకు మౌలికంగా నాలుగు క్షేత్రాలుంటాయి!

1. సంకల్పాలు, వాంఛలు, ఆకాంక్షలు, కోరికలు మొదలగు వాటి ద్వారా **భౌతిక క్షేత్రములో** (physical field) జీవితానుభవాలను ఆస్వాదిస్తూ, తద్వారా జ్ఞాన విస్తరణను, చైతన్య పరిణామాన్ని పొందడం జరుగుతుంటుంది.

మీరు ఎంచుకునే సంకల్పాలలో (intents)లో క్వాలిటీ (quality) మీ చైతన్యశక్తి యొక్క ఎరుకత (awareness) పై ఆధారపడి వుంటుంది. చైతన్య శక్తి పట్ల ఎరుకత (awareness of consciousness) అంటే మీ ఆత్మశక్తికి గల అనంతమైన శక్తిసామర్థ్యాలు + అనంతమైన ఇంటెలిజెన్స్ మీ కాన్షియస్ మైండ్ పరిధిలోకి రావడం!

మనస్సు + అహంకారం ప్రభావానికి లోనయినవారు భౌతిక క్షేత్రంలో తృప్తి పొందాలని చూస్తుంటారు. కాని కేవలం భౌతిక క్షేత్రంలో పొందే జీవితానుభవాల ద్వారా తృప్తి + ఆనందం సంపూర్తిగా సంప్రాప్తించదు.

ఉన్నది దేహం మాత్రమే మరి భౌతిక క్షేత్రం మాత్రమే. అంతా ఇక్కడే అని తలపోసేవాళ్ళు ఇక్కడే సంతోషాన్ని పొందాలనుకుంటారు. శాశ్వతమైన సంతోషం మరి ఆనందం భౌతిక క్షేత్రంలో సంప్రాప్తించదు.

2. **ప్రాణ క్షేత్రం నుండి భౌతిక క్షేత్రం** ఉద్భవిస్తుంది. జీవశక్తి క్రియలన్నీ ఈ ప్రాణ క్షేత్రములోనే వుంటాయి. దేహంలోని జీర్ణ ప్రక్రియలు మరి

ఇతర జీవశక్తి కార్యకలాపాలు ఈ ప్రాణ క్షేత్రంలో వుంటాయి.

దేహంలో చైతన్యశక్తి ఆవరించి వుంటుంది. ఈ చైతన్యశక్తి అనేది ఆత్మశక్తికి మరి జీవితానుభవాలకు మధ్య వారధిగా వుంటుంది. వారధిగా పనిచేసే ఈ చైతన్యశక్తినే ప్రాణ క్షేత్రం అంటారు. అంటే భౌతిక ప్రపంచానికి మరి అంతర్ ప్రపంచానికి మధ్య అనుసంధానాన్ని ఏర్పరిచేదే ఈ ప్రాణ క్షేత్రం!

3. **ఇక మూడవది భావనా క్షేత్రం!** సంకల్పాలు, వికల్పాలు కలిగేది ఈ భావనా క్షేత్రంలోనే. ఆలోచనలు, ఆకాంక్షలు, కోరికలు, వాంఛలు, లక్ష్యాలు మరి సంకల్పాలు ఈ భావనా క్షేత్రంలో పుడుతాయి. ప్రాణ క్షేత్రం ద్వారా ఆత్మశక్తిలోనికి (ఆత్మ క్షేత్రం) ప్రవేశించి అక్కడ తగినంత శక్తిని కూడగట్టుకున్న తర్వాత బాహ్య ప్రపంచంలోనికి జీవితానుభవాలుగా వాస్తవరూపం చెందుతాయి.

మానవ ఇంటెలిజెన్స్ (human intelligence), అహంకారం, తర్కం, విశ్లేషణ, ఆలోచనలు, సంకల్పాలు, భయాందోళనలు, గందరగోళాలు అన్నీ కూడ భావన క్షేత్రంలోనే చోటు చేసుకుంటుంటాయి.

## యద్భావం తద్భవతి

మీ భావాలు ఎలా వుంటాయో మీ జీవిత గతి కూడ అలానే వుంటుంది.

భావాలు / సంకల్పాలు / లక్ష్యాలు ఎక్కడి నుండి పుడుతున్నాయి? మీ గుణాల నుండి పుడుతున్నాయి. మీ గుణాల వాసనలకు అనుగుణంగా భావాలు / సంకల్పాలు వెలువడుతాయి. వాటికనుగుణంగానే మీరు ఆచరించే కర్మలుంటాయి.

కాన్షియస్ మైండ్ (చేతనా మనోశక్తి – conscious mind) పరిధిలో ఈ భావనా క్షేత్రం వుంటుంది. భౌతిక క్షేత్రంతో ముడిపడిన వాటికి మరి

అంతర్ ప్రపంచంలోని శక్తి సామర్థ్యాలకు మధ్య అనుసంధానాన్ని ఏర్పరిచేది కాన్షియస్‌మైండ్!

సంకల్పాలు / లక్ష్యాలు ఏర్పరుచుకున్నప్పుడు భావనాక్షేత్రంలోని ఊహాశక్తి ద్వారా (power of imagination) అంతర్ ప్రపంచంలోనికి చేరవేయడం జరుగుతుంది.

కలలు + ఎమోషన్స్ (emotions) + ఫీలింగ్స్ (స్పందనలు) + అంతర్ ప్రపంచానికి శరణాగతి (surrender to the inner self) ద్వారా మీ సంకల్పాలను / లక్ష్యాలను / భావనలను (ఇవి భావనా క్షేత్రంలో ఉద్భవించేవి) అంతర్ ప్రపంచానికి చేరవేసినపుడు, అంతరంగంలోని మెకానిజమ్స్ ద్వారా కొన్ని ప్రక్రియలు జరిగి ఆత్మ యొక్క చైతన్యశక్తియే (బాహ్య ప్రపంచంలోనికి) జీవిత సంఘటనలుగా వాస్తవరూపం (manifestation) చెందడం జరుగుతుంది.

ఈ మెకానిజమ్ గురించి ఈ అధ్యాయంలో సంక్షిప్తంగా తెలియజేస్తాను.

అనేకానేక జన్మ కర్మ పరంపరల ఫలితంగా భావసంపద + జ్ఞాన సంపద మీకు సంప్రాప్తిస్తుంది. అంతే కాకుండా ఆత్మశకలం తనకు గల ఇతర అంశాత్మల నుండి [(సంభావ్య ఆత్మలు (probable selves) ప్రత్యామ్నాయ ఆత్మలు (alternative selves) మరి సమాంతర ఆత్మలు (parallel selves)] జ్ఞానాన్ని పొందుతుంటుంది.

ఈ ఆత్మ (మీ దేహంలోని దేహి) మీ ఒక్క దేహానికి మాత్రమే పరిమితం కాదు. ఆత్మకు గల లక్షలాది... కోట్లాది దేహాలలో మీ దేహం ఒకటి. ఈ కోట్లాది దేహాలలోని ఆత్మలయిన మీరు పరస్పరం జ్ఞాన మార్పిడిని (sharing of knowledge) చేసుకుంటారు. కాన్షియస్‌నెస్ ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా ఈ జ్ఞాన మార్పిడి నిరంతరమూ (జాగ్రదావస్థ + స్వప్నావస్థ

+ సమాధి స్థితులలో) కొనసాగుతూనే వుంటుంది.

అంతరంగ ప్రపంచంలోని ఆత్మక్షేత్రం యొక్క భాగమే ఈ భావనాక్షేత్రం.

భావనాక్షేత్రంలో ఏర్పడిన సంకల్పాలు, వికల్పాలు ఆత్మ క్షేత్రంలోనికి ప్రవేశించి అంతర్గత మెకానిజమ్ ద్వారా బాహ్య ప్రపంచంలోనికి (ఆ చైతన్యశక్తి రూపాంతరం చెంది) జీవితానుభవాలుగా రూపాంతరం చెందుతాయి.

## As you thinketh in your heart, so you will be.

## మీ హృదయంతో ఏది ఆలోచిస్తారో దానికను గుణంగానే మీ జీవితగతి వుంటుంది.

భావావేశాలు (emotions), స్పందనలు (feelings) దుర్భ్రమ, అభిప్రాయాలు, ఆరోపణలు, నిందించడం, వాదించడం, భయం, ఆందోళన, ఆతృత, అసహనం, పశ్చాత్తాపం మొదలగునవి ఈ భావనా క్షేత్రంలో నుండే ఉద్భవిస్తాయి.

ఎ) భావనా క్షేత్రంలో ఏర్పడిన సంకల్పాలు (intents) అంతర్ ప్రపంచంలోని ఆత్మక్షేత్రంలోకి ప్రవేశిస్తాయి. అక్కడ అంతర్ మెకానిజమ్‌లో (inner mechanism) చైతన్యశక్తితో సంకల్పాలకు ఒక అదృశ్యరూపం (invisible form) ఏర్పడుతుంది.

బి) అదృశ్య రూపాన్ని సంతరించుకున్న సంకల్పాలు తిరిగి మళ్ళీ ప్రాణ క్షేత్రంలోకి ప్రవేశించి జీవ రసాయనిక శక్తి + విద్యుదయస్కాంత శక్తిని పొంది భౌతిక పదార్థంతో (physical matter) సంయోగం చెందడానికి సిద్ధంగా వుంటుంది.

సి) జీవ రసాయనిక శక్తి + విద్యుదయస్కాంత శక్తిని పొందిన (చైతన్య శక్తితో కూడిన) అదృశ్యరూపంలోని సంకల్పాలు భౌతిక క్షేత్రంలోకి ప్రవేశించే ముందర పదార్థాన్ని (matter) పరమాణువులు (atoms), అణువుల రూపంలో తమలో ఇముడ్చుకొని భౌతిక సంఘటనలుగా (physical events) వాస్తవ రూపం చెందుతాయి.

4. **ఇక నాలుగవది ఆత్మక్షేత్రం**. ఆత్మక్షేత్రంలోనే బ్రహ్మపదార్థం (All That Is ) ఉంటుంది. ఈ బ్రహ్మపదార్థంనే చైతన్యశక్తి అని, మూలచైతన్యం అని, దైవపదార్థం అని రకరకాల పేర్లతో పిలుచుకోవచ్చును.

బ్రహ్మపదార్థంలో వున్నది ఒకటి మాత్రమే. అక్కడ ద్వంద్వాలుండవు. అక్కడ అద్వైతం (oneness) మాత్రమే వుంటుంది.

**బ్రహ్మపదార్థంలో :**

✶ వెలుతురు మాత్రమే వుంటుంది. చీకటికి ఉనికి లేదు

✶ సత్యం మాత్రమే ఉంటుంది. అసత్యానికి ఉనికి లేదు

✶ జీవం మాత్రమే ఉంటుంది, మృత్యువు వుండదు

✶ ఏకత్వం (అద్వైతం – oneness) మాత్రమే ఉంటుంది, కాని ద్వంద్వం లేదా భిన్నత్వం ఉండదు.

✶ పుణ్యం మాత్రమే ఉంటుంది, కాని పాపం ఉండదు

✶ నిష్కపటత్వం, పరిశుద్ధత మాత్రమే వుంటుంది కాని కల్మషం ఉండదు

✶ సంపూర్ణత్వం (పరిపూర్ణత్వం completeness )వుంటుంది కాని వెలితి (అసంపూర్ణత్వం) ఉండదు

ఆత్మక్షేత్రంలో ప్రవేశించిన మనిషికి ప్రాపంచిక సుఖాలకు ఆవల (ఐహిక సుఖాలను) మరేదో మహోజ్వల సత్యం ఉన్నదని గ్రహిస్తారు.

సత్యాన్వేషికి ఆత్మ క్షేత్రంలో మరో గొప్ప ప్రపంచానికి ద్వారాలు తెరుచుకుంటాయి. బ్రహ్మ పదార్థాన్ని అస్వాదిస్తారు, మహా సత్యాన్ని దర్శిస్తారు.

ఆత్మక్షేత్రంలో క్రీడిస్తూ ఆనందిస్తుండే వాళ్ళకు ఇక భౌతిక వ్యామోహాలు వుండవు. శాశ్వతమైన సత్యాన్ని (శ్రేయస్సు) ఆస్వాదిస్తూ ఆనందంలో జీవిస్తుంటారు.

బుద్ధుడు, జీసస్ క్రైస్ట్, శ్రీకృష్ణ లాంటి యోగియోద్ధులు ఆ కోవకు చెందిన వారే. భౌతిక ప్రపంచంలో పొందాల్సింది (వారి స్థితిలో) ఇక ఏమీ మిగిలి వుండదు. వారి స్థాయిలో (ఆ ఆత్మజ్ఞాన స్థాయిలో) భౌతిక వ్యామోహాలు ఇక ఎంత మాత్రమూ ఉండవు.

భూమి మీద మానవులందరూ ఆ స్థాయికి ఆత్మ చైతన్య పరిణామం చెందవలసి వుంది. అంతవరకూ మీరు సాధన చేయవలసి ఉంది.

సంకల్పాలు/లక్ష్యాలు అనేవి బుద్ధుడు, జీసస్ క్రైస్ట్ స్థాయి చేరుకునేంతవరకు భౌతిక క్షేత్రములో పదార్థంతో (matter) ముడిపడిన జీవితానుభవాలు అత్యంతావశ్యకం.

సంకల్పాలు / లక్ష్యాల ద్వారానే జీవితానుభవాల సృష్టి వుంటుంది. జీవితానుభవాల కోసమే కర్మలను ఆచరించవలసి వుంది. భౌతిక సంఘటనలతో కూడిన కర్మలను ఆచరించటమూ ఆధ్యాత్మికమే. ఈ భూప్రపంచంలో ఆచరించే కర్మలన్నీ ఆధ్యాత్మిక చైతన్య పరిణామం కోసమే.

బుద్ధుడు, జీసస్ లాంటి యోగులు కూడా ఆ స్థాయిలో కర్మలను ఆచరిస్తూనే ఉంటారు. ఈ లోకంలో గాని, మరోలోకంలో గాని ఏ జీవాత్మా కూడా, ఏ యోగి కూడా కర్మలను ఆచరించకుండా వుండటం జరగదు.

బుద్ధుడు, జీసస్, శ్రీకృష్ణ స్థాయిగల యోగులు మానవుడు + ఇతర జీవాత్మలకు జీవితశాస్త్రం గురించి ప్రామాణికతలను (standards) ఏర్పరచి ఆచరిస్తారు. వారు (ఆ యోగులు) ఏ ప్రామాణికత్వం ఆధారంగా లోకంలో జీవిస్తారో వాటినే ప్రామాణికంగా తీసుకొని ఈ లోకంలోని మానవులందరూ జీవించవలసి ఉంది. ఆ స్థాయిని చేరుకునేంతవరకు ఏ

జడ్జిమెంట్స్ మరి ఏ అభిప్రాయాలు కలిగివుండటానికి మీకు హక్కు లేదు.

## Judge Ye Not - (Jesus).

## తీర్పు చెప్పకుడు.

బుద్ధుడు, జీసస్ క్రైస్ట్, శ్రీకృష్ణ లాంటి యోగులు ప్రామాణికతలను ఏర్పరచగలరు. వాటినే అందరూ ఆచరించవలసి వుంది.

భూలోకంనకు సంబంధించి, భూమి + మానవ జాతి + ఇతర జీవజాతుల చైతన్యశక్తి ఒక నిర్దిష్ట వ్యాప్తి(a specific range)లో వుంటుంది. **మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం)**లో ఈ విషయం గురించి వివరించడం జరిగింది.

ఉదాహరణకు భూమి + దానిపై గల జీవరాశుల చైతన్యశక్తి యొక్క ఫ్రీక్వెన్సీ (frequency of the consciousness) యొక్క వ్యాప్తి 1,000 Hz నుండి 10,000 Hz వుందని ఊహించుకోండి.

భూమి + దానిపై గల జీవరాశుల ఆధ్యాత్మిక ప్రగతిని సాధించడం + చైతన్యశక్తి పరిమాణం చెందడం ద్వారా ఈ వ్యాప్తిని 10,500 Hz నకు లేదా 1 లక్ష Hz నకు లేదా ఇంకా ఎంత మేరకు అయినా విస్తరింపజేయ వచ్చును.

(ఫ్రీక్వెన్సీ =frequency= 1 సెకనుకు చేసే కంపనాల vibrations సంఖ్య – దీని ప్రామాణికత సైన్సులో హెర్ట్జ్ hertz అంటే 1 సెకనులో 50 కంపనాలు (vibrations) వుంటాయని అర్థం).

భూమి + దానిపై గల జీవరాశుల (మనిషి + ఇతర జీవాత్మలు) చైతన్యశక్తి యొక్క పౌన:పున్యం (ఫ్రీక్వెన్సీ) 10,000 Hz నుండి ఎంత మేరకైనా వ్యాపించవచ్చు. దానికి పరిమితం (limitation) అంటూ ఏదీ వుండదు.

అయితే ఈ చైతన్యశక్తి పరిణామాన్ని అతి వేగంగా వ్యాప్తి చెందించగల శక్తి సామర్థ్యాలు (జంతు జాతులు + వృక్ష జాతులు+ కీటక జాతులు + జలచర జాతుల కంటే) మానవజాతికి ఎక్కువగా ఉన్నాయి. మానవ జాతి ఒక పెద్దన్నయ్య (big brother) పాత్రను పోషించవలసి ఉంది.

అన్ని జీవజాతుల చైతన్యశక్తిని పెంచటంలో మానవజాతి ఎంతో బాధ్యత వహించవలసి వుంది.

భూమిపై గల జీవజాతులన్నింటి దేహాలలోను వుంటున్న భౌతిక ధాతువులు (physical elements) భూమికి సంబంధించిన మనిషి + ఇతర జీవజాతులన్నింటిలోను ఒకే రేంజి (వ్యాప్తి) లోని జీవచైతన్యశక్తిలో నిండిన దేహనిర్మాణం వుంటుంది.

కాకపోతే కీటక జాతులు ఒక చైతన్యశక్తి స్థాయిలోను, వృక్షజాతులు మరొక చైతన్యశక్తి స్థాయిలోను, జంతు జాతులు మరొక చైతన్యశక్తి స్థాయిలోను, మానవ జాతి ఇంకొక చైతన్యశక్తి స్థాయిలోను ఉంటాయి.

ఉదాహరణకు మానవ జాతి యొక్క చైతన్యశక్తి విస్తరించినప్పుడు దాని ఫలితం అన్ని జీవజాతులకూ (కీటక జాతులు, వృక్షజాతులు, జంతుజాతులు, పక్షి జాతులు, సముద్ర జంతుజాతులు మొ॥) పంచబడుతుంది.

క్రిములు, కీటక జాతులు 1000 Hz ఫ్రీక్వెన్సీ గల చైతన్య శక్తి స్థాయిలో (ఉదాహరణ మాత్రమే), మానవ జాతి 10,000 Hz చైతన్య స్థాయికి దగ్గరగా (ఉదాహరణకు మాత్రమే) వుండవచ్చు. ఈ స్థాయిని 20,000 నకు పెంచవచ్చు. లేదా 30,000 Hz నకు పెంచవచ్చు.

ఈ చైతన్యశక్తి ఫ్రీక్వెన్సీ పెరిగే కొలది మనిషి యొక్క జీవిత విలువలు మరి జీవిత వికాసంలో క్వాలిటీ (Quality) పెరుగుతుంది. దీని ఫలితంగా ఇతర జీవ జాతుల జీవిత వికాసంలోను క్వాలిటి (Quality) పెరుగుతుంది.

ఈవిధంగా ఈ భూమి మీద స్వర్గాన్ని ఆవిష్కరించవచ్చును.

ఈ చైతన్యశక్తి ఫ్రీక్వెన్సీ స్థాయి పెరిగే కొలది (10,000 Hz నుండి ఆ పైకి) మీరు మానవత్వం నుండి దైవత్వం (from humanity to divinity) వైపు మెల్ల మెల్లగా ప్రయాణిస్తారు.

భూమి + మానవజాతి + ఇతర అన్ని జీవజాతులు సమిష్టిగా (collective) చైతన్య పరిణామం చెందవలసివుంది.

ఐన్‌స్టీన్ అనే శాస్త్రవేత్త భౌతిక శాస్త్రంలో కొన్ని సిద్ధాంతాలను కనుగొన్నాడు. దాని ఫలితంగా మానవజాతి సమస్తమూ లబ్ధిపొందింది. కంప్యూటర్‌ను (computer) ఒక శాస్త్రవేత్త కనుగొంటే మానవజాతి సమస్తమూ లబ్ధిపొందింది. ఆవిరి యంత్రాన్ని (steam engine) ఒక శాస్త్రవేత్త కనుగొంటే దాని ఫలితం మానవజాతి సమస్తానికి లాభం చేకూర్చింది.

అదే మాదిరిగా మీరొక్కరూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఇతోధికంగా వృద్ధి చేసుకుంటే దాని ఫలితం (result) మానవజాతికంతా పంచబడుతుంది (sharing). ఈ భూప్రపంచంలోని మానవజాతిని + ఇతర జీవజాతులను ప్రభావితం చేసి ఆశావహ మార్పులు (positive changes) తీసుకురావటానికి మీరొక్కరి ఆధ్యాత్మికశక్తి (మీరు ఇతోధికంగా పెంచుకుంటే) చాలు.

మీరొక్కరే ఈ భూ ప్రపంచాన్ని ప్రభావితం చేయగల శక్తి సామర్థ్యాలు కలిగి వుంటున్నారు. అలాగే ప్రతి మనిషీ ఈ భూ ప్రపంచాన్ని సమస్తమూ ప్రభావితం చేయవచ్చు. ఎంచేతంటే మానవులందరిలోను వుంటున్నది ఒకే పదార్థం.

ఒక మనిషి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరింప జేసుకుంటే దాని ఫలితం సమస్త మానవజాతికి పంచబడుతుంది. ఇది ఒక అదృశ్య ప్రక్రియ (invisible process). ఉదాహరణకు మీరు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తారంగా పెంచుతున్నారనుకోండి.

దాని పర్యవసానంగా మీరు ఎంతో చైతన్యశక్తి పరిణామ వృద్ధిని (development of consciousness evolution ) పొంది వుంటారు. ఈ చైతన్య శక్తి(మీ అంతరంగంలోని) సమస్త మానవులకూ చైతన్య శక్తి ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా పంచబడుతుంది. తద్వారా మానవులందరికి చైతన్య పరిమాణం కొంతమేరకు వృద్ధి చెందుతుంది.

**ఒకరి ఆధ్యాత్మిక శక్తి + ఆధ్యాత్మిక జ్ఞానం ఎదుగుదల మానవజాతి అంతటికీ పంచబడుతుంది. అంతేకాకుండా దాని లాభాలు భూమిపై అన్ని జీవజాతులకు పంచబడుతుంది. దీని పర్యవసానంగా (భూమి + మానవజాతి + ఇతర అన్ని జీవజాతులు) భూలోకం యొక్క చైతన్యశక్తి వ్యాప్తి (range of the consciousness) 10,000 Hz) (ఉదాహరణకు మాత్రమే) నుండి 20,000 Hz లేదా 30,000 Hz ఇంకా ఎంత ఎక్కువకైనా పెంచవచ్చు.**

**ఈ చైతన్యశక్తి వ్యాప్తి పెరిగే కొలది, భూమిపై దివ్యత్వం (divinity) వైపు పురోగమిస్తున్నారని మీరు పరిగణించవచ్చును.**

## భూమిపై దివిని ఆవిష్కరించే ప్రక్రియ (establishing the heaven on the Earth) ఇదే.

భూమి + అన్ని జీవజాతుల చైతన్యశక్తి వ్యాప్తి ఎంత గరిష్టంగా అయినా పెరగవచ్చు. దీనికి పరిమితులంటూ ఏవీవుండవు. భూలోకం (భూమి + దానిపై జీవజాతులు) యొక్క చైతన్యశక్తి వ్యాప్తి వృద్ధి చెందితే అది విశ్వచైతన్యశక్తి వ్యాప్తియొక్క వృద్ధిగా అవుతుంది.

కనుక మీరొక్కరూ ఆధ్యాత్మికంగా శక్తివంతులైతే దాని ప్రభావం భూలోకాన్ని మరి విశ్వాన్ని ప్రభావితం చేసి చైతన్యశక్తి వ్యాప్తిని వృద్ధి చేసిన వారలౌతారు. ఈ విశ్వంలో (universe) మీరు ఎంత ప్రాముఖ్యమైన వారో, ఎంతటి శక్తివంతులో, ఎంతటి విశిష్టమైనవారో ఇప్పుడు అర్థమౌతుందా?

**ఎంచేతంటే మీరు దైవమే గనుక! మీరు బ్రహ్మపదార్థమే గనుక! మీరు ఈ మహామూల చైతన్యంలోని అంశమే గనుక ! ఈ బ్రహ్మండ బ్రహ్మపదార్థంలోని అంశాత్మ గనుక!**

మీ అంతరంగ ప్రపంచంలోని బ్రహ్మపదార్థం ఈ భూమిమీద సమస్త జీవజాతుల అంతరంగంలోని బ్రహ్మపదార్థాలను ప్రభావితం చేస్తుంది.

**సర్వం ఖల్విదం బ్రహ్మ!**

**ఈ విశ్వంలోని సమస్తమూ బ్రహ్మమయమే !**

## ఆలోచనలు భౌతిక సంఘటనలుగా రూపాంతరం చెందే ప్రక్రియ:

మిమ్ములను ఒక వ్యక్తి విమర్శిస్తున్నప్పుడు లేదా పొగుడుతున్నప్పుడు (మీరు) భావోద్వేగాలకు లోనౌతారు. పర్యవసానంగా మీ ముఖ కవళికల్లో మార్పు వస్తుంది. ఒక వ్యక్తి మిమ్ములను ఘాటుగా విమర్శిస్తుంటే మీ ముఖం ఎర్రగా మారుతుంది. ఉక్రోషంతో ఊగిపోతుంటారు.

ఇంకొక సందర్భములో ఒక వ్యక్తి మీ నైపుణ్యాన్ని, మీ వృత్తిని గౌరవించి పొడిగినప్పుడు మీ ముఖం ఆనందంతో వెలిగిపోతుంది.

ఈ పుస్తకాన్ని చదువుతున్నప్పుడు మీకు ఆనందంగా ఉండొచ్చు. ఈ ఆనందం తాలూకు భావాలను మీ ముఖంలో పసిగట్టవచ్చు.

ఒక మనిషి ప్రయోగించే మాటలు (విమర్శలు, లేదా పొగడ్తలు) మీ దేహంపై అంత ప్రభావం చూపగలిగినప్పుడు ఆలోచనా తరంగాలు (thought waves) మరింత ఎక్కువగా ప్రభావాన్ని ఎందుకు చూపవు?

ఒక వ్యక్తి విమర్శిస్తే ఆ మాటల ప్రభావం వల్ల మీ మనస్సు గాయపడుతుంది. దాని పర్యవసానంగా మీ దేహంలో జీవరసాయనిక

మార్పులు సంభవిస్తాయి. ఈ మార్పులు మీ ముఖంలో చాలా స్పష్టంగా కన్పిస్తాయి.

Face is the index of your feelings – మీ ఫీలింగ్స్ యొక్క ప్రతిబింబం మీ ముఖ కవళికల ద్వారా తెలుస్తుంది. మీలోని భావాలను మీ ముఖం తెలియజేస్తుంది.

కేవలం విమర్శలతో లేదా పొగడ్తలతో కూడిన మాటలే మీ ఆలోచనలను (మనస్సును) ప్రభావితం చేసి దేహంలో జీవరసాయనిక + విద్యుదయస్కాంత మార్పులను సంభవించజేసినప్పుడు ఆలోచనలుమటుకు ఎందుకు ప్రభావితం చేయవు?

లేదూ మీరు ఒక బాధలో, దు:ఖంలో లేదా కోపంలో వుంటున్నట్లయితే దాని పర్యవసానంగా మీ దేహం యొక్క ఆరోగ్యం దెబ్బతింటుంది. బాధ, దు:ఖం, కోపం అనేవి మనస్సు నుండి వెలువడే ఆలోచనా విద్యుదయస్కాంత తరంగాలే (electro magnetic thought waves) నని మీరు గ్రహించాలి.

ఒక వ్యక్తి యొక్క విమర్శలు లేదా పొడగ్తలు లేదా మీ ఆనందకర భావాలు లేదా ఒక పుస్తకంలోని భావాలు వాటి విద్యుదయస్కాంత తరంగ శక్తి ద్వారా మీ మనస్సును + శరీరాన్ని ప్రభావితం చేస్తున్న మాదిరిగానే, మీ మనోశక్తి నుండి వెలువడే సంకల్పాలు, ఆలోచనలు, లక్ష్యాలు కూడా మీ శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. మరి మీ జీవితంలో భౌతిక సంఘటనలను సృష్టిస్తాయి.

భౌతికసంఘటనలను మీ చేతులతో తయారు చేస్తున్నారని నేను (సేత్ మాస్టర్) చెప్పడం లేదు. మీ ఆలోచనా తరంగాలు (సంకల్పాల వల్ల సిద్ధించినవి) భౌతిక సంఘటనలను సృష్టిస్తాయి.

కోపం వచ్చినప్పుడు ఆ భావాలను ముఖ కవళికలు మరియు శరీర భంగిమల్లో వ్యక్తపరచబడుతున్నాయి.

అంటే ఈ భావాలు కూడా ఆలోచనా తరంగాలు అనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాయి.

ఆలోచనా తరంగాలు (=భావాలు) ముఖ కవళికలతో మరి శరీర భంగిమలతో వ్యక్తపరచబడుతుంటే – ఆలోచనలు శరీర భంగిమలుగా రూపాంతరం చెందుట.

శరీరంలో జీవరసాయనిక చర్యలు సంభవించుట, మరి ఆ చర్యల వల్ల శరీర ఆరోగ్యం ప్రభావితం అగుట జరుగుతున్నాయి.

కోపం, దుఃఖం, విషాదం మొదలగునవి దేహ ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తున్నాయి. సంతోషం, అనందం అనేవి దేహ ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేస్తున్నాయి.

కోపం, దు:ఖం,విషాదం, ఆతృత, అసహనం, మొ॥ మరి ఆనందం, సంతోషం, ప్రేమ, కరుణ, దయ, దాతృత్వం, క్షమాగుణం మొ॥ శరీరాన్ని ప్రభావితం చేసి ఆరోగ్యాన్ని క్షీణింపజేయడం లేదా ఆరోగ్యాన్ని పటిష్టపర్చడం మాదిరిగా

మీ ఆలోచనా తరంగాలు (లక్ష్యాలు / సంకల్పాలకు సంబంధించినవి) దేహాన్ని మరి జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. మీ ఆలోచనా తరంగాలే జీవితంలో భౌతిక సంఘటనలను సృష్టిస్తాయి.

## You create your own reality - మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు.

మీ భావాలను + ఫీలింగ్స్‌ను (ఆలోచనా తరంగాలను) మీ దేహం ద్వారా వ్యక్తపరచి మీ ఆరోగ్యాన్ని (మీరు సృష్టించు కుంటున్నట్లే –మీరు సంకల్పాలు / లక్ష్యాల ద్వారా వెలువడిన ఆలోచనా తరంగాలు భౌతిక వస్తువులు, భౌతిక సంఘటనలను సృష్టిస్తున్నాయి.

ఈ గ్రంథంలోని వాక్యాలు మిమ్ములను ప్రభావితం చేస్తున్నాయి. ఈ వాక్యాలు పేపరు మీద ఇంకుతో ముద్రించబడుతున్నాయి. కాని మిమ్ములను ప్రభావితంచేయగల అదృశ్య శక్తి (invisible power) వాటికి ఉంది. ఈ గ్రంథంలోని వాక్యాలు మీలో భావోద్వేగాలను (ఎమోషన్స్) మరి స్పందనలను (ఫీలింగ్స్) కలుగజేస్తున్నాయి.

అంటే ఇంకుతో కాగితంపై ముద్రింపడిన వాక్యాలకు మిమ్ములను ప్రభావితం చేసే అదృశ్య శక్తి వుంది. ఈ అదృశ్య శక్తినే చైతన్యశక్తి (consciousness) అంటారు.

ఈ వాక్యాలకు గల చైతన్యశక్తితో మీ జీవితంలో పెనుమార్పులు సంభవించి గొప్ప గొప్ప జీవితానుభవాలు పొందేందుకు అవకాశం సంభవిస్తున్నది. ఈ గ్రంథం మీలో ఆలోచనా తరంగాలను ఉద్భవింపజేసి జీవిత సంఘటనలను సృష్టిస్తున్నాయి.

**ఆలోచనా తరంగాల నుండి జీవిత సంఘటనలు (జీవితానుభవాలు) సృష్టింపబడుతున్నాయి.**

ఈ పదాల కూర్పు ఒక వాక్యం అవుతుంది. ఇలాంటి వాక్యాలన్నీ కలిసి ఒక గ్రంథం అవుతుంది. వాటి ద్వారా ఆలోచనల రూపంలో భౌతిక వస్తువును సృష్టించడం జరుగుతుంది. ఆలోచనల నుండి (ఇప్పుడు) మీ చేతుల్లో ఉన్న పుస్తకం సృష్టించబడింది.

❋ ❋ ❋

భౌతిక ప్రపంచం అంటే పొడవు (length) వెడల్పు (width) మరి మందం (thicknes) కలిసిన ఘనపదార్థం మరి వస్తువులు (objects) మాత్రమే కాదు, శక్తి తరంగాలు (విద్యుదయస్కాంత తరంగాలు), జీవరసాయనిక శక్తి (bio chemical engery), వాయువులు(gases), కాంతి

కిరణాలు (light rays), ధ్వని తరంగాలు (sound waves), ప్రాణ శక్తి (life energy),

మరి ఆకాశతత్వం కలిగిన ఈథర్... ఇంకా మీకు తెలిసిన, తెలియని మరి మీ ఇంటెలిజెన్స్ అవతల వున్నవి) ఎన్నో... ఎన్నెన్నో... (ఈ భౌతిక ప్రపంచంలో) ఇమిడి ఉన్నాయి.

మీకు శూన్యంగా (void) కన్పిస్తున్న ఈ ఖాళీ ప్రదేశంలో (space) పైన చెప్పినవన్నీ ఉనికిని (existence) కలిగిఉన్నాయి.

మీ కంటికి శూన్య ప్రదేశంగా (void space) కన్పించవచ్చు.కాని ఆ శూన్యంలో ధ్వని తరంగాలు, కాంతి తరంగాలు... ఇంకా మీ సైన్సుకు (science) అందని శక్తి తరంగాలు (ఆ శూన్య ప్రదేశంలో) అవరించి వున్నాయి.

ఈ అన్ని తరంగాలను కలిపి చైతన్యశక్తి (బ్రహ్మ పదార్థం - consciousness - All That Is - God stuff దైవ పదార్థం) అని పిలవడం మీ పరిభాషలో జరుగుతుంది.

చైతన్యశక్తి అంటే పరిశుద్ధ రూపంలోని శక్తి (Consciouness is a pure form of energy). ఈ చైతన్యశక్తి ఒక స్థితి నుండి మరో స్థితిలోనికి నిరంతరం రూపాంతరం చెందుతూనే వుంటుంది. ఉదాహరణకు చైతన్య శక్తి - ఉష్ణశక్తి నుండి యాంత్రికశక్తిలోనికి - యాంత్రికశక్తి నుండి విద్యుచ్ఛక్తిలోనికి - విద్యుచ్ఛక్తి నుండి కాంతిశక్తిలోనికి - కాంతిశక్తి నుండి ప్రాణశక్తిలోనికి - ప్రాణశక్తి నుండి పదార్థం (matter) గా ఇలా అనేకానేక రూపాలలోకి నిరంతరమూ రూపాంతరం చెందుతూనే ఉంటుంది.

ఈ చైతన్యశక్తి మానవ దేహంలో ప్రాణ శక్తిగా + జీవరసాయనిక శక్తిగా + విద్యుదయస్కాంత శక్తిగా + పదార్థంగా + నీరుగా + ... ఇంకా మీ సైన్సుకు పసిగట్టని శక్తిగా ఇమిడి వుంటుంది.

వీటన్నింటిని కలిపి బ్రహ్మపదార్థం అని పిలుచుకోండి. మూల చైతన్య శక్తి అని పిలుచుకోండి.

ఈ ఆకాశంలో లేదా ఈ ఖాళీ స్థలంలో లేదా ఈ శూన్యంలో ఈ బ్రహ్మపదార్థం ఇమిడి ఉంటుంది. మీ సైన్సు (science) పసిగట్టని అనేకానేక శక్తి తరంగాలు అందులో ఇమిడిఉన్నాయి.

శూన్యంలో (అకాశతత్వంలో) అనేకానేక రకాలుగా గల చైతన్య శక్తి (బ్రహ్మపదార్థం) యొక్క శక్తి తరంగాలు ఇమిడి వుంటాయి. ఈ శక్తి తరంగాలు అక్కడక్కడా (శూన్యంలో) కొన్ని బిందువుల (points) వద్ద కేంద్రీకరింపబడి ఉంటాయి. ఈ బిందువులను **నిరూపక బిందువులు (co-ordinate points)** అని పిలుస్తారు. లేదా **సమన్వయ బిందువులు** లేదా **తుల్యాంకన బిందువులు** అంటారు.

**ఈ నిరూపక బిందువుల (సమన్వయ బిందువులు లేదా తుల్యాంకన బిందువులు) వద్ద అన్ని రకాల వాస్తవాలు (all realities) సృష్టింపబడుతుంటాయి.** అన్ని వాస్తవాలు ఇక్కడ కలుస్తుంటాయి.

అంటే భౌతిక పదార్థం (physical matter) శక్తి తరంగాలుగా రూపాంతరం చెందుట, మరి శక్తి తరంగాలు భౌతికపదార్థంగా రూపాంతరం చెందుట, లేదా ధ్వని తరంగాలు విద్యుదయస్కాంత తరంగాలుగా రూపాంతరం చెందుట, లేదా విద్యుదయస్కాంత తరంగాలు కాంతి తరంగాలుగా రూపాంతరం చెందుట, లేదా విద్యుతయస్కాంత తరంగాలు జీవరసాయనిక శక్తిగా రూపొందుట, ఇలా అనేక అన్ని రకాల వాస్తవాలు (all realities) ఈ నిరూపక బిందువుల వద్ద కలుస్తుంటాయి.

ఈ నిరూపక బిందువులు దేహంలోను, ఆకాశంలోను, భూమండల మంతా, మరి ఈ విశ్వమంతా వ్యాపించి వుంటాయి.

దేహంలోని నిరూపక బిందువుల (points) ద్వారా ఆలోచనా తరంగాలు – మీ దేహం యొక్క ఆరోగ్య వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. వ్యాధులను నయం చేస్తాయి. ఏంజైములు, హార్మోనులను విడుదల చేస్తాయి. మీ వైద్య శాస్త్రం పసిగట్టలేని రీతిలో జీవరసాయనిక చర్యలను దేహంలో సృష్టించి ఆరోగ్య వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.

అదే మాదిరిగా మీ నుండి వెలువడిన ఆలోచనా తరంగాలు ఈ భౌతిక వాతావరణంలో (physical atmosphere) **ఈ నిరూపక బిందువుల గుండా** భౌతిక సంఘటనలుగా, భౌతిక వస్తువులుగా రూపాంతరం చెందుతాయి.

దేహానికి సంబంధించి ఒక వ్యవస్థ (system) ఉంటుంది. జీవితానుభవాల సృష్టికి ( భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులు) ఒక వ్యవస్థ (system) వుంటుంది. ఈ యొక్క ప్రతి వ్యవస్థలోనూ **నాలుగు శుద్ధ నిరూపక బిందువులు (four absolute points) అన్ని వాస్తవాలను సృష్టిస్తుంటాయి.**

ఈ (నాలుగు) శుద్ధ నిరూపక బిందువుల గుండా ఆలోచనా తరంగాలు భౌతిక సంఘటనలుగా, జీవితానుభవాలుగా (విద్యుదయస్కాంత ఆలోచనా తరంగాలు భౌతిక పదార్థంగా, మరి భౌతిక సంఘటనగా వాస్తవ రూపంగా చెందుట) రూపాంతరం చెందుతాయి.

ఈ శుద్ధ నిరూపక బిందువులు (ఈ నాలుగు) ఒక వాస్తవానికి మరి ఇంకొక వాస్తవానికి మధ్య ఒక కాలువ (లేదా తూము channel) వలె పనిచేస్తుంటాయి. ఉదాహరణకు సంకల్పశక్తి చేత ఏర్పడిన ఆలోచనా తరంగాలు ఈ కాలువ గుండా (నాలుగు శుద్ధ నిరూపక కేంద్రాల సముదాయం) జీవిత సంఘటనలుగా రూపాంతరం చెందుతాయి.

అదే మాదిరిగా పదార్థం (matter) విచ్ఛిన్నం చెంది ఈ కాలువ (లేదా తూము channel) గుండా శక్తి తరంగాలుగా రూపాంతరం చెంది వాస్తవ రూపం చెందుతుంది.

మీ ఎలక్ట్రానిక్స్(electronics) లో ధ్వని తరంగాలు విద్యుదయస్కాంత తరంగాలుగా మాడ్యులేషన్ (modulation) చెందుతాయి. మళ్ళీ విద్యుదస్కాంత తరంగాలు ధ్వని తరంగాలుగా (రేడియో, టెలివిజన్ మొ॥) ద్వారా రూపాంతరం (rectification process) చెందుతాయి. ఆ మాదిరిగా ఈ నాలుగు శుద్ధ నిరూపక బిందువుల వ్యవస్థలో (సముదాయంలో) పదార్థం నుండి శక్తితరంగాలు మరియు శక్తి తరంగాల నుండి పదార్థంగాను మారే ప్రక్రియ సంభవిస్తుంది.

కాలువలు (లేదా తూములు channels)గా పనిచేసే ఈ శుద్ధ నిరూపక బిందువుల వ్యవస్థ (system of absolute co-ordinate points) అదృశ్య రూపంలో (invisible form) ఉంటుంది. అంతే కాదు, ఈ వ్యవస్థ ఒక వాస్తవానికి మరి ఇంకొక వాస్తవానికి మధ్య, ట్రాన్స్‌ఫార్మర్‌గా (transformer) కూడా పనిచేస్తుంటుంది.

(విద్యుత్‌వ్యవస్థలో ట్రాన్స్‌ఫార్మర్ అనే పరికరం విద్యుత్ ఓల్టేజిని (voltage) హెచ్చించడం, తగ్గించడం చేస్తుంది. ఉదాహరణకు విద్యుత్ ప్రవాహం (electric current) 240 వోల్ట్స్ వుందనుకోండి. దానిని 11,000 వోల్ట్స్‌కు ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా పెంచవచ్చును. అదే మాదిరిగా 33,000 వోల్ట్స్ నుండి 11,000 వోల్ట్స్‌కు (ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా) తగ్గించవచ్చును.

ఇక్కడ పనిచేసే సూత్రం విద్యుదయస్కాంత ప్రేరణ (electro magnetic induction).

ఈ శుద్ధ నిరూపక బిందువుల వ్యవస్థ (absolute co-ordinate points system) ట్రాన్స్‌ఫార్మర్ (transformer) వలె పనిచేసి మీరు సంకల్పాలు,

లక్ష్యాల ద్వారా వెలువరించే ఆలోచనా తరంగాల చైతన్యశక్తిని పెంచడం చేస్తుంది.

ఈ శుద్ధ నిరూపక బిందువుల వ్యవస్థ (co-ordinate points)ను రెండు ప్రధాన భాగాలుగా విభజించుకోవచ్చును. (ఈ రెండు ఒకటే కాని మనం విభజిస్తున్నాం) అవి:

1). ప్రధాన నిరూపక బిందువుల వ్యవస్థ

(the main co-ordinate points sytem)

2). ఉప నిరూపక బిందువుల వ్యవస్థ

(The sub ordinate points system)

ప్రధాన నిరూపక బిందువులు మీ సంకల్పాలు, లక్ష్యాలు మరియు ఆకాంక్షల నుండి వెలువడే ఆలోచనా విద్యుదయస్కాంత తరంగాలను స్వీకరిస్తాయి. అంటే సంగ్రహణ(receiving) వుంటుంది.

(కాన్షియస్ మైండ్ conscious mind నుండి పుట్టే సంకల్పాలు / లక్ష్యాలు అంతర్ ప్రపంచంలోని బ్రహ్మ పదార్థంను (చైతన్యశక్తిని చేరి) అక్కడ గల మనోశక్తి నుండి ఆలోచనాతరంగాల రూపంలో మెదడు (mind) అనే పరికరం ద్వారా భౌతిక వాతావరణంలోనికి వెలువడతాయి.

మనోశక్తిలో (mind power) ప్రాథమిక వాస్తవం (primary reality) సృష్టించబడుతుంది. ఈ సృష్టి భౌతిక (బాహ్య) ప్రపంచంలోకి ఆలోచనా తరంగాలుగా (విద్యుదయస్కాంత తరంగాలు) వెదజల్లబడతాయి.

మనోక్షేత్రంలో (మనోశక్తిలో) సంకల్పాలు / లక్ష్యాల వల్ల విద్యుదయస్కాంత ఆలోచనా తరంగాలు వెలువడితే, ఇవి సూక్ష్మ తలంలోని (astral plane) శుద్ధ నిరూపకబిందువుల వ్యవస్థను చేరుతాయి.

శుద్ధ నిరూపక బిందువులు (ప్రధాన నిరూపక బిందువులు + ఉపనిరూపక బిందువులు) వుండేది ఈ సూక్ష్మ ప్రంపంచంలోనే (Astral

world). దీనిని ఆకాశ తత్వం లేదా శూన్యం అని కూడ పిలువ వచ్చును).

(ఇంకా వివరాలకు **మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం)** తప్పనిసరిగా చదవండి. ఆ గ్రంథంలో మైండ్ పవర్ గురించి సమగ్రంగా వివరించబడి వుంది. ఆలోచనలు ఎలా వెలువడుతాయి, కాన్షియస్ మైండ్ (conscious mind) సబ్ కాన్షియస్ మైండ్ (subconscious mind), అంతరంగ ప్రపంచం, ఆత్మశక్తికి గల అపరిమితమైన శక్తి సామర్థ్యాలు, జీవితానుభవాలు (physical experiences) ఎలా సృష్టించబడుతున్నాయి. ఇలాంటి ఎన్నో విషయాలు ఆ గ్రంథంలో సవివరంగా ఇవ్వడం జరిగింది.

**ఇక థాట్ పవర్ (సేత్ విజ్ఞానం)** అనే గ్రంథంలో ఆలోచనలు ఏ విధంగా వాస్తవరూపం చెందించుకోవచ్చు, అనే విషయంపై చాలా అభ్యాసాలు (exercises) ఇవ్వబడినాయి.

జీవితంలో(భౌతిక ప్రపంచంలో) సంపదను (wealth) వాంఛించే వారు **రామ్తా విజ్ఞానం - దివ్య సంపద (మీ సంపద మీ చేతుల్లో)** చదువగలరు).

ఈ ఆధ్యాయంలోని నిరూపక బిందువుల వ్యవస్థను తర్వాత ఆధ్యాయంలో చర్చిద్దాం.

ఆత్మక్షేత్రంలో సదా కీడిస్తూ దివ్య ఆనందంను ఆస్వాదిస్తూ ధన్యతను పొందుదురు గాక!

# 3. ఆలోచనలు భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందే ప్రక్రియ
# (The process of manifestation of thoughts into physical events)
## 2వ భాగం

- **Nature is luxurious and abundant in its expressions. The greater reality from which nature springs is even more abundant, and within that multi-dimensional experience no individual is ignored, forgotton, dismissed, lost, or forsaken.**

  **A tree does not have to ask for nourishment from the ground or the sun, and so everything that you need is available to you in your practical experience.**

**- SETH**

# 3. ఆలోచనలు భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందే ప్రక్రియ 2వ భాగం

సూక్ష్మతలం (astral plane– ఆకాశతత్వం)లో గల ప్రధాన నిరూపక బిందువులు (main co-ordinate points) మీ సంకల్పాలు, ఆకాంక్షలు, వాంఛల తాలూకు ఆలోచనా తరంగాలను సంగ్రహించి, ఉపనిరూపక బిందువులకు చేరవేస్తాయి.

మీ ఆలోచనా తరంగాలకు ఎమోషన్స్ (emotions – భావావేశాలు) + ఫీలింగ్స్ (స్పందనలు) జోడిస్తే (ఈ ఆలోచనా తరంగాలు) మరింత విద్యుదయస్కాంత శక్తిని (electro magnetic energy) పొంది ఉపనిరూపక బిందువులను చాలా ఆటోమేటిక్‌గా ఆకర్షిస్తాయి (లేదా చాల ఆటోమేటిక్‌గా ఉపనిరూపక బిందువులను చేరుతాయి).

శుద్ధ నిరూపక బిందువులు (absolute co-ordinate points) అనేవి నాలుగు బిందువుల వ్యవస్థ. వాటిలో – ప్రధాన నిరూపక బిందువులు ఆలోచనా తరంగాలను సంగ్రహించి ఉపనిరూపక బిందువుల్లోకి చేరవేస్తాయి.

(ఉప నిరూపక బిందువులు మరి ప్రధాన నిరూపక బిందువులు ఈ రెండూ శుద్ధ నిరూపక బిందువులకు చెందినవే.)

ఈ ఉపనిరూపక బిందువులను చేరిన ఆలోచనా తరంగాలు (ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో కలిసి) భౌతికపదార్థంగా (physical matter) రూపాంతరం (transform) చెందుతాయి.

$E= MC^2$ (సాపేక్షతా సిద్ధాంతం)

E - శక్తి/ చైతన్య శక్తి – ఆలోచనా శక్తి , ;   M– ద్రవ్యరాశి

(C – కాంతివేగం )

భౌతిక శాస్త్రంలో ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సిద్ధాంతం. దీని ప్రకారం పదార్థం (ద్రవ్యం –matter) విచ్ఛిన్నమైతే (మాయమైతే) శక్తిగా రూపాంతరం చెందుతుంది.

ఆలోచనా తరంగాలు ఎంత తీవ్రతను (intensity) కలిగివుంటే అంత త్వరగా ఈ ఉపనిరూపక బిందువుల గుండా భౌతిక పదార్థంగా (భౌతిక సంఘటనలు మరి భౌతిక వస్తువులలోనికి) రూపాంతరం చెందుతాయి.

1. మీరు ఏది వాంఛిస్తున్నారో, మీ సంకల్పం ఏమిటో చాలా స్పష్టంగా + నిర్దిష్టంగా మీకు తెలియాలి.
2. ఆ సంకల్పం / లక్ష్యం నెరవేరితే (ఇప్పటికే) మీ ఫీలింగ్స్ + ఎమోషన్స్ ఎలా వుంటాయో వాటిని మీ ఉహాశక్తిలో నిలపాలి
3. అంతరంగ ప్రపంచంపై (inner world- inner psyche) పూర్తి విశ్వాసముంచాలి. అంతరంగంలోని మనోశక్తిని చేరిన ఆలోచనా తరంగాలు చైతన్యశక్తిని పొంది మెదడు (brain) అనే అవయం ద్వారా ఆలోచనలు విద్యుదయస్కాంత తరంగాలుగా రూపాంతరం చెంది (భౌతిక) బాహ్యప్రపంచంలోకి వెలువడుతాయి.
4. ప్రాథమిక వాస్తవం (primary reality) అంతరంగ ప్రపంచంలో ఏర్పడుతుంది. మరి ద్వితీయ (గౌణ) వాస్తవం (secondary reality) బాహ్య భౌతిక ప్రపంచంలో సంభవిస్తుంది.
5. ఈ గౌణ (ద్వితీయ) వాస్తవం శుద్ధ నిరూపక బిందువుల్లోని ప్రధాన నిరూపక బిందువులు, మరి ఉపనిరూపక బిందువుల గుండా ఆలోచనలు భౌతిక పదార్థంగా రూపాంతరం చెందుతాయి.

**శుద్ధ నిరూపక బిందువులు**

| ప్రధాన నిరూపక బిందువులు | ఉప నిరూపక బిందువులు |
|---|---|
| ఆలోచనా విద్యుదస్కాంత తరంగాలను సంగ్రహిస్తాయి. | ఆలోచనా విద్యుదస్కాంత తరంగాలను పదార్థంగా మారుస్తాయి. |

ఈ నిరూపక బిందువులను (శుద్ధ, ప్రధాన మరియు ఉప నిరూపక బిందువులను మీ సహజాత బుద్ధి (instinct) (అంతర్బుద్ధి) ద్వారా పసిగట్టవచ్చు, లేదా మీ అంతర్ బోధన(intuition) ద్వారా కూడా పసిగట్టవచ్చు.

ఈ నిరూపక బిందువులు (సూక్ష్మతలంలో astral plane) పరిశుద్ధమైన శక్తిని (pure form of energy) ఎక్కువగా కేంద్రీకరింపజేసి (concentrate more energy) తన వద్ద నిలువ (storage) చేసుకుంటాయి.

మనోశక్తి నుండి (from mind plane or mind power of the soul) వెలువడిన (సంకల్పాల తాలూకు) ఆలోచనా తరంగాలు(thought waves) (మెదడు brain ద్వారా విద్యుదయస్కాంత తరంగాలుగా రూపాంతరం చెంది) సూక్ష్మతలంలోని (ఆకాశ తత్వం astral plane)ఈ నిరూపక బిందువులను చేరినప్పుడు – ఆ బిందువుల వ్యవస్థలోని పరిశుద్ధమైన శక్తిని (pure form of energy or consciousness) సంగ్రహించి మరింత శక్తివంతమౌతాయి.

(అంటే ఈ ఆలోచనా తరంగాలు (విద్యుదస్కాంత శక్తిని కలిగినవి) ఈ నిరూపక బిందువులలో మరింత ఎక్కువ చైతన్యశక్తిని (Pure form of energy - consciousness సంగ్రహిస్తాయన్నమాట)

గురుత్వరణ బలాలు (gravity forces) మరి గురుత్వాకర్షణ బలాలు (gravitational forces)అనేవి భౌతిక పదార్థాన్ని ఆకర్షిస్తాయని [రెండు

ద్రవ్యరాశుల) (matter-పదార్థం) మధ్య వుండేది గురుత్వాకర్షణ బలం] మీ ఫిజిక్స్ బోధిస్తుంది గదా! అదే మాదిరిగా

1. కేంద్రీకరింపబడిన పరిశుద్ధ శక్తి (pure form of energy) ఆలోచనా (విద్యుదయస్కాంత) తరంగాలలోనికి సంగ్రహింపబడుతుంది.
2. నిరూపక బిందువులలోని ఈ శక్తి ఎప్పుడైతే (విద్యుదయస్కాంత) ఆలోచనా తరంగాలలోకి కలుస్తుందో ఆ క్షణం నుండే ఆ తరంగాలకు గురుత్వ బలాలు + గురుత్వాకర్షణ బలాలు వంటివి ఏర్పడతాయి. మీ ఫిజిక్స్ నిర్వచించే బలాలు మాదిరిగా.

ఒక గదిలో సూర్యకిరణాలు ప్రవేశించేచోట ఒక మొక్కను నాటండి. అదే జాతి మొక్క మరో దానిని సూర్యకిరణాలు ప్రవేశించని చోట నాటండి. ఈ రెండు మొక్కలలో సూర్యకిరణాలు పొందే మొక్క వేగంగా ఎదుగుదలను పొందుతుంది. చీకటిలో వున్న మొక్క ఎదుగుదల చాలా నెమ్మదిగా వుంటుంది.

ఆ మాదిరిగా సూక్ష్మతలంలోని (ఆకాశతత్వంలోని) నిరూపక బిందువులు చేరిన విద్యుదయస్కాంత ఆలోచనా తరంగాలు (భౌతిక పదార్థంలోకి) భౌతిక సంఘటనలుగా, భౌతిక వస్తువులుగా రూపాంతరం చెందే ప్రక్రియ వేగవంతమౌతుంది.

ఎంచేతంటే ఈ నిరూపక బిందువులలోని శుద్ధమైన శక్తి సూర్యకిరణాల వలె పనిచేస్తాయి.

మొక్కలకు / వృక్షాలకు కిరణజన్య సంయోగక్రియ తప్పనిసరి అని తెలుసు. అదే విధంగా భూమి మీద గల (ఇతర గ్రహ వ్యవస్థలలో కూడా) సర్వ జీవాత్మలకూ సూర్యకిరణాలు అత్యంతావశ్యకమే.)

3. ఈ నిరూపక బిందువులకు (శుద్ధ, ప్రధాన మరి ఉప నిరూపక బిందువులు) చేరిన (విద్యుదయస్కాంత) ఆలోచనా తరంగాలు

సూక్ష్మతల ప్రక్రియకు (astral plane process) లోనవుతాయి. అక్కడ బహుముఖతల చైతన్యశక్తి (multi dimensional consciousness) త్రిదిశాతల చైతన్యశక్తిగా (three dimensional energy) రూపాంతరం చెంది విద్యుదయస్కాంత ఆలోచనా తరంగాలను తాకిడిచేసి (ఆలోచనా తరంగాలలో) కలుస్తుంది.

4. మీ ఆలోచనలకు ఎమోషన్స్ (భావావేశాలు emotions) + ఫీలింగ్స్ (feelings స్పందనలు – అనుభూతులు) జత కలిసినప్పుడు (సూక్ష్మతలంలోని నిరూపక బిందువుల వద్ద) ఆలోచనా తరంగాలు మరింత తీవ్రతను కలిగిన చైతన్యశక్తిని పొందుతాయి.

ఆలోచనలకు తీవ్రతను (intensity) కలిగిన చైతన్యశక్తిని అందించాలంటే (నిరూపక బిందువులు వద్ద) ఫీలింగ్స్ (అనుభూతులు feelings + ఎమోషన్స్ (భావావేశాలు emotions) తప్పని సరియని ఇంతకు ముందే **1) మైండ్ పవర్, 2) థాట్ పవర్** అను గ్రంథములలో చర్చించాము.

❋ ❋ ❋

శుద్ధ, ప్రధాన, ఉపనిరూపక బిందువులలో పరిశుద్ధమైన శక్తి (చైతన్య శక్తి consciousness)నిలువ వుంటుంది. ఆలోచనా తరంగాలకు ఎమోషన్స్ + ఫీలింగ్స్ జతకలిసినప్పుడు **ఆ నిలువ వున్న చైతన్యశక్తి ఉత్తేజాన్ని పొంది (ఆ అగ్నికి ఆజ్యం తోడయినట్లు) (విద్యుదయ) ఆలోచనా తరంగాలు – తమ తరంగ స్వభావాన్ని నెమ్మదిగా కోల్పోతూ విద్యుదస్కాంత శక్తి శకలాలుగా (electro magnetic energy units - EMU) రూపాంతరం చెందుతాయి.**

**ఈ ప్రక్రియ ఉపనిరూపక బిందువులలో చోటు చేసుకుంటుంది.**

## The visible world is manifested from the invisible world.

## అదృశ్య ప్రపంచం నుండి దృశ్య ప్రపంచం ఉద్భవించుచున్నది.

ఈ విద్యుదయస్కాంత శక్తిశకలాలు (Electro magnetic Energy units) ఎంత సూక్ష్మమైనవంటే – పరమాణువును (atom) ఒక భూగోళంతో, ఈ విద్యుదయస్కాంతశక్తి గల శకలాన్ని (EMU) ఒక ఆవగింజతో పోల్చవచ్చు.

ఈ EMU లకు పరమాణువులు ఒక భూగోళమంత అనిపించినపుడు మీ భౌతిక శాస్త్రం (Physics) నియమాలు ఇక్కడ వర్తింపజేయలేము. అదృశ్య ప్రపంచ నియమాలు (the laws of invisible world) వేరేగా వుంటాయి. వాటిని అర్థం చేసుకునే స్థాయికి మీ ఇంటిలిజెన్స్ (intelligence) ఇంకా ఎదగలేదు.

సంకల్పాలు / లక్ష్యాలు అంతరంగ ప్రపంచంను చేరి అక్కడి నుండి విద్యుదయస్కాంత (ఆలోచనా తరంగాలుగా) మెదడు అనే అవయవం ద్వారా వెలువడి శుద్ధ నిరూపక బిందువుల్లోని ప్రధాన + ఉప ప్రధాన బిందువుల్లో ప్రవేశించి అక్కడ (ఆ బిందువుల నుండి) మరింత చైతన్య శక్తిని పొందుతాయి.

+ ఊహాశక్తి (power of imagination) తో పాటు ఎమోషన్స్ + ఫీలింగ్స్ ఆలోచనాతరంగాలకు మరింత బలాన్ని చేకూర్చినప్పుడు

**ఆ బిందువులలో విద్యుదయస్కాంత శక్తి (ఆలోచనా) తరంగాలు మెల్ల మెల్లగా విద్యుదయస్కాంతశక్తి శకలాలుగా (from electro magnetic thought waves into electromagnetic energy units EMU) రూపాంతరం చెందుతాయి.**

అంటే ఆ బిందువుల వద్ద తరంగాలు (waves) నెమ్మదిగా కణాలుగా (particles) రూపాంతరం చెందుతాయి. తరంగ స్వభావం (wave nature)ను క్రమక్రమంగా కోల్పోతూ కణ స్వభావాన్ని (particle nature) పొందుతాయి.

**తరంగ స్వభావం నుండి – కణ స్వభావం, అంటే**

**విద్యుదయస్కాంత (ఆలోచనా) తరంగాల నుండి**

**విద్యుదయస్కాంత శక్తి శకలాలుగా** రూపాంతరం చెందును (ఈ ఉప నిరూపక బిందువుల వద్ద).

(Pure consciousness itself - which is described as "Isness", "Beingness", or "I am- ness" - represents the infinite potential power and energy source of all of existance, identified as "Diety", "God", or "Divinity" within this potential, the unmanifest becomes manifest.

పరిశుద్ధమైన ఈ చైతన్యశక్తిని 'నిత్యపదార్థం' 'అహం బ్రహ్మోస్మి' 'తత్వమసి', 'యదార్థతగలది', 'ఉనికి గలది' 'నేను'గా అభివర్ణింప బడుతున్నది. అపరిమితమైన శక్తి సామర్థ్యాలు గల ఈ బ్రహ్మపదార్థం నుండే ఈ సకల చరాచర సృష్టి ఉద్భవిస్తున్నది. దీనికి 'దైవం', 'దైవ పదార్థం', 'బ్రహ్మం' అని వర్ణించడమైనది.

**ఈ బ్రహ్మపదార్థం నుండి అదృశ్యరూపంలోని ఈ ఆసంకల్పాలు దృశ్యరూపంలోనికి (బాహ్య భౌతికప్రపంచం లోనికి వాస్తవరూపం చెందుతున్నాయి).**

ఈ ఆలోచనా తరంగాలు భౌతికపదార్థంగా (భౌతిక సంఘటనలుగా + భౌతిక వస్తువులుగా( ఈ విద్యుదయస్కాంత శక్తి శకలాలు electro-magnetic energy units - EMU) తయారవుతాయి.

(ఈ నిరూపక బిందువులు అదృశ్య రూపంలోని మొక్కల్లాంటివి. మొక్కలకు ఎరువు వేస్తే వేగంగా పెరుగుతాయి (వృద్ధి చెందుతాయి).

ఆ మాదిరిగానే ఆలోచనా తరంగాలకు ఎమోషన్స్ + ఫీలింగ్స్ (అనే ఎరువు) జత కలపాలి. (అంటే ఊహాశక్తిలో, కలలు + ఎమోషన్స్ + ఫీలింగ్స్ వుండాలి)

**ఆలోచనలు (విద్యుదయస్కాంత తరంగాలు) ఎక్కువ శక్తిని సంగ్రహించేది, తరంగ స్వభావం నుండి కణ స్వభావంలోనికి మారేది, మరి శక్తి నుండి (చైతన్యశక్తి) భౌతిక పదార్థంగా (భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులుగా) వాస్తవరూపం (manifestation) చెందేది ఈ ఉపనిరూపక బిందువుల వ్యవస్థలోనే.**

ఈ నిరూపక బిందువులు (శుద్ధ + ప్రధాన + ఉప సూక్ష్మతలంలో (astral plane) ఆకాశతత్వంను వుంటాయి. ఈ బిందువుల వ్యవస్థ దేహంలోను, మరి బయటా ఉనికిని కలిగి (భౌతిక ప్రపంచంలోను) వుంటుంది.

దేహంలోనికి నిరూపక బిందువుల వ్యవస్థ దేహఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది + భౌతిక సంఘటనల సృష్టిలోను తన ప్రభావాన్ని కలిగివుంటుంది.

భౌతిక సంఘటనలను సృష్టి చేసే ఈ నిరూపక బిందువులు దేహంలోనూ వుండవచ్చు లేదా దేహం వెలుపలా వుండవచ్చు లేదా రెండింటిలోనూ వుండవచ్చు.

నోట్ :– **1) సేత్ విజ్ఞానం** (ఇంగ్లీషులోని) ఒక పుస్తకం నుండే గాక 38 గ్రంథాల ఆధారంగా ఈ అనువాదం కొనసాగుతుంది.

(2) ఈ అధ్యాయం **Seth Speaks**. నుండి సంగ్రహించబడినప్పటికీ స్పష్టత కోసం ఇతర 37 గ్రంథాల (ఇంగ్లీషులోని)లోని టాపిక్స్ (topics) కూడా ఇక్కడ సంగ్రహించడమైనది.

**మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు (you create your own reality).**

– మీ సంకల్పాలు / లక్ష్యాలు / ఆకాంక్షల నుండి వెలువబడిన ఆలోచనా తరంగాలే (మీ) జీవిత సంఘటనలను సృష్టిస్తున్నాయి. (నిరూపక బిందువులు కేవలం ఉత్ప్రేరకాలుగా (లేదా) ట్రాన్స్‌ఫార్మర్స్‌లాగా లేదా ఉత్పత్తి కేంద్రాలుగా పనిచేస్తాయి.

– మీ ఊహాశక్తి + ఎమోషన్స్ + భావావేశాలు నిరూపక బిందువుల్లోని ఆలోచనా తరంగాలకు అదనపుశక్తిని additional energy సరఫరా చేస్తాయి. అంతేకాదు వాస్తవరూపం చెందే ప్రక్రియను వేగవంతం (speed up) చేస్తాయి.

– పాజిటివ్ ఆలోచనలు, నెగెటివ్ ఆలోచనలు (positive thoughts or negative thoughts) ఏవైనా సరే అవి నిరూపక బిందువుల వ్యవస్థను చేరి ఆ తర్వాత భౌతిక సంఘటనలుగా (physical events) వాస్తవరూపం చెందుతాయి) మీ అంతరంగ ప్రపంచం నెగెటివ్, పాజిటివ్ ఆలోచనలు అన్నింటినీ అంగీకరిస్తుంది. **అక్కడ ఏకత్వమే (oneness) వుంటుంది.**

నిరూపక బిందువుల వ్యవస్థలలోని పరిశుద్ధమైన శక్తి (చైతన్యశక్తి – consciousness) మీరు వెలువడించే ఆలోచనా తరంగాలలోకి ప్రవేశించడానికి సిద్ధంగా వుంటుంది. (ఆలోచనా శక్తికి అదనంగా శక్తిని (additional energy) సమకూరుస్తాయి – ఈ నిరూపక బిందువులు ప్రత్యేకించి ఉపనిరూపక బిందువులు.

ఎప్పుడైతే ఊహాశక్తి (power of imagination + ఎమోషన్స్ + ఫీలింగ్స్‌ను ఆలోచనా తరంగాలకు జతచేస్తారో అప్పుడు – విద్యుదయస్కాంత ఆలోచనా తరంగాల నుండి విద్యుదయస్కాంత శక్తిశకలాలుగా మారే ప్రక్రియ వేగవంతమౌతుంది.

మీకు సులభంగా అర్థం కావడం కోసం ఈ సబ్జెక్టును (subject) పునరావృత్తం (repetition) చేయడం జరుగుతుంది.

ప్రతి ఆలోచనా తరంగమూ, ప్రతి ఫీలింగూ (feeling), ప్రతి ఎమోషనూ (emotion) (మీ ఆకాంక్షలు, వాంఛలు, భయాలు, సందేహాలు అన్నీ) ఈ నిరూపక బిందువులను చేరి తరంగ స్వభావం నుండి కణ స్వభావంనకు రూపాంతరం చెంది – ఆ తర్వాత భౌతిక సంఘటనలుగా, భౌతిక వస్తువులుగా – వాస్తవ రూపం చెందుతాయి.

శుద్ధ నిరూపక బిందువులు రెండు రకాలు అవి:

1. **ప్రధాన నిరూపక బిందువులు** – సంకల్పాలు / లక్ష్యాలు / ఆకాంక్షలు / భయాలు / సందేహాలు / కలలు / ఫీలింగ్స్ / ఎమోషన్స్ పర్యవసానంగా వెలుబడిన ఆలోచనా తరంగాలను స్వీకరించి ఉప నిరూపక బిందువులకు చేరవేస్తాయి. ఈబిందువుల విశ్వచైతన్యశక్తిని (cosmic consciousness) నిలువ (storage) చేసుకుంటాయి. ఆలోచనా తరంగాలకు విశ్వచైతన్యశక్తిని అదనంగా సమకూరుస్తాయి. ఈ ప్రధాన నిరూపక బిందువులలో (మీ) ఆలోచనా తరంగాలు అదనపు (పరిశుద్ధమైన) విశ్వచైతన్యశక్తిని పొందుతాయి.

ఈ నిరూపక బిందువులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వలె పనిచేస్తాయి.

**నోట్ :** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ (transformer)లో తక్కువ ఓల్టేజి గల విద్యుత్తును ఎక్కువ ఓల్టోజీలోగల విద్యుత్‌గా మార్చవచ్చు.

**ఉపనిరూపక బిందువులు**: ప్రధాన నిరూపక బిందువుల్లో అదనపు శక్తిని పొందిన ఆలోచనా తరంగాలను వాటి తరంగ స్వభావం నుండి క్రమ క్రమంగా కణస్వభావంలోనికి (from wave nature to particle nature) రూపాంతరం చెందించి ఆలోచనా తరంగాల చైతన్యశక్తిని భౌతిక పదార్థంగా (భౌతిక వస్తువులు + భౌతిక సంఘటనలు) రూపాంతరం కావించి వాస్తవరూపం చెందిస్తుంటాయి.

**ఈ ఉపనిరూపక బిందువుల పాత్ర ఎలాంటిదంటే :**

1 యాంత్రిక శక్తిని (mechanical energy) విద్యుచ్ఛక్తిగా మార్చే విద్యుత్ జనరేటర్ (electric generator) వంటివి

(లేదా)

2. మొక్కలలో కిరణజన్య సంయోగక్రియ జరిపి భౌతిక పదార్థంలోని ధాతువులను (కర్బన రసాయనం + ఇతర రసాయనాలను + నీరు + వాయువులు) ప్రాణశక్తిగా రూపాంతరం చెందించే సూర్యకిరణాల వంటివి)

3. ఈ ఉపనిరూపక బిందువుల వద్ద అదృశ్యరూపం లోనున్న (అదనపు శక్తిని పొందిన) ఆలోచనా తరంగాలు దృశ్యరూపంలోని భౌతిక సంఘటనలుగా రూపాంతరం (transform) చెంది వాస్తవరూపం చెందుతాయి. తరంగాలు కణస్వభావంను పొందుతాయి.

❋ ❋ ❋

కేవలం మీ సంకల్పాలు / ఆకాంక్షలు / లక్ష్యాలు / భయాల తాలూకు ఆలోచనా తరంగాల చైతన్యశక్తి మాత్రమే గాకుండా విశ్వచైతన్యశక్తి కూడా అదనంగా ఈ నిరూపక బిందువుల ద్వారా సమకూరుతుంది.

ఈ నిరూపక బిందువులు తరంగాల నుండి ఉద్భవించిన (రూపాంతరం చెందిన) పరమాణువులకు, అణువులకు మీ సంకల్పాలకు అనుగుణంగాగల ధర్మాలను కలుగజేసి వాటిని భౌతిక సంఘటనల రూపకల్పనలో భాగస్వామ్యం వహించేటట్లు చేస్తాయి.

ఊహాశక్తి (power of imagination) + ఫీలింగ్స్ (అనుభూతులు – feelings) + ఎమోషన్స్ (భావోద్వేగాలు –emotions) అనేవి (నిరూపక బిందువు వద్ద) అదృశ్యరూపంలో నున్న ఆలోచనా తరంగాలు. దృశ్య రూపంలోని భౌతిక పదార్థంగా మారడాన్ని వేగవంతం చేస్తాయి.

**నోట్:**

1. శుద్ధ నిరూపక బిందువులు – (1) ప్రధాన నిరూపక బిందువులు మరియు (2) ఉపనిరూపక బిందువులు అన్నీ ఒకటే.
2. ప్రధాన నిరూపక బిందువులు ఆలోచనా తరంగాలకు అదనపు విశ్వచైతన్యశక్తిని (additional cosmic consciousness) చేకూరుస్తాయి. అంటే ట్రాన్స్‌ఫార్మర్ (transformer) వలె పనిచేస్తాయి.
3. ఉపనిరూపక బిందువులు అదనపు విశ్వచైతన్యశక్తిని పొందిన ఆలోచనా తరంగ స్వభావాన్ని క్రమక్రమంగా కోల్పోయేటట్లు చేసి కణస్వభావంలోకి (from wave nature to particle nature) రూపాంతరం చెందించి – ఆ తర్వాత భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులుగా (–జీవితానుభవాలు life experiences) వాస్తవ రూపం చెందిస్తాయి.
4. పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, మరియు హిందూ మహాసముద్రం ఇలా అన్నీ ఒకటే అన్న మాదిరిగా శుద్ధ, ప్రధాన, ఉప నిరూపక బిందువులు అన్నీ ఒకటేనని మీరు అర్థం చేసుకోవాలి.

ట్రాన్స్‌ఫార్మర్ (Transformer) వలె పనిచేసేది, విశ్వచైతన్య శక్తిని (cosmic consciousness) ఆలోచనలకు అదనంగా చేకూర్చేది, అదృశ్యరూపంలోని ఆలోచనల (చైతన్యశక్తి)ను దృశ్యరూపంలోని భౌతిక పదార్థాలుగా మార్చేది –అన్నీ ఒకే నిరూపక బిందువులే.

5. అదృశ్యరూపం నుండి (తరంగాలు) దృశ్యరూపంలోనికి (కణస్వభావంలోకి) వేగవంతం చేయడానికి ఊహాశక్తి + ఎమోషన్స్ + ఫీలింగ్స్ సహాయకారిణిగా ఉపయోగపడతాయి.

**ఇక్కడ మీరు ముఖ్యంగా గమనించవలసిన అంశమేమంటే:**

ఎ) మల్టిడైమన్షన్‌లోని (అదృశ్యరూప) తరంగాలు ఈ నిరూపక బిందువుల వద్ద (అదనపు విశ్వ చైతన్యశక్తిని పొంది త్రీ డైమన్షన్ తలంలోకి (దృశ్యరూపంలోకి) కణ స్వభావాన్ని పొంది భౌతిక పదార్థంగా రూపాంతరం చెందుతున్నాయి.

బి) మీ సంకల్పాలు / లక్ష్యాలు / ఆకాంక్షలకు మీ మనోశక్తి నుండి సరఫరా చేసిన శక్తే కాకుండా అదనంగా ఈ విశ్వచైతన్యశక్తి కూడా (మీ జీవితానుభవాలు, భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువుల) ఈ సృష్టిలో పాలుపంచుకుంటుంది.

❋ ❋ ❋

ఈ విషయంపై (topic) పది పెద్ద గ్రంథాలను వ్రాయవచ్చు కాని ఇది పూర్తి సైన్సుతో (శాస్త్రం) కూడినందున ఇంతకంటే ఎక్కువగా వివరించ సాధ్యం కాలేదు. ఈ విషయాన్ని ఇంతటిలో ముగిద్దాం.

నా ఉద్దేశ్యం ఏమిటంటే మీ అంతరంగ ప్రపంచంలోనే అపరిమితమైన శక్తిసామర్థ్యాలున్నాయని తెలియజేసి (మీరు) సర్వస్వతంత్రంగా ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందేందుకు గైడెన్స్ ఇవ్వడం. మిమ్మల్ని ఉద్ధరించడానికో, లేదా నేను మిమ్మల్ని ఉద్ధరిస్తున్నాననే భావంతోనో ఈ ఆధ్యాత్మిక శాస్త్రాన్ని తెలియజేయడం లేదు.

కేవలం నా సరదా కోసం, ఆధ్యాత్మిక శాస్త్రం నేర్చుకోవాల్సింది ఇంకా వుంది అని తెలియజేసి, మీరు కూడా ఆనందాన్ని, జీవిత మాధుర్యాన్ని ఆస్వాదిస్తారనే ఆకాంక్షతో ఈ జ్ఞానాన్ని మానవజాతికి అందజేస్తున్నాను.

**నేను మిమ్ములను మీకు పరిచయం చేస్తున్నాను. మీలో అనంతమైన శక్తి సామర్థ్యాలు గల బ్రహ్మపదార్థం ఉందని ఆ విరాట్ స్వరూపం ఆ** బృహత్ స్వరూపంలోని మహత్తు మీలోనే వుందని – మీ అంతరంగ

ప్రపంచాన్ని (Inner World- Inner psyche) మీకు పరిచయం చేస్తున్నాను.

ఇది ఆధ్యాత్మిక శాస్త్రాన్ని బోధించే గ్రంథం. కనుక శాస్త్ర సాంకేతిక పదాలను(Scientific and technological words) ఎక్కువగా ఉపయోగించలేదు.

అయినప్పటికీ **సేత్ విజ్ఞానం** ఇతర గ్రంథాలలో ఆలోచనలు భౌతిక సంఘటనలుగా ఎలా రూపాంతరం చెంది వాస్తవ రూపం చెందుతాయో వివరించడం జరిగింది. వాటిని తప్పనిసరిగా చదవగలరు.

**(మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం), థాట్ పవర్ (సేత్ విజ్ఞానం), దివ్యసంపద (రామ్త విజ్ఞానం), మహా సంకల్పశక్తి (రామ్త విజ్ఞానం) అను గ్రంథములు తెలుగులో అనువదించబడినవి).**

మీలోని అపనమ్మకాలను తొలగించి, ఇంతవరకు బోధింపబడిన ఛాందస భావాలను తొలగించి, ప్రాచీన జీవిత శాస్త్రమును సరిక్రొత్త ఒరవడితో మీకు తెలియజేసి మీ జీవితాలలో ఆనందాన్ని నింపాలనే ఉద్దేశ్యముతోనే ఈ ఆధ్యాత్మిక శాస్త్రాన్ని జేన్ రాబర్ట్స్ (Jane Roberts) అనే అవిడ ద్వారా మీకు అందిస్తున్నాను.

❋ ❋ ❋

జీవాత్మ ఏలోకంలో (భూలోకంలో కావచ్చు లేదా మరే లోకమైనా కావచ్చు) జన్మ తీసుకున్నా ఆ లోకంలో ఆ చైతన్య స్థాయిలో గరిష్టంగా ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందడానికి గల సంపూర్ణమైన అవకాశాలు దాని యొక్క అంతర్ ప్రపంచంలో వుంటాయి.

జన్మపరంపరల (series of incarnations) ద్వారా సంప్రాప్తించిన జ్ఞానాన్ని, భావసందను ఈ జన్మలో ఉపయోగించుకోవచ్చును.

అంతేకాదు మీరు మల్టీడైమన్షన్స్ ఆత్మ అని ఎరుకలోకి

తెచ్చుకున్నట్లయితే – పూర్ణాత్మ (higher self) + సమాంతర ఆత్మలు (paralled souls) + ప్రత్యామ్నాయ ఆత్మలు (alternate souls) + సంభావ్య ఆత్మల (probable Souls) నుండి కూడా అపరిమితమైన జ్ఞానాన్ని సముపార్జించి ఈ ప్రస్తుత జీవితంలోనే అత్యంత వేగంగా ఆధ్యాత్మిక చైతన్య పరిణామాన్ని చెందించి శ్రేయస్సును + ఆనందాన్ని + జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించవచ్చును.

మీరు మల్టీడైమన్షన్స్ ఆత్మ (multi dimensional soul) అని మీకు ఎరుకలోకి రావాలంటే అంతర్ ప్రయాణాన్ని (inner journey) మరియు స్వప్నాలను గుర్తుంచుకోవడం మొ॥ (recollecting dreams) ఇతోధికంగా సాధన చేయాల్సివుంది.

ప్రస్తుత ఈ వర్తమానంలో మీ ఆరోగ్యం, సంపద, గృహవాతావరణం, వ్యక్తిగత బాధ్యతలు, సామాజిక పరిస్థితులు ఎలాంటివైనా ఉండనీ గాక – వాటిని సమూలంగా మార్చివేసి సరిక్రొత్త జీవితంను పొందడానికి గల సర్వసమర్ధతలు మీ అంతరంగ ప్రపంచంలో ఇమిడి ఉన్నాయి.

✶ ప్రస్తుతము మీ ఆర్థిక పరిస్థితి బాగుగా లేదా? అయితే ఎంత సంపద కావాలో, ఆ సంపదను ఏ విధంగా జీవిత సంఘటనలకు వినియోగిస్తారో, ఏ విధంగా మీ ఫీలింగ్స్ (feelings)+ ఎమోషన్స్ (emotions) వుంటాయో –అన్నింటిని మీ ఊహా శక్తిలోకి (power of imagination) చొప్పించి కలలు కనండి.

✶ ప్రస్తుతం స్నేహితులు, బంధువులు, మరి ఆప్తులు లేరని మీరు భావిస్తున్నారా? అయితే మంచి స్నేహితులున్నట్లు, బంధువర్గం ఎక్కువగా వుంటున్నట్లు, ఆప్తులైన వారు, మిమ్ములను ప్రేమించేవారు ఉంటున్నట్లు – వారందరితో వివిధ రకాల జీవితానుభవాలను పంచుకుంటున్నట్లు కలలు కనండి. తప్పనిసరిగా మీ అంతరంగ

ప్రపంచం వాటిని నెరవేరుస్తుంది.

★ మీరు అనారోగ్యంతో బాధపడుతున్నారా? అయితే ఆ వ్యాధి ఇప్పటికే నయం అయినట్లుగాను, చలాకీగా వుంటున్నట్లుగాను, విశ్వచైతన్య శక్తి (cosmic consciousness) (బ్రహ్మ పదార్థం నుండి) మీలోకి ప్రవేశించి అనారోగ్యం నుండి బయటపడినట్లు – ఇలా రకరకాలుగా ఊహించండి, కలలు కనండి. తప్పనిసరిగా మీ ఆరోగ్యం పటిష్టంగా వుంటుంది.

ఈ అధ్యాయంలో చెప్పినట్లు – సూక్ష్మతలంలోని(astral plane) నిరూపక బిందువులు దేహంలోపలా వుండనూ వచ్చు లేదా దేహం వెలుపలా వుండనూవచ్చు లేదా దేహంలోపల + దేహం వెలుపలా వుండనూవచ్చు.

సూక్ష్మతలం అనేది దేహం లోపలా, వెలుపలా మరి ఎక్కడైనా వ్యాపించి వుండవచ్చు.

భూమి అనే గ్రహంలో మీకు కన్పించే జీవాత్మల లోకం ఒకటే కాదు – మీ కళ్ళకు కన్పించని అనేక లోకాలు సమాంతరంగా నడుస్తున్నాయి. మీరు నివసిస్తున్న ఇంటి గదిలోనే మరో వందలోకాలు (one hundred worlds) సూక్ష్మతలంలో నడుస్తుంటాయి. మరి ఆ సూక్ష్మతలంలోని లోకాలలోనూ జీవరాశులు వుంటున్నాయి.

ఇతర లోకాలు అనేవి ఎక్కడో అంతరిక్షంలోనే ప్రత్యేకించి వుండవు. భూమి మీద గల సూక్ష్మతలాల లోకాలలోనూ ఉంటాయి. మరి ఇతర గ్రహ వ్యవస్థలు, ఇతర గెలాక్సీల్లోను వుంటాయి.

**ఈ సృష్టి సమస్తమూ బ్రహ్మ మయమే! ఈ విశ్వంలో కోటానుకోట్ల లోకాలున్నాయి.**

ఆత్మశక్తి నిత్యమూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరింపజేసుకుంటూ

పురోగమిస్తూనే ఉంటుంది. ఇది ఎప్పటికీ ఆగిపోయే ప్రక్రియ (never ending process ) కానేకాదు.

ఈ బ్రహ్మాండమైన విశ్వాన్ని ఆవరించిన ఈ బ్రహ్మ పదార్థం నుండే సమస్త లోకాలు + వాటిలోని జీవరాశులు సృష్టించబడుతున్నాయి. కాలం అనే మల్టిడైమన్షనల్ రాశిలో ఈ సకలచరాచర సృష్టి ఏకకాలంలో సంభవిస్తుంది. భూత, వర్తమాన మరియు భవిష్యత్తు కాలాలు అనేవి లేవు.

బ్రహ్మ పదార్థానికి సంపూర్ణతత్వంఅనేది ఒక బిందువు వద్ద లేదా ఒక స్థానం వద్ద ఆగిపోవడం లేదు. ఆ మహామూల చైతన్యం (All That Is – బ్రహ్మపదార్థం) నిత్యమూ తన సంపూర్ణత్వాన్ని (completeness) వ్యాకోచింప జేసుకుంటూనే వుంది.

**Illness and suffering are not thrust upon you by God, or All That Is, or by an outside agency. They are the by products of the learning process, created by you, in themselves quite natural.**

**Illness and suffering are the results of the misdirection of creative energy. They are a part of the creative force.**

**Suffering is not good for the soul, unless it teaches you how to stop suffering. That is its purpose.**

అనారోగ్యం, బాధ, విషాదం మరి దుర్భర పరిస్థితులనేవి ఏ దేవుడు చేత లేదా ఏ బ్రహ్మపదార్థం చేత మీపై రుద్దబడటం లేదు. బాహ్య ప్రపంచంలోని ఏ శక్తీ వాటిని మీపై రుద్దటం లేదు. ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందటంలో భాగంగా జీవిత శాస్త్రాన్ని ఆధ్యయనం చేసేందుకు, ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకునేందుకు – మీరే వాటిని సృష్టించుకుంటున్నారు. ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకునే క్రమంలో ఉద్భవించిన ఉప ఉత్పత్తులు అనారోగ్యం, బాధ, విషాదం మొ॥.

సృజనాత్మక చైతన్యశక్తిని అపక్రమ మార్గంలో మళ్ళించడం వల్ల ఈ అనారోగ్యం, బాధ, విషాదం అనేవి సంప్రాపిస్తున్నాయి, ఆధ్యాత్మిక చైతన్య పరిణామంలో ఇవి కూడా ఒక భాగమే! సృజనాత్మక శక్తిలో ఇవి ఒక భాగం

దౌర్భాగ్య పరిస్థితులు, దుర్భర దారిద్ర్యం, తీవ్ర అనారోగ్యం, తీవ్రమైన దు:ఖం అనేవి ఆత్మపురోగతికి ఏ మాత్రం మంచివి కావు. వీటి పర్యవసానంగా ఆధ్యాత్మిక చైతన్య పరిణామ వేగం తగ్గుతుంది. దీని ఫలితంగా మరింత దు:ఖం, మరింత విషాదం, మరింత దారిద్ర్యం ఆవహిస్తాయి. వాటిని అధిగమించడం ఎలాగో నేర్చుకోవడం జీవితంలో (మీరు) చేయువలసింది. అంతేకాని జీవిత కాలమంతా వాటితో సతమతమవడం కాదు.

వాటిని అధిగమించి ఆనందం పొందడం, జీవిత మాధుర్యాన్ని ఆస్వాదించడం, అంతరంగ ప్రపంచంలోని బ్రహ్మపదార్థాన్ని (అంతర్ యానం ద్వారా) తెలుసుకుని అనంతమైన శక్తి సామర్థ్యాలను దైనందిక జీవితంలో వినియోగించి ఆధ్యాత్మిక చైతన్య పరిణామంను పొందుదురుగాక!

**[Seth Speaks అను ఆంగ్ల గ్రంథంలోని చాలా భాగం, 1). మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం), 2). థాట్ పవర్ (సేత్ విజ్ఞానం), మరి ఈ గ్రంథం దివ్యసందేశం (సేత్ విజ్ఞానంలో) ఇవ్వబడినది].**

# 4. ఆత్మశక్తి
# (The soul energy - The power of the soul)

- **'The story of your life' is written by you, by each reader of this book. You are the author. The power to change your own condition is your own. You have only to exercise it.**

**- SETH**

# 4. ఆత్మశక్తి
# (The power of the soul)

మనిషిలోని (మరి ఏ ఇతర జీవాత్మలోని) అంతరంగ ప్రపంచం (inner world) ఒక మహాసముద్రమయితే, ప్రాపంచిక జీవితంలోని జీవితానుభవాలు కేవలం అలలు (ripples) వంటివి. అలలను సముద్రం సృష్టించిందేగాని, సముద్రాన్ని అలలు సృష్టించలేదు.

ఈ అంతరంగ ప్రపంచం (మీ) దేహాన్ని, (మీ) జీవితానుభవాలను సృష్టిస్తున్నది.

– కారణం (cause) సంకల్పం రూపంలో అంతరంగ ప్రపంచంలో వుంది మరి కార్యం (జీవితానుభవాలు) బాహ్య ప్రపంచంలో వుంది.

– కాని బ్రహ్మపదార్థంనకు కారణమూ లేదు మరి కార్యమూ లేదు. కారణ – కార్య సంబంధానికి అతీతమైనది బ్రహ్మపదార్థం (All That Is - God). అంతరంగ ప్రపంచంలో (ఆ బ్రహ్మపదార్థంలో) అనంతతత్వం మాత్రమే వుంది. అందులో కర్మణత్వమూ లేదు మరి అకర్మణత్వమూ లేదు. వీటన్నింటికీ అతీతమైనది. అది మహాపరిశూన్యం! అది అప్రమేయమైనది!

**ప్రశ్న :** జీవితంలో కర్మలను ఎందుకు ఆచరించవలసి వస్తున్నది?

**జవాబు:** సంక్షిప్తంగా (brief) చెప్పాలంటే – ఆధ్యాత్మిక పాఠాలను నేర్చుకోవడం కోసం; తద్వారా ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందడం కోసం. తద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని

విస్తరింపజేసుకోవడం కోసం. జ్ఞాన సముపార్జన కోసమే భౌతిక తలంలో కర్మలను ఆచరించవలసి వుంది.

**సంకల్పాలు (intents) కర్మల ఆచరణకు కారణమవుతున్నాయి.**

**ఈ సృష్టిలో (creation) కోటానుకోట్ల లోకాలున్నాయి. అన్ని లోకాలలోనూ కర్మలను ఆచరించవలసిందే. అన్ని లోకాలలోనూ ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకోవలసిందే!**

ఉదాహరణకు : భూమి మీద గల చైతన్యశక్తి వ్యాప్తిలో (the range of consciousness) నేర్చుకోవాల్సిన ఆధ్యాత్మిక పాఠాలన్నింటినీ ఈ భూమి మీదే నేర్చుకోవాలి.

లేదా భూమికి తత్సమానమైన చైతన్యశక్తి స్థాయిగల సమాంతర లోకాలలో (parallel worlds), ప్రత్యామ్నాయ లోకాలలో (alternate worlds) మరి సంభావ్యతా లోకాలలో (probable worlds), జన్మలు తీసుకుని (అక్కడా) ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకుని ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందవలసి వుంది.

మీరు ఒక్కరూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరింపజేసుకోవడం ద్వారా భూమి పైగల అన్ని జీవరాశుల చైతన్యశక్తిని కొంతమేరకు పెంచినవారవుతారు. పర్యవసానంగా భూమి + అన్ని జీవజాతుల చైతన్యశక్తి కొంతమేరకు పెరుగుతుంది.

అలాగే ఈ భూమిపై సమస్త జీవజాతులూ మీ ఆధ్యాత్మిక చైతన్య పరిణామం పురోభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నాయి.

భూమి + అన్ని జీవరాశుల చైతన్యశక్తి పరిణామమే భూలోకం యొక్క ప్రగతిగా ఎంచబడుతుంది.

ఈ గడ్డిపోచ, ఈ రాయి, ఈ నది, ఈ పర్వతం, ఈ సముద్రం, ఈ చీమ, ఈ తాబేలు మరి ఈ భూమండలంలోని సమస్త జీవరాశులూ + సమస్త శక్తిసంపదలూ మీకోసమే, మీ ఆధ్యాత్మిక చైతన్య పరిణామం కోసమే వున్నాయి. మీరు లేకుండా ఈ విశ్వం లేనే లేదు. ఎంచేతంటే – మీలో అనంత బ్రహ్మాండమైన మూలచైతన్యం (All That Is - God stuff– బ్రహ్మ పదార్థం) యొక్క అంశ (entity) మీలో (మీ అంతరంగ ప్రపంచంలో) ఇమిడి వుంది.

**శ్లో ॥ ఏకో వశీ సర్వభూతాన్త రాత్మా, ఏకం రూపం బహుధా యఃకరోతి।**
**తమాత్మస్థం యే ను పశ్యన్తి ధీరాస్తే షాం సుఖం శాశ్వతం**
**నేతరేషామ్ ॥**

**తాత్పర్యం** : ఆ బ్రహ్మపదార్థం (మహా మూల చైతన్యం) సర్వ భూతాన్తరాత్మ, తన ఏకరూపమును బహురూపములుగా వ్యక్తపరుచుచున్నది. దాని (బ్రహ్మపదార్థం) దివ్యరూపమును ఏ జ్ఞానులు గ్రహించుచున్నారో వారే శాశ్వతమైన సుఖమును పొందుదురు. తదితరులు పొందలేరు.

**(కఠోపనిషత్తు 2 : 12)**

అనంతమైన పరిమాణంగల (an infinite sized) ఒక మహా అగ్ని గుండంను బ్రహ్మపదార్థంగాను (పోల్చితే) దాని నుండి వెలువడిన ఒకానొక నిప్పురవ్వను ఆత్మగాను (పోల్చితే) మీరు అర్థం చేసుకోవచ్చు. జన్మ కర్మ పరంపర ద్వారా అన్ని లోకాలలోనూ ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకుంటూ ఈ ఆత్మ (నిప్పురవ్వ) నిత్యమూ, నిరంతరమూ చైతన్య పరిణామం చెందుతూ పురోగమిస్తూనే వుంటుంది.

ఈ ఆత్మశకలం (soul entity – నిప్పు రవ్వ – ఆత్మ) అనేకానేక లోకాలలో అనేకానేక రూపాలు గల దేహాలతో జన్మలు తీసుకుంటూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరింపజేసుకుంటూనే వుంటుంది. ఇది ఎప్పటికీ ఆగిపోయే ప్రక్రియ కాదు.

ఈ ఆత్మ (మీ) దేహంలో సర్వమూ వ్యాపించి వుంది; దేహం లోపలా మరి వెలుపలా వ్యాపించి వుంది; అన్ని బహుముఖ దిశల్లోనూ (multi dimensional directions) వ్యాపించి వుంది; అన్ని దిశల్లోనూ చైతన్య పరిణామ పురోభివృద్ధిని పొందుతూంది.

ఈ ఆత్మ కాలం – స్థలం (దూరం) (time - space) కాన్సెప్టుకు ఏమాత్రం అందదుఈ ఆత్మచైతన్య పరిణామం. భూలోకంలో (ఈ భూమి మీద) ఈ ఆత్మ భౌతిక జీవితానుభవాలను సృష్టించుకుంటూ వాటిద్వారా సృష్టి శాస్త్రాన్ని (science of creation) అధ్యయనం చేస్తూ తన జ్ఞానాన్ని (spiritual knowledge) విస్తరింపజేసుకుంటూంది.

మీ ఆత్మయొక్క అనంతతత్వమును, అనంతమైన శక్తి సామర్థ్యాలను తెలుసుకునే ఏకైక మార్గం అంతరేంద్రియాల ద్వారా (బాహ్యేంద్రియాలు కావు) మాత్రమే.

అహంకారం (అహం– ego) + పరిమిత ఇంటెలిజెన్స్ (limited intelligence - human intelligence) ప్రభావంలో ఉన్నంతకాలమూ ఆత్మకు గల అనంతమైన శక్తియుక్తులను (మీరు) గ్రహించడం అసాధ్యం!

అహంకారం (ego) అనేది ఆత్మలోని భాగమే. ఇది త్రిదిశాతలంలోని (three dimensional plane) భౌతిక విషయ జ్ఞానంపై ఆధారపడు తుంటుంది. అహంకారం సూర్యున్ని క్రమ్ముకున్న మేఘం (cloud) వంటిది. ఆత్మకు గల శక్తిని ఈ అహం మేఘం వలె తాత్కాలికంగా (భూమి మీద జన్మ వున్నంత కాలమూ) కప్పి వుంచడానికి ప్రయత్నిస్తుంటుంది.

భూమి చైతన్యశక్తిలో గరిష్టస్థాయిని చేరుకునేంత వరకు (బుద్ధుడు, జీసస్ స్థాయికి) ఈ అహంకారం ఆత్మశక్తిని మరుగుపరచడానికి ప్రయత్నిస్తూనే వుంటుంది. జ్ఞాన విస్తరణ కొనసాగే కొలది ఈ అహంకారం క్రమక్రమంగా మెల్లమెల్లగా తొలగిపోతుంటుంది.

ఈ అహంకారం (అహం – ego) ఒక లోకానికి సంబంధించిన వాసనలతో (భూమికి సంబంధించి – భౌతిక విషయ వాసనలు) అనుబంధం కలిగి వుంటుంది; (మీ) మనస్సును భౌతిక విషయ వాసనలవైపు మళ్ళిస్తుంటుంది.

1. జన్మ పరంపరల ద్వారా సంప్రాప్తించిన జ్ఞానం + భావ సంపద వల్ల మీకిప్పటికే ఒక స్వతంత్ర వ్యక్తిత్వం వికాసం వుంటుంది. దానిని సోపానంగా తీసుకుని అంతర్‌శక్తికి మరి బాహ్య ప్రపంచంలోని అహంకారానికి మధ్య సమన్వయమును పొంది జ్ఞాన విస్తరణను కొనసాగించవచ్చు.

2. ఆత్మ యొక్క పూర్ణాత్మ (higher self) + అంశాత్మాల [సమాంతర ఆత్మలు, సంభావ్యత ఆత్మలు, మరి ప్రత్యామ్నాయ ఆత్మలు) నుండి అంతర్ ప్రయాణం (inner journey) స్వప్నాలు + అంతర్ బోధ + మరి ఇతర అంతరేంద్రియాల ద్వారా జ్ఞానాన్ని విస్తరింపజేసుకుని ఈ అహంకారం యొక్క ప్రభావం నుండి ఎప్పటికప్పుడు బయటపడుతూ వుండవచ్చు.

3. జీసస్ క్రైస్ట్ (Jesus Christ) చెప్పే సాతాన్ (satan) అను 'దుష్టశక్తి' ఈ అహంకారమే. ఇది ఆత్మశక్తిలోని భాగమే.

ఒక కొబ్బరికాయను (coconut) ఊహించుకుంటే దానిపై గల టెంకను ఈ అహంకారంతోను, లోపలి పదార్థంను ఆత్మశక్తితోను, బాహ్యంగా వున్నదాన్ని (బాహ్య) భౌతిక ప్రపంచంలోనూ పోల్చవచ్చు.

సౌరమండలం (సూర్యుడు + గ్రహాలు) సైజులో ఒక మంచు కొండను ఊహిస్తే, ఒక చిన్న మంచు గడ్డ (a small ice cube) సైజులో వుంటుంది ఈ అహం (అహంకారం –ego).

జ్ఞానం విస్తరించే కొలది అహంకారం ప్రభావం తగ్గుతుంటుంది. సూర్యుడిని ఈ మేఘములు ఎంతో కాలం మరుగుపరచలేవు గదా!

ఆత్మ అనేది మల్టిడైమన్షనల్ (బహు ముఖ తలాలు) శక్తి స్వరూపం! దీనిని ఒక మఱ్ఱి చెట్టుతో పోల్చవచ్చు. ఒక మఱ్ఱి చెట్టు వేర్లు, మరి ఊడలు (కొన్ని కోట్ల సంఖ్యలో) అన్ని దిశలకు, అన్ని ప్రపంచాలలోనికి వ్యాపించినాయని ఊహించుకోండి. ఆ కోట్ల సంఖ్యలోని వేర్లు మరి ఊడలలోని ఒకానొక వేరునుండి (లేదా ఊడ నుండి) మొలిచిన ఒకానొక పిలక మొక్కగా మీరు ఆత్మతో కూడిన దేహంతో (ఈ భూమి మీద) జన్మ తీసుకున్నారు.

ఆ మఱ్ఱి చెట్టుకు గల కొన్ని కోట్ల వేర్లు మరి ఊడల నుండి కోట్లాది పిలక మొక్కలు ప్రతి క్షణమూ ఉద్భవిస్తున్నాయి. అందులో మీరొక పిలక మొక్క. ఈ (కోట్లాది) పిలక మొక్కలన్నీ ఆ మహా మఱ్ఱి వృక్షమునకు సంబంధించినవే (మీతో సహా) అని మీరు గ్రహించాలి.

ప్రతి పిలక మొక్క కూడ స్వతంత్రంగా ఎదుగుతున్న మాదిరిగానే మహామూలచైతన్యం నుండి (బ్రహ్మ పదార్థం) వెలువడిన ప్రతి అంశాత్మా సర్వస్వతంత్రంగా చైతన్య పరిణామంను చెందుతూ పురోగతి చెందుతూనే వుంటుంది.

పిలక మొక్కలు కోట్లాదిగా విస్తరించే కొలది ఆ మహా మఱ్ఱి వృక్షం యొక్క విస్తీర్ణమూ (అనంతంగా) పెరుగుతూనే వుంటుంది. ఆ మాదిరిగా ఈ అంశాత్మల ఆధ్యాత్మిక చైతన్య పరిణామం వృద్ధి చెందే కొద్దీ ఆ బ్రహ్మ పదార్థం మరింత చైతన్య పరిణామ వ్యాకోచాన్ని పొందుతూనే వుంటుంది.

ఈ ప్రక్రియ అనంతకాలం నాడే (అతి సనాతన కాలం నుండే) ప్రారంభమైంది. ఇక అనంతకాలమూ కొనసాగుతూనే వుంటుంది.

**ఆ మహామూల చైతన్యం (బ్రహ్మ పదార్థం) నుండి వెలువడిన ఒకానొక అంశాత్మ (soul entity) మీరు!**

ఆత్మ (soul entity) యొక్క చైతన్య పరిణామాన్ని, జ్ఞాన విస్తరణనూ, బహుముఖ ప్రజ్ఞా విస్తరణనూ ఆపే శక్తి ఈ విశ్వంలో దేనికీ లేదు. ఆత్మ సర్వ స్వతంత్రంగానే చైతన్య పరిణామం చెందుతున్నది. (ఆత్మను ఆత్మే ఉద్ధరించుకొనవలెను – భగవద్గీత)

ఆత్మ అంటే – చైతన్యశక్తి (consciousness) యొక్క అత్యంత సాంద్రతర (highly densed) రూపం! ఈ చైతన్యశక్తి అంతా కూడ ఒకే బిందువు వద్ద కేంద్రీకరింపబడిన స్వరూపమే ఆత్మ!

ఈ ఆత్మ ఒక దేహానికే పరిమితం కాదు; అనేకానేక దేహాలలోనూ (లక్షలాది... కోట్లాది దేహాలు) ఏకకాలంలో వుండి చైతన్య పరిణామం + జ్ఞాన విస్తరణను కొనసాగించగలదు. ఈ ఆత్మ కోట్లాది దిశలలో తన వ్యక్తిత్వాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని విస్తరింపజేయగలదు;

ఈ ఆత్మకు, బ్రహ్మపదార్థంలో ఎంత అపరిమితమైన శక్తి వుందో అంత శక్తిని కలిగివుంది.

ఈ ఆత్మ భూమి మీద మనిషి రూపంలో, మరో లోకంలో మరోవిధమైన దేహంలోనూ, ఇంకొక లోకంలో ఇంకొక మాదిరిగా దేహంతోనూ... ఇలా లక్షలాది... కోట్లాది లోకాలలో కోట్లాది రూపాలలో వుండగలదు. అయితే ప్రతి లోకంలోనూ ఆ లోకంలో లభించే భౌతిక ధాతువులతో (physical elements) కూడిన దేహాలను ధరించి వుంటుంది.

ఇంతకుముందు ఉదాహరణలో చెప్పిన మట్టిచెట్టు మరి దాని (కోట్లాది వేర్లు, ఊడల ద్వారా వచ్చిన) పిలక మొక్కలు ఏ విధంగా ఒకదానికొకటి అనుసంధానాన్ని (connection), మరి సమాచారాన్ని పంచుకుంటున్నాయో, ఆ మాదిరిగా మీరు (అంశాత్మగా గల మీరు) మరి ఇతర కోట్లాది ఆత్మలు

(వాటి) అంతర్ ప్రపంచాల ద్వారా అనుసంధానాన్ని (connection) కలిగి జ్ఞాన సమాచారాన్ని + ఆధ్యాత్మిక శక్తి సామర్థ్యాలను ప్రతి క్షణమూ పంచుకుంటూనే వున్నారు. ఈ విషయం మీ బాహ్య ఇంద్రియాలకు గోచరించకపోవచ్చు కాని మీ అంతరేంద్రియాలకు చాల స్పష్టంగా తెలుస్తుంటుంది.

మీరు ఎరుకలో వున్నా, లేకపోయినా ఈ జ్ఞానాన్ని పంచుకోవడం మీ అంతరేంద్రియాల ద్వారా (కాన్షియస్‌నెస్ ఇంటర్‌నెట్ ద్వారా– (consciousness internet) జరుగుతూనే వుంటుంది.

ఈ దేహంతో (ఈ ప్రస్తుతంలో) వుంటున్న మీ వ్యక్తిత్వం + సర్వ స్వతంత్ర స్వేచ్ఛ పూర్ణాత్మచే గాని లేదా మహామూల చైతన్యంచే గాని హరించివేయబడదు. జన్మ కర్మ పరంపరల నుండి వృద్ధి చెందించుకొస్తున్న ఈ వ్యక్తిత్వం (personality)నకు అదనంగా ఇతర ఆత్మలనుండి (మీ యొక్క అంశాత్మలు + సంభావ్యతాత్మలు మరి పూర్ణాత్మ (higher self) నుండి పొందగల అవకాశాలు అపరిమితంగా (infinity) వున్నాయి.

అనేకానేక జన్మలనుండి (జన్మ పరంపరలు) వృద్ధి చెందుతూ వస్తున్న జ్ఞాన సంపద + భావసంపద + సంస్కారాలు ఈజన్మలో మీరు పొందే జీవితానుభవాల ద్వారా మరింత వ్యాకోచాన్ని (expansion) పొందుతాయి. **(కోట్లాది అంశాత్మలనుండి పొందే జ్ఞానంలో (మీ) బుద్ధిని ఈ ఒక్క జన్మలోనే అపరిమితంగా వ్యాకోచం చెందించవచ్చు. ఈ ఒక్క జన్మలోనే మీరు బుద్ధుడు, జీసస్ కంటే ఎక్కువగా చైతన్య(శక్తి) పరిణామాన్ని పొందవచ్చు).**

**ఈ బుద్ధి నుండి ఉద్భవించేదే ఈ వ్యక్తిత్వం మరి వ్యక్తిత్వ వికాసం!**

ఈ వ్యక్తిత్వాన్ని ఈ విశ్వంలో ఏ శక్తీ చెరిపివేయజాలదు; ఏ శక్తీ దీనిని హరించి వేయడం జరగదు.

(భూమిపైన) ఈ జన్మ తీసుకోక మునుపూ ఈ ఆత్మయొక్క జీవిత ప్రయాణం (life's journey) కొనసాగుతూనే (అనంతకాలం నుండి – అనేకానేక లోకాలలో జన్మ పరంపరలు కొనసాగిస్తూ) వస్తూంది. మరణం తర్వాత కూడ జన్మ పరంపరలను కొనసాగిస్తూ వుంటుంది.

ఆత్మ మహామూల చైతన్యం నుండి (బ్రహ్మపదార్థం) వెలువడిన శక్తి స్వరూపం! ఇది ఎప్పటికీ, ఎల్లప్పటికీ విస్తరిస్తూనే వుంటుంది. అందుకోసం సృష్టిని (creation) కలుగజేస్తూ వాటిని జీవితానుభవాలుగా మల్చుకుంటూ ఆధ్యాత్మిక శక్తిని + జ్ఞానాన్ని విస్తరించుకుంటూనే వుంటుంది.

**సృష్టించడం (creating) అనేది ఆత్మ యొక్క సహజ ధర్మం! సంకల్పాల ద్వారా కర్మలను సృష్టిస్తూనే వుంటుంది. కర్మల ఆచరణ ద్వారా ఆధ్యాత్మిక పాఠాలను నేర్చుకుంటూ – ఆధ్యాత్మిక పురోగతిని (అనంత కాలమూ) పొందుతూనే వుంటుంది; అనంతకాలమూ వ్యాకోచం చెందుతూ వృద్ధి చెందుతూనే వుంటుంది.**

జన్మ తీసుకోక ముందూ, ఈ వర్తమాన జన్మలో, మరి మరణం తర్వాత – ఈ ఆత్మ తన చైతన్య పరిణామ పద్ధతులను స్మృతిలో వుంచుకుని వృద్ధి చెందించుకుంటుంది.

**విద్యుదయస్కాంతశక్తి యొక్క క్షేత్రం [మహామూల చైతన్యం నుండి వెలువడిన శకలం (నిప్పు రవ్వ)] ఒక దేహంలోని ఆత్మగా విరాజిల్లుతూ చైతన్య పరిణామం చెందుతున్నది. ఈ విద్యుదయస్కాంత క్షేత్రం (electro magnetic field)గా గల ఈ ఆత్మ – భౌతిక దేహంగా రూపొందడానికి జీవరసాయనిక శక్తిని + (జన్మ తీసుకుంటున్న) లోకంలోని భౌతిక ధాతువుల పరమాణువులను + అణువులతో సంయోగం చెందించి ఒక ఆకారాన్ని (form) తీసుకుంటుంది. ఆ ఆకారమే ఈ (మీ) దేహం!**

## Your physical body is a field of energy with a certain form - ఒక నిర్దిష్ట ఆకారాన్ని తీసుకున్న శక్తిక్షేత్రమే మీ దేహం!

మీ దేహం ఒట్టి మాంసంపిండం కాదు, ఇది ఒక ఆత్మస్వరూపం! ఇది ఒక శక్తిక్షేత్రం! ఈ విషయం మీకు బోధపడితే జంతుహింసను, జంతుజాతి వధను మరి జంతువులపై ప్రయోగాలను తక్షణమే వదిలివేస్తారు. **ప్రతి జీవాత్మనూ దైవంగా గౌరవించడం చేస్తారు.**

మీ దేహంలోని అన్ని జీవకణాలు (cells) (పరమాణువులు + అణువులు + అతి సూక్ష్మకణాలతో సహా) జీవరసాయనిక శక్తి + విద్యుదయస్కాంత శక్తి + ప్రాణశక్తి + చైతన్యశక్తి ద్వారా అనుసంధానం కలిగి వున్నాయి. (వాస్తవానికి అన్ని శక్తిస్వరూపాలు (energy forms) ఒకటే).

దేహంలోని – ప్రతి ఎలక్ట్రాను (electron) ఆత్మను కలిగి వుంటుంది; ప్రతి ప్రోటాను (proton) ఆత్మను కలిగి వుంటుంది; ప్రతి పరమాణువు (atom) ఆత్మను కలిగి వుంటుంది; ప్రతి అణువూ (molecule) ఆత్మను కలిగి వుంటుంది; ప్రతి జీవకణమూ ఆత్మను కలిగివుంటుంది.

(ఎలక్ట్రానులు (electrons) + ప్రోటానులు (protons) + ఇతర సూక్ష్మ కణాలు ఒక పరమాణువులో (atom) ఇమిడి వుంటాయి. ఎలక్ట్రానుల ఆత్మలు + ప్రోటానుల ఆత్మలు + ఇతర సూక్ష్మ కణాలు ఆత్మలు అన్నింటి సముదాయమే పరమాణువు యొక్క ఆత్మగా పరిగణింపబడుతుంది).

కొన్ని పరమాణువులు కలిస్తే ఒక అణువు అవుతుంది. కొన్ని పరమాణువుల ఆత్మలను అణువు యొక్క ఆత్మగా పరిగణింపబడుతుంది.

ఇలా అన్ని పరమాణువుల ఆత్మలు, అన్ని అణువుల ఆత్మలు, అన్ని జీవకణాల ఆత్మల సంయోగం దేహంలో విరాజిల్లుతూ (మీ) ఆత్మగా పరిగణించబడుతుంది.

ఈ ఆత్మ ఒక దేహం వరకే పరిమితం కాదు, దేహం వెలుపలా వ్యాపించి వుందని నేను (సేత్) ఇది వరకే వివరించాను. ఈ ఆత్మ ఒక (మీ) దేహానికి మాత్రమే పరిమితం కాదు, అనేకానేక దేహాలలోనూ విస్తరించి, చైతన్య పరిణామం చెందుతూంది. అనేకానేక లోకాలలోని దేహాలలోను (లక్షలాది... కోట్లాది దేహాలు) కలిగి వుంటూ ఆధ్యాత్మిక చైతన్య పరిణామాన్ని బహుముఖ కోణాల్లో చెందుతూంది.

**ఆత్మ ఎప్పుడూ బహుముఖ కోణాల్లో చైతన్య పరిణామం చెందుతూ విస్తరిస్తూంటుంది.**

ఆత్మ తన చైతన్య (శక్తి) పరిణామాన్ని (evolution of consciousness) బహుముఖ కోణాలలో ఎలా విస్తరింపజేస్తుందో ఒక ఉదాహరణ ద్వారా వివరిస్తాను.

ఉదాహరణ : ఒక బాంబులో (bomb) ఒక శతకోటి ఇనుపరవ్వలు ఉన్నాయని ఊహించుకోండి. బాంబు ప్రేలిపోయినపుడు అందులోని శతకోటి ఇనుపరవ్వలు ఎన్ని దిశలతో ప్రయాణిస్తాయో మీరు ఊహించగలరా?

బాంబులోని ఒక శతకోటి ఇనుపరవ్వలు ఎన్ని కోణాలలో ప్రయాణిస్తాయో, అన్ని కోణాలలో ఈ ఆత్మ తన చైతన్య పరిణామ విస్తరణను పొందగలదు. **మల్టిడైమన్షనాలిటీ (multi dimensionality) అంటే ఇదే!** ఇనుప రవ్వలు (శతకోటి) ఎన్ని కోణాలలో ప్రయాణిస్తాయో, అన్ని దిశలలో ఆత్మ కూడ ప్రయాణించగలదు. ఒక శతకోటి దిశలే కాదు కోట్లాది దిశలల్లోనూ వ్యాకోచం చెందగలదు.

"మీరు ఎవరు?" అని మిమ్ములను ఎవరైనా ప్రశ్నిస్తే "నేను నేనే" (I am I) అని చెప్తారు. మహామూల చైతన్యం నుండి వెలువడిన ఆత్మశకలం (soul entity) అయిన మీరు ఎప్పటికీ – ఎన్ని లోకాలలో జన్మలు

తీసుకుంటూ ప్రయాణిస్తున్నా సరే – పరమాత్మలోనో, లేదా మహామూల చైతన్యశక్తిలోనో లయమైపోయే ప్రసక్తే లేదు.

**అనంతకాలమూ మీరు, "నేను నేనే (I am I)", అనే ప్రత్యేకమైన ఉనికిని కలిగి వుంటారు.**

ఆత్మిక + ఆధ్యాత్మిక + మానసిక + బౌద్ధిక + భౌతిక + పారమార్థిక అనుభవాలను పొందుతూ ఈ ఆత్మ నిరంతరమూ, నిత్యమూ జీవిత ప్రవాహాన్ని (కోట్లాది దిశలలో) కొనసాగిస్తూ చైతన్య పరిణామాన్ని పొందుతూనే వుంటుంది. ఈ ఆత్మ అనేది నిరంతర అన్వేషి; నిరంతర బాటసారి; నిరంతర సాహసి; అనంతకాల ప్రయాణికుడు; మరి నిరంతర పరిశోధకుడు.

**ఆత్మ ఏ పరమాత్మలోనూ లీనమవడం జరగదు. ఆత్మ చైతన్య పరిణామం ఎప్పటికీ ముగిసిపోయే ప్రక్రియకాదు.**

మీరు ఆధ్యాత్మిక + ఆత్మిక + మానసిక పరిశోధనను మీ అంతర్ ప్రయాణం (inner journey) ద్వారా చేయవలసివుంది. ఈ పరిశోధన ద్వారా మీ ఇంటెలిజెన్స్‌కు దిగ్భ్రమ కలిగించే ఎన్నో పరమాద్భుతమైన ఆధ్యాత్మిక సత్యాలు (మీకు) విదితమవుతుంటాయి.

**మీరు ఒక ఆత్మ స్వరూపం! మీ దేహాన్ని (లక్షలాది... కోట్లాది దేహాలతో బాటు) నిర్మించుకుని ఆధ్యాత్మిక చైతన్య పరిణామాన్ని చెందుతున్నది కూడ మీ ఆత్మయే!**

అంతర్ ప్రయాణంలో (inner journey) మీరు ఏది కనుగొంటారు? ఏదైనా ప్రత్యేకమైన విషయాన్ని కనుగొంటారా? అంతర్ ప్రయాణంలో (ధ్యానం etc) మీరు ప్రత్యేకమైనది ఏదీ కనుగొనడం జరగదు. కేవలం మీలోని 'నేను'ను మాత్రమే దర్శించడం జరుగుతుంది. మీలోని 'నేను' అనేదే ఆత్మ!

ఇక్కడొక అభ్యాసంను (exercise)ను సాధన చేయండి.

**అభ్యాసం :**

1. సుఖాసనంలో హాయిగా కూర్చుని కళ్ళు రెండూ మూసుకుని శ్వాస నిశ్వాసలను అయిదు నిముషాలు గమనించండి.
2. మీ దేహంలో ఒక కేంద్రంను (centre point) ఊహించుకుని అందులోంచి ఈ శ్వాసశక్తి మరి ప్రాణశక్తి (= చైతన్యశక్తి) ఉద్భవిస్తున్నదని ఊహించుకోండి. ఈ శ్వాసశక్తి + ప్రాణశక్తిని (రెండూ ఒకటే) కాంతిరూపంలో (a form of light) ఊహించుకోండి. ఈ శక్తి మీ దేహంలోని అన్ని అవయవాలకు (కాళ్ళు, చేతులు, తల, మరి దేహంలో అన్ని భాగాలు) ప్రసారమయినట్లుగా ఊహించుకోండి.
3. మరి దేహంలోని అన్ని అవయవాలను దాటి, భూమండలమంతా (అన్ని దిశల్లోకి) ప్రసారమవుతున్నట్లుగాను. ఆకాశమంతా (అన్ని దిశల్లోకి) ప్రసారమయి అనంత దూరం (ఈ శక్తి తరంగాలు) ప్రసారం అవుతున్నట్లు ఊహాశక్తితో భావన చేయండి.

   ఆకాశంలోకి, భూమి క్రిందికి, అష్ట దిక్కులకు ఈ శక్తి ప్రసారమవుతున్నట్లు భావన చేయండి.
4. ఈ అభ్యాసాన్ని (exercise) 10 ని॥లు నుండి 15 ని॥లు (రోజూ ఒక సారి) సాధన చేయండి.

ఈ అభ్యాసం వల్ల చాల ప్రయోజనాలు ఉన్నాయి. మీ అంతరంగ ప్రపంచంలోని ఆత్మశక్తి అపరిమితమైన శక్తిసామర్థ్యాలు కలది అని మీకు ఎరుకలోకి వస్తుంది; మీలోని అపరిమిత ఆత్మశక్తిని సంగ్రహించి అనేకానేక జీవితానుభవాలను సృష్టించుకోవచ్చు; మీ ఆత్మ యొక్క యదార్థ స్వభావం

+ దానికి గల సృజనాత్మకత + సృష్టి చేసే సామర్థ్యం + దాని సాటిలేని జీవశక్తి + దాని మల్టి డైమన్షనల్ స్వరూపం మీకు బోధపడుతుంది.

ఆత్మ అనేది (అభ్యాసం ద్వారా) సర్వ స్వతంత్రమైనది, స్వేచ్ఛగా కోట్లాది దిశలలో చైతన్య పరిణామం చెందగలది అని మీకు బోధపడుతుంది.

ఆత్మకు స్వతహాగానే అత్యద్భుతమైన శక్తిసామర్థ్యాలున్నాయి. మీ పరిమిత జ్ఞానం వల్ల వాటిని మఱుగుపరిచారు.

**ప్రస్తుతం పొందిన ఈ వ్యక్తిత్వం (అనేకానేక జన్మలనుండి సముపార్జించిన జ్ఞానం + భావసంపదతో ఏర్పడినది), మరి అంతరంగ ప్రపంచంలోని మహిమాన్విత శక్తికి మధ్య వారధిగా మీ కాన్షియస్‌మైండ్ (conscious mind) పనిచేస్తుంటుంది.** మీ వ్యక్తిత్వం ఎప్పటికీ పరిసమాప్తం కాదు. జన్మ పరంపరల నుండి + ఇతర అంశాత్మల నుండి (జ్ఞానం ద్వారా) పొందిన ఈ వ్యక్తిత్వానికి పొడిగింపుగా ఈ జన్మలో వృద్ధి చెందడం జరుగుతుంది.

**ప్రశ్న** : ఈ ప్రస్తుత జన్మలో ఎంత జ్ఞానంను (knowledge) మరి భావ సంపదను వృద్ధి చెందించుకోవచ్చు?

**జవాబు**: ఒక నిర్ధిష్టమైన మోతాదుగల జ్ఞానాన్ని మాత్రమే పొందాలి అనే ప్రామాణికత ఎక్కడా లేదు. జ్ఞానం + భావసంపద + చైతన్య పరిణామం విస్తరణను అపరిమితంగా వృద్ధి చెందించుకోవచ్చు.

బుద్ధుడు, జీసస్, శ్రీకృష్ణ... ఇలాంటి యోగులు మానవ జన్మలు తీసుకుని ఆత్మకుగల అపరిమితమైన శక్తిసామర్థ్యాలను ఏవిధంగా దైనందిన జీవితంలో వినియోగించవచ్చో (ఆచరించడం ద్వారా) బోధించారు. ఈ ఒక్క జన్మలోనే వారికంటే మించిన స్థాయిలో జ్ఞానాన్ని + భావసంపదను వృద్ధి చెందించుకోగల అపారమైన (పుష్కలమైన) అవకాశాలు మీలో ప్రతి ఒక్కరికీ వున్నాయి.

**The soul has no limitations - ఆత్మ (ఆత్మశక్తికి) పరిమితులంటూ ఏమి లేవు.**

**The soul has infinite potentials - ఆత్మ అనంతమైన (అపరిమితమైన) శక్తిసామర్థ్యాలను కలిగివున్నది.**

The characteristic of materializing thoughts and emotions into physical realities is an attribute of the Soul. Now in your reality, these thoughts are made physical. In other realities, they may be "constructed" in an entirely different fashion. So your Soul, that which you are, constructs your physical daily reality for you from the nature of your thoughts and expectations.

When you do not understand the nature of the Soul, and do not realize that your thoughts and feelings form physical reality, then you feel powerless to change it.

**ఆలోచనలు, ఎమోషన్స్ (భావావేశాలు) భౌతికతలంలో వాస్తవరూపం (manifesting - materializing) చెందడం అనే ప్రక్రియ ఆత్మయొక్క అతిసహజమైన ధర్మం.**

భూమికి సంబంధించి భౌతిక తలంలో మీ ఆలోచనలు భౌతిక వస్తువులుగా + భౌతిక సంఘటనలుగా (జీవితానుభవాలుగా వాస్తవరూపం చెందుతాయి. అదే ఇతర లోకాలలో, మరి ఇతర డైమన్షన్స్‌గల లోకాలలో అయితే ఈ ఆలోచనా తరంగాలు వేరేవిధంగా (మీ భూమిపై మాదిరిగా కాకుండా) వాస్తవరూపం చెందుతాయి.

మీరు వెలువరించే ఆలోచనాతరంగాల చైతన్యశక్తి, భూమి చైతన్యశక్తి వ్యాప్తితో సమానమైనపుడు (ఆ ఆలోచనలు) తప్పనిసరిగా భూమి మీదే భౌతిక వస్తువులుగా + భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందుతాయి.

అంటే మీ ఆలోచనల ఫ్రీక్వెన్సీ (frequency) భూమి చైతన్యశక్తిలోని ఫ్రీక్వెన్సీ వ్యాప్తిలో (the range of frequency of the Earth's consciousness) ఏదైనా ఒక (నిర్ధిష్ట) ఫ్రీక్వెన్సీకి సమానమయినట్లయితే (అవి తప్పనిసరిగా) ఈ భూమిమీదనే, ఈ త్రిదిశాతంలోనే (three dimensional plane) భౌతిక వస్తువులు + భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందుతాయి.

అలా కాకుండా మీరు వెలువరించే ఆలోచనా తరంగాలు భూమి యొక్క చైతన్యశక్తికి గల ఫ్రీక్వెన్సీ వ్యాప్తికి తక్కువగా కాని, లేదా ఎక్కువగా గాని ఉన్నట్లయితే – అపుడు (ఆ ఆలోచనా తరంగాలు) ఇతర సూక్ష్మలోకాలకు ప్రయాణించి అక్కడ (ఆయా లోకాలకు సంబంధించిన భౌతిక ధాతువులతో కూడిన) భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందుతాయి.

ఉదాహరణకు : ఒక యువకుడు ఐశ్వర్యరాయ్‌ను పెళ్ళి చేసుకోవాలని ప్రగాఢంగా వాంఛిస్తుంటాడు. భూమి చైతన్యశక్తి స్థాయిలో (ఆ వ్యాప్తిలో (range)) తీవ్రమైన వాంఛ అయితే, దానికోసం ఊహాశక్తి (imagination) + ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో ఆ సంకల్పశక్తిని వెలువరిస్తే అతని వాంఛ నెరవేరవచ్చు. కాని ఈ లోపల సంకల్పాలు + వికల్పాల వల్ల అతని ఆలోచనా తరంగాల శక్తి యొక్క ఫ్రీక్వెన్సీ భూమి చైతన్యశక్తి యొక్క ఫ్రీక్వెన్సీ వ్యాప్తికి ఎక్కువగా లేదా తక్కువగా వుంటే – ఆ (ఆలోచనా తరంగాలు సూక్ష్మ లోకాలు చేరి, (ఆలోకంలోని) ఆ భౌతిక వాస్తవంతో ఐశ్వర్యరాయ్ లాంటి ఒక స్త్రీని పెళ్ళి చేసుకోవడం జరుగుతుంది. అతని ఆలోచనా తరంగాలు అక్కడ వాస్తవరూపం చెందుతాయి. ఈ భూమి మీద ఎంతోమంది (ఆమెతో పెళ్ళిని) వాంఛించవచ్చు కాని వారిలో ఎవరి సంకల్పం బలమైనది + స్పష్టమైనది అయితే వారిది (మాత్రమే) ఈ భూతంలపై వాస్తవరూపం చెందుతుంది).

మీరు వెలువరించే ఆలోచనా తరంగాలు తీవ్రమైనవి మరి భూమి

చైతన్యశక్తి వ్యాప్తిలోనివి అయితే భూమి మీద భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులుగా వాస్తవరూపం చెందుతాయి. మిగతా ఆలోచనా తరంగాలు ఇతర సూక్ష్మలోకాలలోకి ప్రయాణించి (అక్కడ గల భౌతిక ధాతువులు + భౌతిక పరిస్థితులకు అనుగుణంగా) వాస్తవరూపం చెందుతాయి.

మీ ఆలోచనలు, సంకల్పాలకు అనుగుణంగానే మీ దైనందిక జీవితంలో + జీవితకాలంలో భౌతిక సంఘటనలు సృష్టింపబడుతుంటాయి. అవి మీ జీవితానుభవాలుగా మీకు ఎదురయి (వాటి ద్వారా) ఆధ్యాత్మిక పాఠాలను పొందడం జరుగుతుంది.

ఆత్మ యొక్క మహిమాన్విత శక్తి మీకు బోధపడకపోవడం వల్లనూ, మరి మీ ఫీలింగ్స్, ఎమోషన్స్, ఆశలు, ఆకాంక్షలు, సంకల్పాలు, వాంఛలు, లక్ష్యాల ద్వారా మీరు జీవితానుభవాలను (భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులు) సృష్టించగలరు అనే అవగాహన లేకపోవడం వల్లనూ మీలో నిర్వేదం, నిరాసక్తత, నిర్వీర్యత, దుర్బలత్వం మరి నిరుత్సాహం చోటు చేసుకుంటాయి. పర్యవసానంగా ఈ జీవితం నిష్ఫలం అనే భావనలు ఏర్పడి మీ ఆధ్యాత్మిక చైతన్య పరిణామంలో వేగం మందగించి దుఃఖం, విషాదం మరి దుర్భర పరిస్థితులు సంప్రాప్తిస్తాయి.

ఏ క్షణంలోనైనా మీ జీవితాన్ని మలుపు త్రిప్పగల సర్వసామర్థ్యాలు మీలో వున్నాయి. ప్రతి క్షణమూ జీవితానికి ఒక మజిలీయే.

(జీవితంలో కావాల్సిన వాటన్నింటినీ ఆ దేవుడే సమకూరుస్తాడు. అంతా విధి ప్రకారమే జరుగుతుంటుంది. సంకల్పాలు పెట్టుకోనవసరం లేదు. అన్నీ అప్రయత్నంగానే జీవితంలో ప్రవేశిస్తాయి. ఇహలోక సుఖాలు అవసరం లేదు. పారమార్థిక జీవితమే చాలు – అని శుష్క వేదాంతులు, మెట్ట వేదాంతులు, మత ఛాందసులు, ఆధ్యాత్మిక మూర్ఖశిఖామణులు ప్రబోధిస్తుంటారు).

భౌతికతలంలో జీవిత సంఘటనల (భౌతిక వస్తువులు + భౌతిక సంఘటనలు) సృష్టికోసమే ఈ మానవ జన్మ తీసుకోవడం జరుగుతుంది. బుద్ధుడు, జీసస్ క్రైస్ట్, శ్రీ కృష్ణలాంటి యోగులు భూమి చైతన్యశక్తి స్థాయిని దాటి ఒక గెలాక్సీలోని చైతన్యశక్తి స్థాయిని అందుకోగలిగారు. ఆ స్థాయిలోని యోగులకు భౌతిక ప్రపంచంలోని విషయాలను పరిపూర్ణంగా అనుభవించగలరు కాని వాటిపట్ల వ్యామోహం వుండదు. ఆ స్థితిని (ఆ యోగుల స్థాయిని) చేరుకునేంత వరకూ సంకల్పాలు (intents) పెట్టుకోవడం ఏమాత్రం తప్పుకాదు. ఇవి ప్రాపంచిక సంకల్పాలు, మరి అవి ఆధ్యాత్మిక సంకల్పాలు అని వివేచన చేయగలశక్తి ఎవరికున్నది?

అంతరంగంనుండి పొందే సందేశాల ద్వారా ఏ సంకల్పం ఉద్భవించినా అది జీవితాన్ని ఆధ్యాత్మికంగా నడిపించేదే అవుతుంది. కనుక సంకల్పం ఏదయినా సరే (అంతరంగం నుండి - హృదయం నుండి ఉద్భవించేది) అది ప్రాపంచిక జీవితానికి సంబంధించినదా? లేదా ఆధ్యాత్మికతకు సంబంధించినదా? అనే మీమాంస అనవసరం! అలా విభజన చేసే పనిని మెట్ట వేదాంతులకు, మత ఛాందసులకు వదిలేద్దాం!)

ఈ విశ్వంలో (universe) అత్యంత చేతనాస్థితి (conscious state) కలది, అత్యంత శక్తిసాంద్రత కలది. అత్యంత సృజనాత్మకత కలది, మరి అత్యంత జ్ఞాననిధి కలది ఈ ఆత్మయేనని మీరు గ్రహించవలసివుంది.

ఈ ఆత్మ - ఏలోకంలో జన్మ తీసుకున్నా సరే - తనలో సర్వ సమర్థతలను ఇముడ్చుకుని బహుముఖ దిశలలో ఆధ్యాత్మిక జ్ఞాన పురోగతిని పొందడానికి ఒక్కొక్క లోకంలో ఒక్కొక్కస్థితిలో గల దేహాన్ని తీసుకుంటుంది. ఈ ఆత్మ ఏకకాలంలో (simultaneously) అనేక లోకాలలో అనేక విభిన్న దేహాలను తీసుకుని జన్మలు తీసుకుంటుంది. ఈ అన్ని దేహాలు గల ఆత్మ మల్టి డైమన్షనల్ ఆత్మగా (multidimensional soul) విరాజిల్లుతుంటుంది.

పూర్ణాత్మ + అంశాత్మలు (సమాంతర ఆత్మలు, ప్రత్యామ్నాయ ఆత్మలు, మరి సంభావ్య(తా) ఆత్మలు) అన్నింటినుండి ఏ క్షణంలోనైనా (అంతరేంద్రియాల ద్వారా) జ్ఞానాన్ని + ప్రజ్ఞను + సమాచారాన్ని (ఈ దేహంగా గల) మీరు పొందవచ్చు. ఈ విశ్వంలో ఒకానొక ఆత్మ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని కొంత సముపార్జిస్తే దాన్ని అన్ని (కోట్లాది) ఆత్మలూ చైతన్యశక్తి సంధానం (consciousness internet) ద్వారా పొందుతాయి.

ఒక ఆత్మ (మీరు) ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందడం ద్వారా విశ్వంలోని సమస్త జీవాత్మలూ ఆధ్యాత్మిక చైతన్య పరిణామం పరంగా ఒక అడుగు ముందుకేస్తాయి. అందుకే ఆత్మగా వున్న మీరు ఈ విశ్వంలో ఎంతో ప్రాముఖ్యతను కలిగివున్నారు.

(ఉదా॥ కంప్యూటర్ (computer) సైన్సును ఒకరు కనిపెడితే దాని లాభాలు సమస్త మానవజాతికి చెందుతాయి. అదేమాదిరిగా ఒక మనిషి ఆధ్యాత్మికంగా ఎదిగితే దాని లాభాలు సమస్త మానవజాతి + సమస్త జీవజాతులకు చేరుతాయి. భూమి + జీవజాతుల చైతన్యశక్తి వృద్ధి చెందుతుంది. పర్యవసానంగా జ్ఞానం యొక్క వృద్ధి జరుగుతుంది.

చైతన్యశక్తి వృద్ధి అంటే జ్ఞానం యొక్క విస్తరణ (వృద్ధి) అని అర్థం.

ఒకరి (ఆత్మ) ఆధ్యాత్మిక ఎదుగుల ఈ విశ్వంలోని సమస్త సృష్టి యొక్క సముచ్ఛయ (collective) ఆధ్యాత్మిక ఎదుగుదలగా పరిణమిస్తుంది.

ఆత్మయొక్క అపరిమితమైన శక్తియుక్తుల గురించి మీ అంతరేంద్రియాలకు సంపూర్తిగా అవగాహన వుంటుంది. అంతర్ బోధ (intuition) ద్వారా, అంతర్ ప్రయాణం (inner journey) ద్వారా మీరు కాన్షియస్ మైండ్ (conscious mind) పరిధిలోకి తెచ్చుకోవచ్చు.


అంతర్ ప్రపంచాన్ని (అంతరంగ ప్రపంచం – innerself) ఇకనుండి సేత్ గ్రంథములలో నిర్దేశ ప్రయోగాత్మక చట్రం –2 గాను (frame work-

2), మరి అంతర్ ప్రపంచం నుండి వెలువడి వాస్తవరూపం చెందిన బాహ్య ప్రపంచాన్ని నిర్దేశ ప్రయోగాత్మక చట్రం – 1 గాను (frame work-1) పరిగణించడం జరుగుతుంది.


| | |
|---|---|
| అంతర్ ప్రపంచం (Inner world - inner psyche - Inner self) | Frame work -2<br>నిర్దేశ ప్రయోగాత్మక చట్రం–2 |
| బాహ్య ప్రపంచం (outer world) manifested world - visible world etc) | Frame work -1<br>నిర్దేశ ప్రయోగాత్మక చట్రం–1 |

- ✶ Frame work-2 నుండి Frame work -1 ఉద్భవిస్తుంది.
- ✶ Frame work -2 ఒక మహాసముద్రమయితే, Frame work -1 ఒక చిన్ని అల మాత్రమే.
- ✶ బాహ్య ప్రపంచంలోని భౌతిక సంఘటనల మూల కారణం (root cause) frame work - 2 లో వుంటే, వాటి వాస్తవరూపం (బాహ్య ప్రపంచంలో భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులుగా) కారణం (effect) అవుతుంది.

# మెదడు (Brain)




★ విద్యుదయస్కాంత తరంగాలు (మెదడు ద్వారా) వెలువడి నిరూపక బిందువల వ్యవస్థలో (శుద్ధ, ప్రధాన, ఉప నిరూపక బిందువులు – absolute co-ordinate points, main co-ordiante points and subordinate co-ordinate points) కణ స్వభావంను (particle nature) పొంది ఆ తర్వాత విశ్వశక్తితో (cosmic energy) సంయోగం చెంది భౌతిక పదార్థంగా (physical matter), భౌతిక వస్తువులుగా (physical objects), మరి భౌతిక సంఘటనలు (physical elements) గా వాస్తవరూపం (బాహ్య ప్రపంచంలో) చెందుతాయి.




★ విద్యుదయస్కాంత తరంగాలు (సంకల్పాల వల్ల ఉద్భవించి మెదడు (brain) నుండి వెలువడినవి.) కణ స్వభావం పొందిన తర్వాత జీవరసాయనిక శక్తి (bio-chemical energy) + విద్యుదయస్కాంత శక్తి (electro magnetic energy)+ విశ్వశక్తిని (cosmic energy) అదనంగా పొంది (మెదడు నుండి వెలువడే విద్యుదయస్కాంత తరంగాలకు) సంయోగం చెందడం సంభవిస్తుంది. పర్యవసానంగా జీవితానుభవాలు సృష్టింపబడతాయి.

★ **భూమితో సహా ఏలోకంలోనైనా ఆత్మకు (ఆయా లోకాలకు సంబంధించిన) భౌతిక + ఆధ్యాత్మిక + మానసిక + ఆత్మిక + భౌద్ధిక అనుభవాలు తప్పనిసరి; వీటిద్వారానే ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ జరిగేది!**

★ The visible world is created from the invisible world - అదృశ్య ప్రపంచం నుండి దృశ్యప్రపంచం ఉద్భవించుచున్నది.

(కాన్షియస్ మైండ్ (conscious mind), సబ్ కాన్షియస్ మైండ్, అహం (ego), ఇంటెలిజెన్స్ (intelligence), ఆత్మ శక్తి (energy of the soul) తదితర విషయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడం కోసం **మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం) చదువగలరు)**.

★ సబ్ కాన్షియస్‌మైండ్ లేదా సూపర్ కాన్షియస్‌మైండ్ (sub conscious mind or super conscious mind) అనేది అంతర్ ప్రపంచానికి సంబంధించినది. ఇది మహాసముద్రం (the ocean) అయితే, మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) మరి అహంకారం (ego) అనేవి నీటి బిందువుతో (water drop) పోల్చవచ్చు.

You are a vibrant, well intended species - physically attuned kind of consciousness, beautifully tailored by our own cosmic ingredients to live lives of productivity of spiritual and physical enjoyments, with each individual life incharge of its own fate and adding to the potentials of all other life as well.

భౌతిక పదార్థంతో ముడిపడిన చైతన్యశక్తిని మీ యొక్క జీవరసాయనిక శక్తి + విద్యుదయస్కాంతశక్తిని శృతి చేసి దేహాలను తీసుకుని ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందుతున్న దివ్య తేజస్సుతో ప్రకంపిస్తున్న దివ్యాత్మలు మీరు!

ఈ విశ్వంలోని (మీతో సహా) జీవాత్మలన్నీ విశ్వశక్తి ధాతువులతో నింపబడిన దేహాలను ధరించి (ఒక్కొక్క లోకంలో ఒక విధమైన భౌతిక ధాతువులుంటాయి) ఆధ్యాత్మిక + భౌతిక పరమైన అనుభవాలను పొందుతూ జ్ఞానవిస్తరణను కొనసాగిస్తున్నాయి. ఈ జీవితం ఉన్నదే జీవితానుభవాల సృష్టి కోసం! ఈ విశ్వం యొక్క మహాసృష్టిలో ప్రతి జీవాత్మా తన విధివ్రాతను తనే వ్రాసుకుంటున్నది; ఏ జీవాత్మ యొక్క స్వతంత్ర ఇచ్ఛను (free will)

ఒక మహా ఋషి (రుషి) లేదా మహా యోగి హరించివేయడం సంభవించదు. ప్రతి జీవాత్మ యొక్క చైతన్య పరిణామమూ, మరి ఈ ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ అన్ని జీవాత్మలకు పంచబడుతుంది. తద్వారా విశ్వ చైతన్య పరిణామం మరింత వృద్ధి చెందుతుంది.

పరిమిత ఇంటెలిజెన్స్ (limited intelligence) + అహంకారం (ego)ను అంటి పెట్టుకున్నంత కాలమూ ఆత్మ యొక్క అపరిమితమైన శక్తియుక్తులను మీ ఎరుకలోకి తెచ్చుకునే అవకాశమే లేదు. మీ ఆత్మశక్తిని దైనందిక జీవితంలోకి తీసుకురావడానికి ఆటంకపరుస్తున్నది కూడ ఈ కారణమే.

మీ శాస్త్రవేత్తలు లేదా మీ మతాలు చెప్పిన ఏవిధమైన భౌతిక నియమాలనూ ఆత్మశక్తికి + దానికి గల అపరిమితమైన సామర్థ్యాలకు ఆపాదించడానికి వీలులేదు. అనంతమైన శక్తిని లెక్కించడానికి లేదా ప్రామాణికతలు ఏర్పరచడానికి ఈ భౌతిక నియమాలు ఏమూలకు?

ఈ సృష్టిలోని కోటానుకోట్ల లోకాలలో భూమి అనేది (మీరు నివసిస్తున్న లోకం) ఒకానొక లోకం మాత్రమే. ఇది ఒక ప్రత్యేకమైన లోకం అనో, లేదా గొప్ప లోకం అనో మీరు గొప్పగా భావించవలసిన అవసరం లేదు. ఈ సృష్టిలో ప్రతి లోకమూ ప్రత్యేకమైనదే! ప్రతి లోకమూ గొప్పదే.

**ఈ ఆత్మ (అయిన మీరు) ఇప్పటికే కోట్లాది లోకాలలో జన్మ పరంపరలు కొనసాగిస్తూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని విస్తరించుకుంటూ – ప్రస్తుతం ఈ భూమి మీద జన్మ తీసుకోవడం జరిగింది. భూమి ఒక విడిది మాత్రమే! ఈ ఆత్మకు భూమి ఒక శాశ్వతమైన స్థావరం కాదు ఈ ఆత్మ (మీరు) ఒక అనంతకాలం ప్రయాణించే బాటసారి మాత్రమే!**

# 5. బ్రహ్మ స్వరూపం

- **Every physical manifestation that you know has its non-physical counterpart, in which it has always couched, from which it came, and to which it will return.**

**- SETH**

# 5. బ్రహ్మా స్వరూపం

**యద్వైతద్ బ్రహ్మే తీదం వా వతద్యోయ**

**బహిర్ధా పురుషా దాకాశో యోవైస బహిర్ధా పురుషాదాకాశః!**

**అయం వాసవయో   యమన్తః పురుష ఆకాశో**

**యోవై సో  న్తః పురుష ఆకాశః!**

**అయం వావస యోయ మన్తర్హృదయ ఆకాశ**

**స్తదేత త్పూర్ణ మప్రవర్తి పూర్ణా మప్రవర్తినీం శ్రియం లభతే య ఏవం వేద॥**

**తాత్పర్యం:** ఆ పరబ్రహ్మమే ఈ శరీరము చుట్టూ వ్యాపించియున్న ఆకాశముగానున్నది. బ్రహ్మరూపంలో నున్న ఆకాశం శరీరం లోపల కూడ వ్యాపించియున్నది. శరీరం లోపల వ్యాపించియున్న బ్రహ్మాకాశమే, హృదయంలో కూడ నివసించుచున్నది. ఈ బ్రహ్మం అంతటా నిండియున్నది. ఏ మార్పు లేకయున్నది. ఈ రీతిగా పరబ్రహ్మము నెవరు తెలిసికొనుచున్నారో, వారు అంతటా నిండియున్న మార్పు లేనియెట్టి, పరమ భాగ్యమును పొందుచున్నారు.

**ఛాందోగ్య ఉపనిషత్తు (3-12-7, 8, 9)**

God is more than the sum of all the probable systems of reality he has created, and yet he is within each one of these, without exception. He is, therefore, within each man and woman. He is also

within each spider, shadow, and frog, and this is what man does not like to admit.

ఈ మహా విశ్వంలోని సకల సంభావ్యతా వ్యవస్థలు గల అన్ని లోకాలలోని వాస్తవాలలోనూ, సమస్త సృష్టిలోనూ ఆ దైవం (బ్రహ్మం) నిండి వుంది. దైవం తన సృష్టిలోని అన్నింటియందూ నిండివున్నది. స్త్రీలోనూ, పురుషుడిలోనూ, గడ్డిపోచలోనూ, సాలెపురుగులోనూ, కప్పలోనూ, వెలుగులోనూ, చీకటిలోనూ, రాయిలోనూ, పర్వతంలోనూ... ఇలా సమస్తమూ దైవంతోనే (బ్రహ్మం) నిండివుంది.

ఈ సృష్టి సమస్తమూ బ్రహ్మమయమే! ఈ సృష్టిలో బ్రహ్మం (All That Is) అన్నింటా నిండి వుంది. మనిషి యొక్క అహం (ego) మాత్రం 'బ్రహ్మం అంతటా నిండివుంది' అనే సత్యాన్ని ఒప్పుకోదు.

సమస్త సంభావ్యతా లోకాలకంటే ఇంకా బ్రహ్మాండమైనదే ఆ బ్రహ్మపదార్థం! బ్రహ్మపదార్థం సర్వాంతర్యామి! బ్రహ్మపదార్థం సచ్చిదానంద స్వరూపం!

## సర్వం ఖల్విదం బ్రహ్మ!

బ్రహ్మపదార్థం యొక్క సమస్త ధర్మాలూ (కోట్లాది ధర్మాలు + కోట్లాది శక్తి సామర్థ్యాలు + అఖండమైన జ్ఞానం) మీ అంతర్ ప్రపంచంతో అనుసంధానింపబడి (connected) వున్నాయి. ఈ (మీ) దేహం మాంసపిండం (flesh)తో నిర్మింపబడి యున్నప్పటికీ, దేహంలోని ప్రతి పరమాణువు, అణువు, జీవకణమూ చైతన్య శకలాలతో (consciousness units = CUs) ఆవరింపబడివున్నాయి. ఈ CUs తో ఆవరింపబడినదే ఈ బ్రహ్మపదార్థం!

**మహా మూలచైతన్యం (All That Is) యొక్క శక్తిసామర్థ్యాలు అపరిమితమైనవి అయినపుడు, మీలోని అంతరంగ ప్రపంచంలో (inner**

**world) బ్రహ్మ పదార్థం (All That Is) కూడ అపరిమితమైన శక్తి గలదే!**

ఇంతకుముందే చెప్పినట్లు ప్రపంచమంతా వ్యాపించిన మహా మఱ్ఱి వృక్షంలోని ఒకానొక పిలకమొక్క అయిన మీరు ఒక ఆత్మశకలంగా ఈ దేహంతో ఈ భూమి మీద జన్మ తీసుకుని చైతన్య పరిణామం చెందుతున్నారు.

ఆత్మతో ఆవరింపబడిన ఈ దేహం ఆవల అనంతమైన బ్రహ్మపదార్థం అదృశ్యరూపంలో + దృశ్యరూపంలో వ్యాపించి వుంది. ఈ దేహంగా వున్న మీరు ఉన్నతోన్నతమైన మహామూలచైతన్యం (All That Is = బ్రహ్మపదార్థం) నుండి అపరిమితమైన శక్తి సామర్థ్యాలను మీ దైనందిక జీవితంలోకి (daily life) తీసుకువచ్చి ఆధ్యాత్మిక పురోగతిని చెందవచ్చు.

అనంతమైన సూర్యతేజస్సుతో ఆ బ్రహ్మపదార్థంను పోల్చినపుడు మీ దేహంలోని ఆత్మను (దేహం లోపలా మరి వెలుపలా ఈ ఆత్మ శకలం వ్యాపించి వుంది.) సూర్యకాంతిలోని ఒక కిరణంతో (a light ray from the sun) పోల్చవచ్చు.

**అనంతమైన సూర్యకిరణాలలో ఒకానొక సూర్యకిరణం మీ ఆత్మ!** ఆ సూర్యుడిలో ఏ ధర్మాలయితే ఇమిడివున్నాయో అవే ధర్మాలు ఒకానొక సూర్యకిరణంలోనూ ఇమిడివున్నాయి.

భూమి + జీవజాతులు అన్నీ కలిపి ఒకేమాదిరి చైతన్య పరిణామం (evolution of consciousness) చెందుతున్నాయి. అయినప్పటికీ ప్రతి జీవాత్మ యొక్క (మనిషితో సహా) చైతన్య పరిణామమూ చాల విశిష్టమైనది మరి ప్రత్యేకమైనదిగా వుంటూ – ఒక దాని (ఒక ఆత్మశకలం) చైతన్య పరిణామం మిగతా అన్ని జీవజాతుల చైతన్య పరిణామాలను ప్రభావితం చేస్తుంది.

కీటక జాతులు ఒక ప్రత్యేక పద్ధతిలోనూ, పక్షిజాతులు మరొక ప్రత్యేక పద్ధతిలోనూ, వృక్షజాతులు ఇంకొక ప్రత్యేక పద్ధతిలోనూ, క్రిమిజాతులు ఇంకొక ప్రత్యేక పద్ధతిలోనూ, జలచర జాతులు (చేపలు మొ॥) ఇంకొక ప్రత్యేక పద్ధతిలోను, మరి మానవజాతి మరొక ప్రత్యేక పద్ధతిలోను ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందుతూ భూమి + అన్ని జీవజాతుల చైతన్య పరిణామాన్ని ఏకకాలంలో వృద్ధి చెందించడం జరుగుతుంది.

ఈ అన్ని జీవజాతులు దేనికి దానికి ప్రత్యేకంగా వుంటూ ఒకానొక చైతన్యశక్తి స్థాయిలోగల ఫ్రీక్వెన్సీ (at a certain frequency of the consciousness level) వద్ద ఒకానొక ఉన్నతలోకంలో (ఎక్కువ చైతన్యశక్తి స్థాయిగల లోకంలో) సమాన స్థాయి గల (equal status) జన్మలు తీసుకుని జీవిత ప్రవాహాన్ని కొనసాగిస్తాయి.

భూమి మీద భౌతిక పదార్థంతో (physical matter) ముడిపడిన జీవితానుభవాలను స్వీకరించి ఆధ్యాత్మిక పాఠాలను నేర్చుకోవడం ఒక మార్గంగా మానవజాతి + ఇతర (భూ + జల) జీవజాతులు ఎంచుకోవడం జరుగుతుంది. ఈ ఆధ్యాత్మిక పాఠాలను నేర్చుకోవడానికి ఇదొక్కటే మార్గం కాదు. ఇంకా అనేకానేక లోకాలలో అపరిమితమైన మార్గాలున్నాయి.

భూమి మీద భౌతిక పదార్థంతో ముడిపడిన జీవితానుభవాలతో కూడిన పద్ధతి మీదయితే (మానవుడు + ఇతర జీవజాతులు), వివిధ లోకాలలో గల జీవజాతులకు వివిధ రకాలయిన పద్ధతులు, వివిధ వైవిధ్యాలతో కూడిన జీవితానుభవాలు (వారికి) వుంటాయి.

భూమి మీద పాంచ భౌతిక ధాతువులతో 'అన్నం' ఉద్భవిస్తే, వేరే లోకాలలో ఇందుకు భిన్నంగా అక్కడ (ఆ లోకాలలో) లభించే భౌతిక ధాతువులకు అనుగుణంగా 'అన్నం' ఉద్భవిస్తుంటుంది. ఆయా లోక పరిస్థితులు + అక్కడ ఉండే చైతన్య శక్తి స్థాయిలకు అనుగుణంగా 'అన్నం' అనేది ఉద్భవిస్తుంది.

**ఉదాహరణకు** : మీ భూమి మీద ఒకానొక నాగరికతలో మానవులు (కొన్ని లక్షల సంవత్సరాల క్రితం) సముద్రాలపైన పంటలు పండించేవారు. నేలపై గాకుండా నీటిపై పంటలు పండించడం మీ ఇంటెలిజెన్స్ పరిధికి ఆశ్చర్యకరంగా వుండవచ్చు. కాని ఆ నాగరికతలో అలా జరిగేది.

మీ ఇతిహాసాలలో చెప్పబడినట్లు పాము (snake) వలె ప్రాకే మనుషులు కొన్ని నాగరికతల్లో వుండేవారు; పక్షిలాగ ఎగిరే మనుషులు కొన్ని నాగరికతల్లో వుండేవారు, చేపదేహం + మనిషి తల, మనిషి దేహం + జంతువు తల, జంతువు దేహం + మనిషి తల... ఇలా అనేక రకాల సంయోగాలతో (combinations) కూడిన మనుషులు కూడ వుండేవారు. ఆ నాగరితల్లోనూ ప్రస్తుతం మీ సైన్సు + టెక్నాలజీ కంటే ఎన్నో రెట్లు (వేల రెట్లు, లక్షల రెట్లు) మెరుగైన సైన్సు + టెక్నాలజీ వుండేది.

భూమి మీద వాస్తవం (reality) ఒక మాదిరిగాను, మరోలోకంలోని వాస్తవం మరో మాదిరిగాను... ఇలా వివిధ లోకాలలో విభిన్న రీతులలో వాస్తవాలు (realities) వుంటాయి. ఈ మహా విశ్వసృష్టిలో కోట్లాది లోకాలలో కోట్లాది వాస్తవాలు వుండి, వాటితో ఈ ఆత్మకు గల లక్షలాది... కోట్లాది దేహాలతో ఆ వాస్తవాలను ఏకకాలంలో ఆస్వాదిస్తుంటుంది.

ఈ ఆత్మ బహుముఖ తలాల్లో (multi dimensional planes) విస్తరించి వుంది; లక్షలాది... కోట్లాది దేహాలను కలిగివుంది. ఆ కోట్లాది దేహాలలోని ఆత్మయొక్క ఒకానొక శకలం మీరు ఈ దేహంతో ఉన్నారు. ఈ ఆత్మ కోట్లాది లోకాలలోని కోట్లాది దేహాలతో కోట్లాది విభిన్న భౌతిక వాస్తవాలను (various physical realities) ఏకకాలంలో పొందుతున్నది.

**సర్వం ఖల్విదం బ్రహ్మ - ఈ విశ్వం సమస్తమూ బ్రహ్మమయమే!**

కోట్లాది లోకాలలోని భౌతిక వాస్తవాలన్నీ, భూమి మీద జన్మ తీసుకున్న మీ పరంగా, సంభావ్యతా వాస్తవాలు (probable realities) గా

పరిగణింపబడతాయి. మీ అంతరంగంలోని కమ్యూనికేషన్ వ్యవస్థ (communication system of the inner world) ద్వారా ఆ కోట్లాది భౌతిక వ్యవస్థల్లోని సమాచారాన్ని (information) + జ్ఞానాన్ని (knowledge) మీరు ఏక కాలంలోనే సముపార్జించుకోవచ్చు. **అంతరంగ ప్రపంచంలో ఇలాంటి అవకాశాలు అపరిమితంగా (unlimited) వుంటున్నప్పుడు మీ మత ఛాందసులు (religious fanatics) నిర్వచించే 'కర్మ సిద్ధాంతం' (the law of karma) ఒట్టి మిథ్య!**

ఒక్క మీ సౌరవ్యవస్థలోనే (solar system) సూర్యుడు + తొమ్మిది (గ్రహాలు + వాటి ఉపగ్రహాలు మాత్రమే కాకుండా) కోట్లాది లోకాలు దృశ్యరూపంలోనూ (visible form) మరి అదృశ్యరూపంలోనూ (invisible form) వున్నాయి. ఈ ఒక్క సౌరవ్యవస్థలోనే కోట్లాది సంభావ్యతా వాస్తవాలు [millions (crores) of probable realities] ఉంటున్నపుడు, ఈ విశ్వంలో గల కోట్లాది గెలాక్సీలలో (galaxies) ఇంకెన్ని కోట్లాది సంభావ్యతా వాస్తవాలు ఉంటాయో మీ ఇంటెలిజెన్స్‌కు (intelligence) అందుతుందా?

ఇలా కోట్లాది, కోట్లాది సంభావ్యతా వాస్తవాలు ఉంటున్నపుడు, మరి ఆ వాస్తవాల నుండి సమాచారాన్ని (information) + జ్ఞానాన్ని (knowledge) మీ అంతరేంద్రియాల ద్వారా (inner senses) పొందగలిగే అవకాశాలు పుష్కలంగా వుంటున్నపుడు 'కర్మ సిద్ధాంతం' (మీ మతాలు నిర్వచించే) అనేది ఒట్టి భ్రమ! ఒట్టి భ్రాంతి!

ఈ అధ్యాయంలో **నేను (సేత్)** భూమి + సౌరవ్యవస్థలోని లోకాలు + వాటిలోని సంభావ్యతా వాస్తవాల గురించి ప్రధానంగా ప్రస్తావిస్తున్నాను. ఈ ఆధ్యాత్మిక విషయాలే సమస్త చరాచర సృష్టికీ వర్తిస్తాయి; ఈ విశ్వంలోని అన్ని లోకాలకూ వర్తిస్తాయి.

ఆధ్యాత్మికంగా మీరు పొందే కాసింత జ్ఞాన వృద్ధి (ఒక కుదుపు) విశ్వంలోని సమస్త లోకాల్లోని సకల చరాచర సృష్టికీ (సమస్త జీవజాతులకూ) అందజేయబడుతుంది. మీరు ఆధ్యాత్మికంగా ఇచ్చే ఈ చిన్ని కుదుపు (a small jerk) విశ్వంలోని కోట్లాది లోకాలూ + వాటిలోని జీవాత్మలనూ కుదిపేస్తుంది.

అంటే మీరిచ్చే కుదుపు, లక్షల రెట్లై... కోట్ల రెట్లై, కోటాను కోట్ల రెట్లై... ఈ విశ్వాన్ని కుదిపేస్తుంది. ఇపుడు తెలిసిందా, మీరెంతటి బ్రహ్మాండమైన శక్తిమంతులో!

**మీరు మహాశక్తి సంపన్నులు! మీరే బ్రహ్మపదార్థం! మీరే బ్రహ్మస్వరూపం!**

## అహం బ్రహ్మాస్మి। తత్వమసి।

విశ్వంలోని సమస్త లోకాలలోనూ విస్తరించి వుంటున్న ఈ మల్టి డైమన్షనల్ ఆత్మ, తన యొక్క కోట్లాది అంశాత్మల్లోని సమాచారాన్ని + జ్ఞానాన్ని + ఆధ్యాత్మిక శక్తిని అన్నింటికీ (అన్ని దేహాల్లోని ఆత్మలకు) వాటి అంతర్ ప్రపంచాలకు కాన్షియస్‌నెస్ ఇంటర్‌నెట్ (consciousness internet) ద్వారా చెరవేస్తుంది.


❋ ❋ ❋

By means of the Brain the functions of the Soul and intellect are connected with the physical body in this three dimensional world. The conscious belief about yourself form your own self-image and define your concepts what is possible and not possible for you.

త్రీ డైమన్షనల్ తలంగల (three dimensional world) ఈ భూమి మీద ఆత్మశక్తి యొక్క కార్యకలాపాలన్నీ, మరి ఇంటెలిజెన్స్ ద్వారా

ఏర్పరచుకునే సంకల్పాలు / లక్ష్యాలు భౌతిక ప్రపంచంలో వాస్తవరూపం చెందడంలోనూ ఈ మెదడు అంతర్ ప్రపంచానికి మరి బాహ్య జీవితానికి మధ్య వారధిగా పనిచేస్తుంటుంది.

అంతరంగ ప్రపంచం + ఇంటెలిజెన్స్‌కు, మరి భౌతిక దేహానికి (physical body) మధ్య కూడ వారధిగా పనిచేస్తుంటుంది.




మీ దేహం పట్ల + మీ ఆరోగ్యం పట్ల + మీ జీవితం పట్ల ఎరుకతో ఏర్పరచుకున్న (మీ) నమ్మకాలు – మీ దేహాన్ని + దేహ ఆరోగ్యవ్యవస్థను + జీవిత సంఘటనలను వాస్తవరూపం చెందించడం జరుగుతుంది. ఎరుకతో కూడిన (మీ) నమ్మకాలతో ఫలానా కార్యాలు సాధ్యం మరి ఫలానా కార్యాలు అసాధ్యం అని ముందుగానే మీరు నిర్ణయించడం వల్ల ఆ నమ్మకాలకు అనుగుణంగానే జీవిత సంఘటనలు వాస్తవరూపం చెందుతాయి.

ఉదాహరణ : క్యాన్సరు (cancer) వ్యాధి – ఎటువంటి దశలో (any stage) వున్నా సరే నయమవుతుందని మీరు పరిపూర్ణంగా ఎరుకతో కూడిన నమ్మకంతో వున్నట్లయితే, ఆ వ్యాధి తప్పనిసరిగా నయమవుతుంది. మీ వైద్యులు + వైద్యశాస్త్రం పసిగట్టలేని రీతిలో ఆ వ్యాధి నయమవుతుంది. మీ దేహం అందుకనుగుణంగా ఎంజైములను + ఇతర జీవరసాయనాలను విడుదల చేసి ఆ వ్యాధిని నయం చేసుకోవడం జరుగుతుంది. ఇదేవిధంగా దేహానికి సంక్రమించిన ఏ వ్యాధినైనా నయం చేయడం జరుగుతుంది.

(లేదా) వైద్యులు నిర్ధారించారు గనుక ఇక ఈ వ్యాధి నయం కావడం అసాధ్యం, ఇక మరణం తథ్యం అని ప్రగాఢంగా విశ్వసిస్తున్నట్లయితే, అందుకనుగుణంగానే (మీ) దేహం ప్రతిస్పందిస్తుంది. ఆ నమ్మకాల పర్యవసానంగా మరణాన్ని పొందడం జరుగుతుంది.

## As he thinketh in his heart, So is he – ఏది ఆలోచిస్తారో దానినే పొందుతారు.

✶ ఆరోగ్యం పట్ల మీరు ఎలాంటి నమ్మకాలను కలిగివుంటారో అలాంటి ఆరోగ్యాన్ని మాత్రమే పొందుతారు.

✶ జీవితానుభవాల పట్ల ఎలాంటి నమ్మకాలను కలిగి వుంటారో అలాంటి అనుభవాలనే పొందుతారు.

You are at the center of your world, because for you your world begins with that point of intersection where soul and consciousness meet.

మీరు సృష్టించుకునే ప్రపంచానికి మీరే కేంద్ర బిందువు. ఆత్మ ఈ భౌతిక ప్రపంచంలో (physical world) జీవితానుభవాలను పొందటానికి మరి చైతన్యశక్తిని అందుకోసం వినియోగించడానికి మధ్య పరిచ్ఛేధక బిందువును సృష్టించేది మీ సంకల్ప శక్తే!

మీ సంకల్పశక్తి (power of intent) ఆత్మకు మరి చైతన్యశక్తికి మధ్య పరిచ్ఛేధక బిందువుగా పనిచేస్తుంది. ఈ చైతన్యశక్తి (ఆత్మనుండి) భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులుగా (=జీవితానుభవాలుగా) రూపాంతరం చెంది వాస్తవరూపం చెందటానికి సిద్ధంగా ఉంటుంది. అందుకోసం ఒక ప్రక్రియ (process) కావాలి. ఆ ప్రక్రియను కలుగజేసేదే ఈ సంకల్పశక్తి.

No one is at the mercy of another's beliefs. Each individual knows his challenges and overall programs and time of his death.

ఎవరి ప్రపంచాన్ని వారే సృష్టించుకుంటున్నారు. ఇతరుల నమ్మకాల దయవల్ల ఈ భూమిపై (మరోలోకంలోగాని) ఎవరూ జీవించడం లేదు. ఎవరి వాస్తవానికి వారే బాధ్యత వహించవలసి వుంది. ఈ లోకంలో గాని, మరోలోకంలో గాని ఎవరిని వారే ఉద్ధరించుకోవలసి వుంది.

ఈ భూమిపై జన్మ తీసుకొనే ప్రతి మనిషీ తన సవాళ్ళను, జీవితంలో అమలు పర్చాలనుకునే కార్యాచరణలను తానే ఎంచుకోవడం మరి మరణించడం కూడా తన ఇష్టానుసారమే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

జన్మతీసుకోవడం, జీవితానుభవాలను సృష్టించుకోవడం, ఆధ్యాత్మిక చైతన్య పరిణామానికి మార్గాలను ఎంచుకోవడం, మరణంను ఎంచుకోవడం, మరి భూమి + తత్సమాన (సమాంతర లోకాలు + ప్రత్యామ్నాయ లోకాలు) + సంభావ్యతాలోకాలు) లోకాలలో జన్మలు ఎంచుకోవడం... అన్నింటినీ ప్రతి ఆత్మ తనకు తానే ఎంచుకోవడం జరుగుతుంది.

## అభ్యాసం (Exercise)

1. సుఖాసనంలో హాయిగా (కుర్చీలో గాని, నేలపైగాని, గోడకు ఆనుకుని గాని) కూర్చోండి. చేతులు రెండూ కలపండి. 2 లేదా 3 ని॥లు దీర్ఘంగా శ్వాస విశ్వాసలు తీసుకోండి. ప్రశాంతతతో రిలాక్సు అవండి.
2. ఆరోగ్య సమస్య నుండి బయట పడటం / ఒక నిర్దిష్ట సామర్థ్యాన్ని వృద్ధి చెందించుకోవడం (నాయకత్వ లక్షణాలు మొ॥) కావలసిన సంపదను పొందడం / ఏ ఇతర భౌతిక లక్ష్యం అయినా సరే ఎంచుకొని దానిని ఇప్పటికే పొందివుంటున్నట్లు కలలు కనండి.

3. రంగు, రుచి, వాసన, స్పర్శ, శబ్దంతో సహా అన్ని పంచేంద్రియాల భావనలను ఈ ఊహాశక్తిలో కలపండి.

4. ఊహాశక్తి + ఎమోషన్స్ + ఫీలింగ్స్ + అంతరంగ ప్రపంచంపై ప్రగాఢమైన విశ్వాసం + తర్కించే మనస్సు లేకపోవడం (no logic mind) లను మీ కలలో చొప్పించండి.

5. మీకు కావలసిన శక్తి సామర్థ్యాలను పూర్ణాత్మ (higher self or overself) నుండి, మరి ఇతర అంశాత్మల నుండి మీ అంతరేంద్రియాల ద్వారా (మీ అంతరంగం ద్వారా) పొందుతున్నట్లు కలలు కనండి.

6. ఆత్మశక్తి అనంతమైనదని, అపరిమితమైనదని మరి అసాధ్యమంటూ ఏదీ ఉండదని ప్రగాఢంగా విశ్వసించండి.

7. ఈ సాధనను, 10 ని॥ల నుండి 20ని॥తోపాటు, రోజూ ఒకసారి కొనసాగించండి.

ఈ అభ్యాసం చాలా సరళమైనది మరి సులభమైనది. మీ ఇంటెలిజెన్స్‌ను గాని, మీ లాజిక్ మైండ్ (logic mind.) గాని, మరేవిధమైన విశ్లేషణలు గాని వుండరాదు. మీ అంతరంగ ప్రపంచాన్ని ప్రగాఢంగా పరిపూర్ణంగా విశ్వసించండి.

ఫలితం ఎప్పుడెపుడు వస్తుందా? అని ఆతృతతో, ఆందోళనతో ఎదురుచూడకండి. మీ అంతరంగ ప్రపంచం తనకు గల అపరిమితమైన సంభావ్యతల నుండి (probabilities) ఏదో ఒక రూపంలో మీ లక్ష్యాన్ని / సంకల్పాన్ని వాస్తవరూపం చెందించడానికి ఉద్యుక్తమవుతుంది.

మనస్పూర్తిగా, స్పష్టంగా, నిర్థిష్టంగా మీరు ఏది సంకల్పిస్తున్నారో లేదా లక్ష్యంగా ఎంచుకొంటున్నారో మీకు తెలిసివుండాలి.

లక్ష్యాలు / సంకల్పాలు / ఆకాంక్షలు/ వాంఛలు / భయాలు / ఆందోళనలు / సందేహాలు అనేవి నిర్దేశ ప్రయోగాత్మక చట్రం –1 (frame

work-1) లోనికి ఉద్భవించడం జరుగుతుంది.

వాటి యొక్క వాస్తవరూపం (manifestation) మరి సృష్టి (creation) నిర్దేశ ప్రయోగాత్మక చట్రం-2 (frame work-2) నుండి ఉద్భవించడం జరుగుతుంది.

ఈ విశ్వంలో దృశ్య ప్రపంచం (visible world) ఒక శాతం (1%) అయితే, అదృశ్య ప్రపంచం అనేది కొన్ని కోట్ల కోట్ల శాతం ఆవరించి వుంది.

**కనుక మీ పరిమిత ఇంటెలిజెన్స్‌ను (limited intelligence) +అహంకారం (ego)ను అక్ష్యాల సాధనలో ఉపయోగించరాదు. సంపూర్ణ అధికారాన్ని అంతర్ ప్రపంచానికి అప్పజెప్పండి.**

**Life is sacred - all life - again all life seeks value fulfilment, not simply physical survival.**

ప్రాణశక్తిని తీసుకొని జన్మలు తీసుకొంటున్న సమస్త జీవరాశులూ పరమ పవిత్రమైనవే. కేవలం భౌతిక జీవితాన్ని తీసుకొని బ్రతకటం కోసమే ఈ సమస్త జీవ జాతులూ  ఇక్కడ జన్మలు తీసుకోవడం లేదు.. అర్థం పరమార్థం కోసమే జీవాత్మలు జన్మలు తీసుకుంటున్నాయి. ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకోవడం కోసమే జన్మలు తీసుకుంటున్నాయి. చైతన్య పరిణామం చెందడం కోసమే జన్మలు తీసుకుంటున్నాయి. అంతరంగ ప్రపంచంలోని బ్రహ్మస్వరూపాన్ని ఎరుకలోనికి (awareness) తెచ్చుకోవడం కోసమే జన్మలు తీసుకుంటున్నాయి. తన ఆత్మశక్తిని భౌతిక తలంపై ప్రకటితం చేసి తద్వారా సృష్టిని కలుగజేసి జీవిత మాధుర్యాన్ని అస్వాదిస్తూ చైతన్య పరిణామం చెందడం కోసమే జన్మలు తీసుకుంటున్నాయి.

ఈ భౌతిక తలంలో (భూమిపై) తన సంకల్పాలు, వాంఛలు, ఆకాంక్షల ద్వారా భౌతిక సంఘటనలను సృష్టిస్తూ వాటిని జీవితానుభవాలుగా

ఎదుర్కొని ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకోవడానికే ఈ జీవాత్మలు జన్మలు తీసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే అనేక సార్లు నేను (సేత్) వివరించడం జరిగింది.

చైతన్య పరిణామాన్ని (evolution of consciousness)+ జ్ఞాన విస్తరణను + ఆత్మశక్తి పట్ల ఎరుకతను వేగవంతం చేయడానికి ప్రతి మానవుడూ కర్మలను ఆచరించవలసిన ఆవశ్యకత వుంది. కర్మలను ఆచరించకుండా ఆధ్యాత్మిక వృద్ధిలో వేగం వుండదు. కర్మలను ఆచరించడానికి సంకల్పాలు / లక్ష్యాలు ఆత్యంతావశ్యకం!

అంతర్‌బోధ, అంతర్‌వాణి నుండి మీరు గైడెన్స్‌ను (guidance) పొంది ఆచరించే కర్మలన్నీ మీకు ఆనందాన్ని సంప్రాప్తింపజేస్తాయి. అంతరంగం నుండి పొందే సందేశాల అనుసారంగా కర్మలను ఆచరిస్తే జీవితంలో దుఃఖం అనేది వుండదు.

దుఃఖం, విషాదం, దుర్భరపరిస్థితులు ఎప్పుడు ఎదురౌతాయో తెలుసా? మీరు మనస్సు పరిధిలో + అహంకారం పరిధిలో ఎంచుకునే కర్మల వల్ల మీ జీవితంలో అనర్థాలు సంభవిస్తాయి. వీటి పర్యవసానంగా దుఃఖం, విషాదం మరియు దుర్భర పరిస్థితులు ఎదురవుతాయి.

**మీరు ఎల్లప్పుడూ కర్మలను ఆచరిస్తూనే వుండాలి. ఈ సృష్టిలో ప్రతి జీవాత్మా కర్మలను ఆచరిస్తూనే వుంటుంది. ప్రతి జీవాత్మా ఎల్లప్పుడూ కర్మిష్టిగానే వుండాలి. ఇది సృష్టి నియమం.**

కర్మల ఆచరణ నిత్య జాగ్రత్తతో కూడినదై వుండాలి. అంతర్ బోధ, అంతర్ ప్రయాణం, అంతర్ వాణి మొ॥ వాటి ద్వారా పొందే గైడెన్స్‌తో మీరు కర్మలను ఆచరిస్తున్నట్లయితే, ఆ కర్మల ఫలితం మీ ఆధ్యాత్మిక పురోగతికి మరి విశ్వకళ్యాణానికి ఎంతో ఉపయోగకరంగా వుంటుంది.

నిత్య జాగ్రత్త అనేది ఆధ్యాత్మికశక్తి సమృద్ధిగా వుంటున్నప్పుడు

అలవడుతుంది. ఆధ్యాత్మిక జ్ఞానం విస్తరించే కొలది నిత్య జాగ్రత్త స్థితి అనేది వృద్ధి చెందుతూ వుంటుంది.

ఈ సృష్టిలో ప్రతి జీవాత్మ కూడా కర్మలను ఆచరిస్తూ జీవచైతన్య పరిణామం + ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందుతూ వుంటుంది.

ఒక గడ్డిపోచను, ఒక చీమను, ఒక సాలెపురుగును, ఒక పిల్లిని.. ఇలా ఈ భూమిపై గల జీవాత్మలను నిశితంగా గమనించండి. అవి నిరంతరమూ కర్మల ఆచరణలో వుంటున్నాయి. అవి కర్మ ఫలితాన్ని ఎప్పుడూ ఆశించడం లేదు. మరి మీరు (మానవులు) కర్మ ఫలితంను ఎందుకు ఆశిస్తారు? ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ కోసం కర్మలను ఆచరించండి. జ్ఞాన విస్తరణ అనేది వేగవంతమైనప్పుడు మీ జీవితంలో పొందవలసిన వాటిని చాలా అప్రయత్నపూర్వకంగా, ప్రయాసలేకుండా, చాలా ఆటోమాటిక్‌గా పొందుతారు.

**చేయవలసినవి చేస్తే పొందవలసినవి చాలా ఆటోమాటిక్‌గా పొందుతాం.**

ఆనారోగ్యాన్ని, దుఃఖాన్ని, విషాదాన్ని, దుర్భర పరిస్థితులను, అవమానాన్ని, పేదరికాన్ని మొ॥ సృష్టిస్తున్నది మీరే! మరి మీ దృక్పథాన్ని (thinking pattern) పాజిటివ్‌గా (positive) మళ్ళించడం ద్వారా ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని, ఆహ్లాదకరమైన పరిస్థితులను, గౌరవాన్ని, సంపదను మొ॥ సృష్టించుకోగల సామర్థ్యాలు కూడా మీలో ఉన్నాయి.

**అనారోగ్యం యొక్క సృష్టికర్త మీరే అయినప్పుడు ఆరోగ్యం సృష్టికర్త కూడా మీరే!**

మరింత జ్ఞానం కోసం, మరింత ఆధ్యాత్మిక శక్తికోసం, మరింత చైతన్య పరిణామం కోసం, మరింత ప్రావీణ్యం కోసం, మరింత బుద్ధి వికాసం కోసం, మరింత ఆత్మశక్తి ఎరుకత కోసం, మరింత దైవశక్తి ఎరుకత

కోసం, మరింత ఆనందం కోసం, మరింత జీవశక్తి చైతన్యం కోసం, మీరు కర్మలను ఆచరించి తీరాలి.

కర్మల ఆచరణే తప్ప ఫలితాన్ని ఆశించకుండా ముందుకు నడవండి. మీ జన్మ యొక్క ఏకైక లక్ష్యం జ్ఞాన విస్తరణ. ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ ద్వారానే ఈ జీవితం యొక్క అర్థం, పరమార్థం తెలుస్తాయి.

ఇక్కడొక అభ్యాసంను సాధన చేయండి.

## అభ్యాసం (Exercise) (సంకల్పశక్తి కోసం)

1. సుఖాసనంలో హాయిగా కూర్చోండి. రెండు చేతులూ కలిపి కళ్ళుమూసుకొని ఉచ్ఛ్వాస నిశ్వాసలను దీర్ఘంగా నెమ్మదిగా 3 లేక 4ని॥లు తీసుకోండి.
2. సహస్రార నుండి (తల పైభాగం నుండి) కాంతి కిరణాలు లేదా బంగారు వర్ణంగల కాంతి(golden light.) మీ దేహంలోని అన్ని భాగాలకు ప్రసారం అవుతున్నట్లు ఊహించుకోండి.
3. బంగారు వర్ణంగల కాంతి (లేదా కాంతి కిరణాలు) మీ తలలో అన్ని భాగాలూ ఆవరించి శక్తివంతం చేస్తున్నట్లు ఊహించుకోండి. తర్వాత మెడ, గొంతు కండరాలకు వ్యాపించినట్లుగాను, ఆ తర్వాత రెండు చేతుల్లోనికి ప్రసారం అయినట్లుగాను, ఆ తర్వాత ఛాతీ భాగంలోనికి ఆవరించినట్లుగాను, ఆ తర్వాత ఉదరభాగం (stomach) ఆవరించినట్లుగాను, ఆ తర్వాత పొత్తికడుపు, ఆ తర్వాత కాళ్ళ కండరాలు, మోకాళ్ళు, పాదాల వరకు ఆవరించినట్లుగా మెల్ల మెల్లగా ప్రసారమయినట్లుగా ఊహించుకోండి.

శరీరం మొత్తము ఈ కాంతియే ఆవరించి ఉంటున్నట్లుగా ఊహించుకోండి. శరీరం మొత్తం రిలాక్సవుతున్నట్లుగా భావన చెందండి.

4. దేహం మొత్తం దివ్యతేజస్సుతో దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నట్లుగా భావన చెందండి.
5. చైతన్య శక్తి (consciousness), ప్రేమ(Love), ఆనందం (Joy), విద్యుదయస్కాంత శక్తి (electromagnetic energy) మరి జీవరసాయన శక్తి (electro chemical energy) మీలో అనేక రెట్లు – ఈ కాంతివలన – వృద్ధి చెందుతున్నట్లుగా భావన చేయండి.
6. దీని వల్ల మీ అంతర్ప్రపంచం నుండి ఎంతో స్పష్టతతో, నిర్ధిష్టతతో సమాధానాలు పొందగల స్థితి వస్తుంది. గరిష్ట శక్తిస్థాయి (high energy level) వుంటున్నట్లు కలలు కనండి, భావన చెందండి.
7. ఈ గరిష్ట శక్తి స్థాయిలో జీవితంలో భౌతికంగా + ఆధ్యాత్మికంగా + మానసికంగా + బౌద్ధికంగా + ఆత్మికంగా అత్యున్నతమైన ఐడియాలు (ideas), సంకల్పాలు, ఆలోచనలు వెలువడుతాయోమో ఎదురుచూస్తూ. అలా కూర్చోండి.
8. తప్పనిసరిగా ఐడియాలు, సంకల్పాలు, ఆలోచనలు, మీ అంతరంగం నుండి వెలువడతాయి. వాటిని అంతర్వాణి నుండి వెలువడిన సందేశాలుగా స్వీకరించండి. ఈ సందేశాల వల్ల మీ జీవితంలో ఎదురయ్యే అనుభవాలు ఎంతో నిర్మాణాత్మకంగా ఉండగలవు.
9. ఈ అభాస్యాన్ని రోజూ 15ని॥ నుడి 20ని॥ వరకు (మాత్రమే) సాధన చేయండి.

మీ అంతరంగం నుండి వెలువడే సందేశాలు జీవిత వికాసాన్ని పెంపొందించేవిగాను, జీవిత మాధుర్యాన్ని అస్వాదింపజేసేవిగాను వుంటాయి. అవి మీకు దుర్భర పరిస్థితులను సృష్టించవు.

## యద్భావం తద్భవతి...

**మీ భావాలు ఎలా వుంటాయో, అలాగే మీ జీవిత గతి వుంటుంది.**

**మీరు దేనిని నమ్ముతారో అదే జరుగుతుంది.**

**మీరు దేనిని విశ్వసిస్తారో అదే మీరవుతారు.**

**మీరు నమ్మినదే మీ జీవితానుభవంగా ఎదురవుతుంది.**

**మీ జీవితానుభవాల సృష్టికర్త మీరే!**

# 5. బ్రహ్మ స్వరూపం
# Part - 2

- **Every situation in your life is a learning experience created by your soul to teach you how to gain more joy, love, and power.**
- **The self has no limitations.**

# 6. బ్రహ్మ స్వరూపం - 2

కాలం – దూరం (time - distance) పట్ల మీరు ఏర్పరుచుకున్న ప్రామాణికతలను (standards.) లేదా భౌతిక ప్రపంచానికి మీరు ఆపాదించిన నియమాలను ఆత్మకు ఆపాదించడం అసాధ్యం. ఆత్మకు సంబంధించిన నియమాలన్నీ మనోశక్తికి సంబంధించినవి. అంతర్ ప్రయాణం ద్వారా మాత్రమే వాటిని తెలుసుకునే వీలుంది.

అనేకానేక లోకాలలో (లక్షలాది లోకాలలో) గల శాస్త్రాలను, కళలను, జ్ఞానాన్ని పొందటానికి ఆయా లోకాలలో గల భౌతిక ధాతువులతో (physical elements) కూడిన లక్షలాది (...కోట్లాది) దేహాలను వివిధ రూపాలలో వివిధ ఆకారాలలో ఈ ఆత్మ తీసుకొని చైతన్య పరిణామం చెందుతుంటుంది.

ఆయా లోకాలలోని చైతన్య శక్తి + భౌతిక ధాతువులకు అనుగుణంగా గల దేహాలను ఈ ఆత్మ తీసుకుంటుంది. ఈ ఆత్మ ప్రస్తుతం కలిగివుంటున్న లక్షలాది (...కోట్లాది) దేహాలలో ఒకానొక దేహాన్ని ఈ భూమి మీద మీరు కలిగి వుంటున్నారు.

ప్రస్తుత వర్తమానంలో ఈ దేహంలో వుంటున్న మీరు ఆలోచనా తరంగాలను వెలువరించినప్పుడు అవి వాటి ఫ్రీక్వెన్సి స్థాయి గల లోకాన్ని చేరి వాస్తవ రూపం చెందుతుంటాయి. మీ నుండి వెలువడిన ఆలోచనా తరంగాలు భూమి మీద గాని, లేదా మరో లోకంలో గాని చేరి (అక్కడ) వాస్తవ రూపం చెందుతుంటాయి.

భూమి చైతన్యశక్తి స్థాయిలో వున్న ఆలోచనా తరంగాలు ఇక్కడే భౌతిక సంఘటనలుగా వాస్తవ రూపం చెందుతాయి. మిగతావి ఇతర లోకాలలో, ఇతర ఫ్రీక్వెన్సీలు గల లోకాలలో వాస్తవరూపం చెందుతుంటాయి.

మీ నుండి ప్రతి క్షణమూ, ఆలోచనలు వెలువడుతూనే ఉంటాయి. ఈ వెలువడిన ఆలోచనలు, భూమి లేదా ఏదైనా ఒక లోకంలో విశ్వచైతన్య శక్తిని అదనంగా తీసుకొని జీవం పోసుకుని ప్రత్యేకమైన ఆత్మలుగా ఎదుగుతూ చైతన్యపరిణామం చెందుతుంటాయి.

ఈ విధంగా మీ ఆలోచనల నుండి జీవం పోసుకుని, ప్రాణశక్తిని నింపుకుని, విశ్వచైతన్యశక్తిని అదనంగా తీసుకొని ఆత్మ శకలాలుగా దేహాలను తీసుకొని (అవి కూడా) జన్మ పరంపరలు కొనసాగిస్తూ, ఒక లోకం తర్వాత మరో లోకంలో జన్మలు తీసుకుంటూ, ఆధ్యాత్మిక పాఠాలను విస్తరించుకుంటూ చైతన్య పరిణామం చెందుతుంటాయి.

**మీ ఆలోచనల వల్ల ఉద్భవించిన ఆత్మశకలాల సృష్టికర్త మీరు! ఈ విధంగా మీరు కూడా ఈ విశ్వంలో సృష్టికర్తే!**

**ఉదాహరణ:-** మీరు సముద్రం ఒడ్డున ఉంటున్నట్లుగా బలంగా ఊహించుకోండి. దీని ఫలితంగా మీ ఆలోచనల నుండి ఒక రూపం సముద్రం ఒడ్డున వాస్తవరూపం (manifestation) చెందుతుంది. మీ బాహ్య ఇంద్రియాలతో ఆ రూపాన్ని పసిగట్టలేరు గాని, clairvoyance (యోగదృష్టితో) ఆ రూపాన్ని మీరు చూడవచ్చు.

మీ ఆలోచనలు తీవ్రమైన శక్తిని (తీవ్రమైన సంకల్పాలతో) కలిగివుండి మరి వాటి ఫ్రీక్వెన్సీ (frequency) భూమి చైతన్యశక్తి స్థాయిలో గనుక ఉన్నట్లయితే – వాటి ఫలితంగా సముద్రపు ఒడ్డున ఒక భౌతిక రూపం వాస్తవం చెందుతుంది. ఆ భౌతిక రూపం (physical form) మిమ్ములను పోలి ఉంటుంది.

ఒకసారి మీ ఆలోచనలనుండి ఒక భౌతిక రూపం ఏర్పడి మీనుండి విడిపోయిన తర్వాత అది ఒక ఆత్మశకలంగా (Soul entity) రూపొంది సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా ఈ విశ్వంలో మళ్ళీమళ్ళీ జన్మలు తీసుకుంటూ చైతన్య పరిణామం చెందుతూ జీవిత ప్రవాహం కొనసాగిస్తూ వుంటుంది.

మీకూ మరి మీ ఆలోచనల నుండి విడిపోయిన ఆత్మశకలాలకూ మధ్య చైతన్యశక్తి ఇంటర్‌నెట్ (Internet) ద్వారా నిరంతరమూ జ్ఞానం + ఆధ్యాత్మిక సమాచారం పరస్పరం చేరవేసుకోవడం జరుగుతుంది.

మీ ఆలోచనల నుండి వెలువడిన భౌతిక సంఘటనలు, భౌతిక వస్తువులు మరి ఆత్మశకలాలకు సృష్టికర్త మీరే! మీరొక సృష్టికర్త ! ఈ సృష్టిలో సృష్టిసమస్తమూ దైవమయమే! ఈ సృష్టిసమస్తమూ బ్రహ్మ పదార్థమే.

మహామూల చైతన్యం (All That Is) నుండి మీరు ఒక ఆత్మశకలంగా వున్న మాదిరిగానే మీ ఆలోచనల నుండి వెలువడే భౌతిక వస్తువులు, భౌతిక సంఘటనలు ఆత్మశకలాలుగా 'అదే మాదిరిగా' వుంటూ జీవితకాలాన్ని వాటి ఇచ్ఛ ప్రకారమే తీసుకుంటూ జన్మ పరంపరలు కొనసాగిస్తాయి.

**ఈ సృష్టిలో రాయి, పర్వతం, సెలయేరు, నది, సముద్రం, భూమి, సూర్యుడు, నక్షత్రాలు... ఇలా అన్నీ ఆత్మశకలాలే!**

సృష్టించే వారిని 'పూర్ణాత్మలని (higher self or overself) సృష్టించబడేవాటిని అంశాత్మలని పిలవడం జరుగుతుంది.

మీకొక పూర్ణాత్మ వుంటాడు. మీ అంశాత్మలకు మీరు పూర్ణాత్మ అవుతారు. ఈ విధంగా ఈ విశ్వంలో ప్రతి జీవాత్మ కూడా ఒక అంశాత్మగాను + ఒక పూర్ణాత్మగాను వుంటుంది. ఈ పూర్ణాత్మ + అంశాత్మలన్నింటి మధ్య ఆధ్యాత్మిక సమాచారం + జ్ఞానం వాటి అంతరేంద్రియాల ద్వారా (కాన్షియస్‌నెస్ ఇంటర్‌నెట్) నిరంతరమూ ప్రసారమవుతుంటుంది.

మీ ఆలోచనా తరంగాల నుండి భౌతిక పదార్థంతో (physical matter) ముడిపడిన భౌతిక వస్తువులు + భౌతిక సంఘటనలే కాకుండా, అదృశ్యరూపంలో మీ సైన్స్‌కు అంతుబట్టని ఇతర భౌతిక అదృశ్యధాతువులతో కూడిన రూపాలను తీసుకొని వాస్తవ రూపం చెందుతుంటాయి.

అంటే మీ ఆలోచనా తరంగాలు ఈ భౌతిక ప్రపంచంలోనే కాకుండా ఇతర డైమన్షన్స్ + ఇతర ఫ్రీక్వెన్సీలు (other dimensions + other frequencies) గల లోకాలలోనూ వాస్తవరూపం చెంది (manifestation) అక్కడే (ఆలోకాలలోని) సంఘటనలుగా సృష్టించబడతాయి.

**మీ ఆలోచనా తరంగాల ఫ్రీక్వెన్సీ వ్యాప్తి** = **భూభౌతిక చైతన్యశక్తి యొక్క ఫ్రీక్వెన్సీ వ్యాప్తి** = **భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులు**

భూమి మీద మీ ఆలోచనా తరంగాలు ఈ భూమి మీదే జీవితానుభవాలుగా (భౌతిక సంఘటనలు + భౌతిక వస్తువులు) వాస్తవరూపం చెందాలంటే...

మీ ఆలోచనల ఫ్రీక్వెన్సీ వ్యాప్తి The range of frequencies of your thoughts = The range of frequencies of the earth's consciousness

ఈ భూమి మీదనే మీ ఆలోచనా తరంగాలు జీవితానుభవాలుగా వాస్తవరూపం చెందాలంటే

1) మీరు కోరుకున్న దానిని ప్రగాఢంగా వాంఛించాలి.
2) మీకు ఏది కావాలో చాలా నిర్దిష్టంగా + చాలా స్పష్టంగా తెలిసుండాలి.
3) ఊహాశక్తితో పాటు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌ను (భావావేశాలు + ప్రతి స్పందనలు) జతచేయాలి.
4) అంతరంగ ప్రపంచం (inner world) పట్ల అపారమైన నమ్మకముంచి నిశ్చింతగా వుండాలి.
5) తర్కించే మనస్సు (logic mind) లేదా విశ్లేషణాత్మక మనస్సు (analytical mind) ఏ మాత్రం ఉండరాదు.

6) మీరు సంకల్పాలు పెట్టినప్పుడు ఫలితం కోసం అతృుత + ఆందోళన + భయం + సందేహంతో ఎదురుచూడరాదు. ఈ దృక్పథం ఆధ్యాత్మిక జ్ఞానలేమికి సూచిక.

7) ఎలా జరుగుతుంది? ఎప్పుడు జరుగుతుంది? ఏ విధంగా జరుగుతుంది? అనేవి వదిలిపెట్టి అంతర్‌ప్రపంచంపై పూర్తి విశ్వాసముంచండి.

**When ye ask, ye shall be given – మీరు అడిగినది ఇవ్వబడును. (జీసస్ క్రైస్తు)**

8) మీరు యాంత్రికంగా (mechanically) సంకల్పాలు పెట్టడం కాకుండా, మనస్ఫూర్తిగా, ఖచ్చితంగా, స్పష్టంగా, తీవ్రమైన వాంఛతో కోరుకోవాలి. ఆ స్థితిలో మీ నుండి వెలువడే ఆలోచనా తరంగాల ఫ్రీక్వెన్సీ (The frequency of your thought waves) భూమి యొక్క చైతన్యశక్తి ఫ్రీక్వెన్సీకి(the frequency of the earth's consciousness)కు సమానమవుతుంది. ఈ దశలో మీ ఆలోచనా తరంగాలు భౌతిక జీవితానుభవాలుగా వాస్తవరూపం చెందుతాయి.

ఈ విశ్వంలో ఎక్కడా శూన్యప్రదేశం (void space) అనేది లేదు. ఈ విశ్వం సమస్తమూ ఆలోచనా తరంగాలతో ఏర్పడిన రూపాలతో నిండివుంది. వాటిలో కొన్ని భౌతికరూపాలను పొందినవి, మిగతావి అదృశ్యరూపంలోనే (అంటే ఇతర డైమన్షన్‌కు సంబంధించినవి) ఆయా లోకాలలో గల భౌతిక ధాతువులతో గల రూపాలను కలిగినవిగా ఈవిశ్వమంతా నిండివున్నాయి.

భూమి + దానిపై గల జీవరాశులను ఒక వ్యవస్థగా (a system) పరిగణించవచ్చును. మహామూల చైతన్యం (బ్రహ్మ పదార్థం [All That Is) నుండి విడిపోయిన ఒకానొక చైతన్యశక్తి శకలం (consciousness

entity) భూమి + దానిపై గల జీవరాశులుగా ఒక వ్యవస్థగా రూపొంది చైతన్య పరిణామం చెందడం జరుగుతుంది. ఈ విశ్వంలో ఈ వ్యవస్థకంటే ఎంతో మహోన్నతమైన, బ్రహ్మాండమైన వ్యవస్థలు ఉన్నాయి.

భూమి + దానిపై గల జీవరాశుల వ్యవస్థకంటే మహోన్నతమైన, బ్రహ్మాండమైన వ్యవస్థలు ఈ విశ్వంలో కోటానుకోట్లుగా ఉన్నాయి. మరి ఈ సౌరవ్యవస్థలోనే, అదృశ్యరూపంలో ( మీ అంతరేంద్రియాలు పసిగట్టగల) ఎన్నెన్నో మహోన్నతమైన బ్రహ్మాండమైన వ్యవస్థలు వున్నాయి.

మరి ఆ ఉన్నతమైన వ్యవస్థలోని జీవరాశులు మీ మానవజాతి కంటే లక్షలాది. కోట్లాది రెట్లు ఇంటెలిజెన్స్‌ను (intelligence), మానసిక పరిణితిని (mental maturity), ఆధ్యాత్మిక శక్తిని (spiritual power) మరి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని (spiritual knowledge) కలిగి ఉంటున్నాయి.

భూమి మీద వాతావరణంలో గల వాయువులు (gases) మీకు ఏ మాత్రం ఆటంకాలను కలిగించకుండా శూన్య ప్రదేశపు (void space) అనుభూతిని ఎలా కలిగిస్తున్నాయో, ఆ మాదిరిగా మీకు ఆటంకాలు కల్గించని రీతిలో – ఈ భూమి మీదే – ఎన్నో లోకాలు నడుస్తున్నాయి. ఈ విషయం మిమ్ములను దిగ్భ్రాంతికి గురి చేస్తుంది. కాని ఈ భూమి మీదే అదృశ్యలోకాలు (invisible worlds) నడుస్తున్నది యదార్థం.

పరారుణ కిరణాలు(infrared rays), దృశ్య కిరణాలు (visible rays), నీలలోహిత కిరణాలు (ultra violet rays), ఎక్స్–కిరణాలు (X-rays), గామా కిరణాలు (gamma rays), కాస్మిక్ కిరణాలు (cosmic rays)… ఇలా అదృశ్య రూపంలోని కిరణాలు, ఇంకా మీ సైన్సు పసిగట్టని కోట్లాది రకాల కిరణాలు ఈ భూమండలం మరి విశ్వంలో వ్యాపించి వున్నాయి. వాటిని మానవజాతి యొక్క బాహ్య ఇంద్రియాలు పసిగట్టే స్థితిలో లేవు.

ఈ కిరణాల ఉనికి ఎలా ఉంటుందో, అదే మాదిరిగా ఈ విశ్వంలో అదృశ్యరూపంలో కోటానుకోట్ల లోకాలు ఉనికిని కలిగియున్నాయి. అంతెందుకు మీనుండి వెలువడే ఆలోచనా తరంగాలనే మీ బాహ్య ఇంద్రియాలతో వీక్షించలేని స్థితిలో ఉన్నారు. మీ ఆలోచనా తరంగాలు ఎంత సాంద్రతను (density) కలిగియున్నాయంటే – ఉక్కు స్థంభం (steel pillar) కంటే లక్షల రెట్లు సాంద్రతను కలిగి వున్నాయి. కాకపోతే ఆలోచనా తరంగాల శక్తి యొక్క రూపాంతరం మరో విధంగా వుంటుంది.

మీ యొక్క సాధారణ జ్ఞానం మరి ఇంటెలిజెన్స్‌కు ఇవి నమ్మశక్యం కాని విషయాలుగా తోచవచ్చు. కాని ఇవి యదార్థం! వీటన్నింటిని అర్థం చేసుకునే స్థాయికి మానవ ఇంటెలిజెన్స్ ఎదగాల్సివుంది. అంతదాక ఈ విషయాలన్నీ మీకు అవిదిత యదార్థాలే (unknown realities).

పూర్ణాత్మ నుండి (higher self or over self) వెలువడిన ఒకానొక అంశాత్మ (Soul entity) అయిన మీరు సర్వస్వతంత్రంగా పరిపూర్ణమైన స్వేచ్ఛతో ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందుతూ లోకపరంపరలలో జన్మపరంపరలు కొనసాగిస్తూ అనంతకాలం వరకు జ్ఞానాన్ని విస్తరింప జేసుకుంటూ మహాప్రయాణం (the great journey) చేస్తుంటారు.

ఒకసారి మీరు అంశాత్మగా పూర్ణాత్మ నుండి విడిపోయిన తర్వాత మీరు సర్వతంత్రులే! పూర్ణాత్మ మీపై ఆధిపత్యం చెలాయించడయో, లేదా మీపై తన ఆజ్ఞలను రుద్దడమో చేయదు. పూర్ణాత్మకు మరి మీకు మధ్య నిరంతరమూ కాన్షియస్‌నెస్ ఇంటర్‌నెట్ ద్వారా జ్ఞానం + చైతన్యశక్తి సరఫరా కొనసాగుతుంది.

ఆధ్యాత్మికంగా మీరు కాసింత పురోగతి చెందినా, దాని ఫలితం పూర్ణాత్మకు + ఇతర కోట్లాది అంశాత్మలకూ సమాచారం రూపంలో (in the form of information) చేరవేయబడుతుంది.

మీ చైతన్య పరిణామపు పురోగతి సమస్త ఆత్మల చైతన్య పరిణామపు ఎదుగుదలగా పరిణమిస్తుంది.

జన్మపరంపరల ద్వారా కంటిన్యూ(continue కొనసాగుతున్న) అవుతున్న జ్ఞానం + భావ సంపద + వ్యక్తిత్వం + నిత్య జాగ్రత్త + బుద్ధి వికాసం ఈ జన్మలోనూ మరింత వృద్ధి చెందుతుంది. జీవితం అనే మహా ప్రయాణంలో ప్రతి జన్మలోను ఎంతో కొంత ముందడుగుగానే వుంటుంది. అంతేగాని తిరోగమనం (backward motion) అనేది వుండనే వుండదు.

ఆధ్యాత్మికంగా + చైతన్య పరిణామపరంగా + జ్ఞాన విస్తరణ పరంగా + బుద్ధి వికాసపరంగా ప్రతి జన్మలోను ఎంతో కొంత ప్రగతిని (ఒక అడుగు ముందుకు) సాధిస్తుంటారు. కాని ఈ బోధనలు (teachings) ఎందుకవసరం అంటే – మీరు కొనసాగించే ఆ ప్రగతిని వేగవంతం (speed up) చేయవలసివుంది అని గుర్తుచేయడం కోసం.

వేగవంతమైతే ఆనందం + థ్రిల్ వుంటుంది; జ్ఞాన విస్తరణ వేగం వుంటున్నప్పుడు దుఃఖం + విషాదం + దుర్భర పరిస్థితుల స్థానంలో స్వేచ్ఛ ఉంటుంది.

భూమి + సౌరవ్యవస్థ గురించి ఇక్కడ ప్రధానంగా ప్రస్తావిస్తున్నాను. మెజారిటీ శాతం ఆత్మశకలాలు మొదట ఖనిజ లవణాల ధాతువులుగా, ఆ తర్వాత జీవకణాలుగా, ఆ తర్వాత క్రిములు కీటకాలుగా, ఆ తర్వాత వృక్షజాతులుగా, ఆ తర్వాత పక్షులు, జంతువులుగా, ఆ తర్వాత మానవ జాతిగా జన్మపరంపరలు కలిగి ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకుంటాయి. భూమి + తత్సమాన చైతన్య శక్తి స్థాయి గల లోకాలకు సంబంధించి మానవ జాతి (human kind) ఇతర అన్ని జీవజాతుల కంటే (జంతువులు, వృక్షాలు మొదలగునవి) ఎంతో ఉన్నతమైన చైతన్య పరిణామ స్థాయిని + ఆధ్యాత్మికతను + జ్ఞానాన్ని కలిగివుంది.

భూమికి తత్సమానమైన సమాంతర లోకాలలోనూ ఈ మానవుడు జన్మలు తీసుకొనగలడు. మానవజాతి యొక్క స్థాయిలోనే ఆలోకాలలోను జన్మలు తీసుకోవడం జరుగుతుంది. కాకపోతే ఆ లోకాలలో మనిషి రూపంలోకాక భిన్నమైన దేహాలు ఉంటాయి.

**భూమికి సంబంధించి ఒకసారి మనిషి జన్మ తీసుకున్న తర్వాత తిరిగి జంతు జాతిలోకి జన్మ తీసుకోవడం అసంభవం.**

**ప్రతి జన్మలోనూ ఆధ్యాత్మికంగా + చైతన్య పరిణామంగా + జ్ఞానపరంగా ముందుకు పురోగమించడమే గాని వెనుకకు తిరోగమనించడం అనేది లేదు. ప్రతి జన్మ లోను ఎంతోకొంత జ్ఞాన వృద్ధి వుంటుంది.**

**జీవితం యొక్క అర్థం + పరమార్థం కేవలం ఆధ్యాత్మిక జ్ఞానవృద్ధి మాత్రమే.**

ఈ ఆత్మ (soul) నిరంతరమూ ఆలోచనలను వెలువరిస్తూనే వుంటుంది. వీటిని మీ పరిభాషలో సంకల్పాలు (intents) అని పిలుచుకోవచ్చు. జీవితానుభవాలను సృష్టించడం, వాటి ద్వారా చైతన్య పరిణామం + జ్ఞానవృద్ధి పొందడమే ప్రధానమైన లక్ష్యం!

స్వప్నావస్థ (dream state)లో ఈ ఆత్మశక్తి నుండి సూక్ష్మశరీరయానం జరుగుతుంది. ఇతర లోకాల్లోను, ఇతర డైమన్షన్స్ గల లోకాలలోని జ్ఞానాన్ని సముపార్జించడం, పూర్ణాత్మ నుండి (higher self or overself) జ్ఞానంను పొందడం, అంశాత్మలనుండి జ్ఞానాన్ని పొందడం, ఆకాశ రికార్డులను చదవడం లాంటి కార్యాలను మీరు సూక్ష్మ శరీరయానం (astral travel) ద్వారా చేపట్టడం జరుగుతుంది. జాగృదావస్థకంటే (awakening state) కొన్ని కోట్ల రెట్లు జ్ఞాన సముపార్జన స్వప్నావస్థలో జరుగుతుంటుంది. ఆత్మయొక్క బృహత్ స్వరూపమేమిటో, దానికి గల అపరిమితమైన శక్తి సామర్థ్యాలేమిటో మరి ఆత్మశక్తి పట్ల సంపూర్ణమైన అవగాహన ఈ

స్వప్నావస్థలలో మీకు తెలియజేయబడుతుంది. కాని మీరు స్వప్నాలను (dreams) గుర్తించుకోవడం ఇతోధికంగా సాధన చేయవలసి వుంది.

స్వప్నాలను గనుక మీరు జ్ఞాపకం ఉంచుకోగలిగితే అపారమైన జ్ఞానాన్ని – మీ పూర్ణాత్మ నుండి, అంశాత్మల నుండి (సమాంతర ఆత్మలు, ప్రత్యామ్నాయ ఆత్మలు, మరి సంభావ్యతాత్మలు) మరి ఇతర ఉన్నతలోకాల నుండి – మీ దైనందిక జీవితంలోకి వినియోగింపజేసి ఈ ఒక్క జీవిత కాలంలోనే ఆధ్యాత్మిక చైతన్య పరిణామ వేగాన్ని గణనీయంగా పెంచవచ్చు. పర్యవసానంగా ఆధ్యాత్మికంగా అపారమైన జ్ఞానాన్ని సముపార్జించి శక్తి సంపన్నులు కావచ్చు.

జాగృదావస్థలో మీరు నేర్చుకుంటున్నది గోరంత అయితే, స్వప్నావస్థలో మీరు పొందగలిగేది కొండంత – అదే విధంగా ఆధ్యాత్మిక చైతన్య పరిణామ వేగం ఉంటుంది.

ధ్యానం (meditation), అంతర్ ప్రయాణం (inner journey) ద్వారా స్వప్నావస్థ కంటే ఇంకా సులభంగా + సరళంగా జ్ఞాన సముపార్జన కావించవచ్చు. ఆత్మయొక్క మల్టిడైమన్షనల్ స్వరూపాన్ని (multidimensional form of the soul) దానికి గల బృహత్ స్వరూపాన్ని ధ్యానం మరి అంతర్ ప్రయాణం ద్వారా మీకు విశదమవుతుంది. ఇందుకోసం మీరు ప్రతి రోజు కనీసం ఒక గంట సమయం సాధన చేయవలసి వుంది.

## కూసంత సాధన, కొండంత లాభం.

అలాగని ఈ జాగృదావస్థ చాలా అల్పమైనది, నిష్ప్రయోజనమని నేను చెప్పడం లేదు. దేని ప్రాముఖ్యత దానికి ఉంటుంది. జీవిత ప్రవాహంలో ప్రతి స్థితీ (every state) గొప్పదే. ఈ విశ్వంలో సూర్యగోళం ఎంత గొప్పదో, గట్టిపోచ కూడా అంతే గొప్పది.

ఒక మహాపర్వతంను పెకిలించడానికి ఒక గునపం (crowbar) చాలు గదా! అదే మాదిరిగా జాగృదావస్థ స్థితి అనేది గునపం లాంటిది. ఈ జాగృదావస్థలో మీరు చేసే స్వల్పకాల వ్యవధితో కూడిన సాధన మహాపర్వతం లాంటి ఆత్మశక్తిని మీ ఎరుకలోకి తెచ్చుకోవచ్చును.

అంతెందుకు – జాగృదావస్థగా మీరు భావిస్తున్న ఈ స్థితి ఆత్మయొక్క సూక్ష్మశరీరయానంలోని ఒకానొక స్థితి. మీ దేహం ఆత్మశక్తి నుండి వెలువడిన ఒకానొక సూక్ష్మశరీరం.

మీ యొక్క నూరేళ్ళ ఆయుః ప్రమాణం ఈ స్వప్నావస్థ స్థితిలో ఒక క్షణంగా ఎంచబడుతుంది.

ఆత్మశక్తి నుండి వెలువడుతున్న లక్షలాది. కోట్లాది సూక్ష్మశరీరాలలో ప్రస్తుతం మీ దేహం ఒకానొకటి. మీ దేహం ఒకానొక సూక్ష్మ శరీరం. కాలం అనే మల్టిడైమన్షన్ బృహత్ స్వరూపంలో (మీ దేహం అనే సూక్ష్మ శరీరం ఈ భూమిపై జన్మ తీసుకుని చైతన్య పరిణామం చెందుతుంది.

మీరు నిదురించేటప్పుడు కలిగే స్వప్నాలు (dreams) ఇప్పటికే కొనసాగుతున్న జీవితం అనే స్వప్నంలో ఇమిడివుంది.

Your dream state is a dream of this incarnation on the earth planet.

భూమి మీద తీసుకున్న ఈ జన్మ ఒక స్వప్నం. ఈ దేహం అనేది ఈ స్వప్నంలోని సూక్ష్మశరీరం.

**సేత్ విజ్ఞానం – మైండ్ పవర్‌లో** – స్వప్నావస్థ గురించి కొంత వివరణ ఇవ్వడం జరిగింది. ఆ గ్రంథంను చదవగలరు.

ఈ దేహంను (ఈ జన్మలో) ఎంచుకున్నప్పటికీ భౌతిక లోకానికి (భూమికి) సంబంధించిన కాలం – ప్రదేశం (time - space) అనే కాన్సెప్టులోకి మీ ఇంటెలిజెన్స్ + అహం (ego -అహంకారం) చేత అన్వయిం

పజేయబడింది. దీని ఫలితంగా అహంకారం కోరల నుండి బయటపడటానికి కొంత సాధన (ధ్యానం, అంతర్ ప్రయాణం, స్వప్నావస్థ మొ॥) చేయవలసి వుంది.

(ఈ దేహంతో కూడిన) ఈ జన్మలో (గోరంత) జాగృదావస్థకంటే ధ్యానం, అంతర్ ప్రయాణం, స్వప్నావస్థ ద్వారా, ఎంతో ఆధ్యాత్మిక ప్రగతిని (కొండంత) పొందవచ్చు.

ఆత్మ యొక్క బృహత్ స్వరూపంలో, ఆత్మకు గల లక్షలాది... కోట్లాది దేహాలలో మీ దేహం (ఈ జన్మలో తీసుకున్నది) ఒకానొకటి. భూ భౌతిక ధాతువులు + పదార్థంతో ముడిపడిన భౌతిక సంఘటనలను జీవితానుభవాలుగా (కర్మలుగా) ఎదుర్కొంటూ చైతన్య పరిణామం చెందటానికి + జ్ఞాన విస్తరణ గావించడానికి ఈ భూమి మీద జన్మ తీసుకోవడం జరిగింది.

**కర్మలను ఆచరించేది జ్ఞాన విస్తరణ కోసమే, మరి ఆధ్యాత్మిక చైతన్య పరిణామ వ్యాప్తి కోసమే! అలాంటప్పుడు మీ మతాలు నిర్వచించే "కర్మ సిద్ధాంతం" ఒట్టి ట్రాష్, ఒట్టి మిథ్య!**

అపరిమితమైన కర్మలను ఆచరిస్తూ, వాటి నుండి జ్ఞాన విస్తరణను + చైతన్య పరిణామ వ్యాప్తిని పొందుతూ మీ యొక్క ఆధ్యాత్మిక వేగాన్ని పెంచుకుందురుగాక!